www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

బుధవారం 8 జనవరి 2025
సంపుటి :06 సంచిక : 221 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక
TELANGANA, ANDHRA PRADESH



## జానపద కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 07:**
ఆదిలాబాద్ లోని మంథనం ఒక సంకల్పం కళా సంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో జడ కొప్పు కోలాటం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జడ కొప్పు ఆటను వీక్షించారు. నేటి యువత సైతం సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మఠాధిపతి యోగానంద సరస్వతి, మాజీ మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి, బీజేపి నాయకులను విజయ్. శ్రీకాంత్ తదితులున్నారు





## డిండి ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించడం పట్ల హర్షం


- సిఎం ను కలిసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే లు, సీపీఐ నేతలు

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 7:**
డిండి ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి 1800 కోట్లు 2 లో..

## ప్రముఖ కళాకారుడు జగదీష్ మిట్టల్ కన్నుమూత

- ఆయన మృతికి సిఎం సంతాపం

( రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 7:
ప్రముఖ కళాకారుడు, కళా సంపాదకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత జగదీష్ మిట్టల్ 2 లో..



## కరీంనగర్ లో టెక్నికల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయండి

- ధర్మేంద్ర ప్రధాన్ కు బండి సంజయ్ వినతి



**న్యూఢిల్లీ వెలుతురు జనవరి 07:**
కరీంనగర్ లో ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రగతికి దోహదం చేసే విధంగా సాంకేతిక యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర హెూంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ ..కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని మంగళవారం కలిసి వినతిని అందించారు.
ఉత్తర తెలంగాణలో కీలకమైన కరీంనగర్ ఎడ్యుకేషన్ హబ్ గా మారుతుందని.. ఇంజనీరింగ్ విద్యలో విద్యార్థులు ఇక్కడ సమున్నత అవకాశాలు కల్పించేందుకు.. వారికి ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు సాంకేతికపరమైన విశ్వవిద్యాలయం ఏర్పాటు అవసరం ఉందనే విషయాన్ని బండి సంజయ్ మంత్రికి వివరించారు. 2 లో..

# దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బిఆర్ఎస్

- అంతగా డబ్బులెక్కడి నుంచి వచ్చాయో తేలాలి
- కెటిఆర్‌లో కొత్త సంవత్సరం స్పిరిట్ పెరిగింది
- సిరిసిల్లలో 2వేల ఎకరాల భూమి హాంఫట్
- భూముల అన్యాక్రాంతంపై ఫోరెన్సిక్ ఆడిట్

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్య వ్యాఖ్యలు

*దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో అత్యంత రిచేస్ట్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీకి అంత నగదు ఎలా వచ్చిందంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మారలేదని.. కానీ ఆయన రైటర్ మారినట్లుగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్యంగా అన్నారు.*



**హైదరాబాద్,జనవరి7( వెలుతురు):**
కారు రేసు కేసులో హైకోర్టు తీర్పు అనంతరం కేటీఆర్ ట్వీట్ చేసిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఆ క్రమంలో కేటీఆర్‌పై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. సియోల్ బాంబులు పేలడం మొదలవుతున్నాయన్నారు. చేసిన తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారు.. ఎప్పటికీ తప్పించుకో లేరని స్పష్టం చేశారు. అయితే న్యాయస్థానాలు, వ్యవస్థల ముందు 2 లో..

## ఫ్యూచర్ సిటీ ,శామీర్ పేట్, మేడ్చల్ మెట్రో మార్గాలపై చర్చించిన సీఎం

- సమావేశంలో పాల్గొన్న ఉన్నతాధికారులు



( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 7:**
ఫ్యూచర్ సిటీ, శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రో మార్గాలకు సంబంధించిన సమగ్ర వివరణాత్మక ప్రణాళికలు (డీపీఆర్‌లు) మార్చి నెలాఖరు నాటికి పూర్తి 2 లో..

## యూత్ కాంగ్రెస్ దాడి దుర్మార్గం

- తీరుమార్చుకోకుంటే పరిస్థితులు తీవ్రం
- హెచ్చరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి7( వెలుతురు):**



భాజపా రాష్ట్ర ప్రధాన కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తల దాడిని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుర్మార్గ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ 2 లో..

## డ్రైవింగ్ శిక్షణా కేంద్రాల విధానాన్ని ప్రకటించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**ఢిల్లీ లో జరిగిన రాష్ట్రాల రవాణా శాఖ మంత్రుల సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం**

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 7:**
మంగళవారం న్యూఢిల్లీలోని భారత మండపంలో కేంద్ర ఉపరితల రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ అధ్యక్షతన జరిగిన 42 వ రవాణా అభివృద్ధి మండలి సమావేశంలో తెలంగాణ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు, సమావేశంలో డ్రైవింగ్ శిక్షణా కేంద్రాల విధానాన్ని ప్రకటించిన మంత్రి పొన్నం





ప్రభాకర్ ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొత్త మోటార్ వెహికల్ చట్టం సవరణలు, EDAR/IRAD వంటి రహదారి భద్రత సమస్యలు , వాహన్ సారథి , ఫేస్ లేస్ లావాదేవీలు తదితర అంశాలపై చర్చ లో ఆయన పాల్గొన్నారు,ఢిల్లీలో ఆటోమాటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్లను పరిశీలించిన రవాణా శాఖ మంత్రుల బృందం.జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు భాగంగా ఢిల్లీలో కేంద్ర ఉపరితల రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ అధ్యక్షతన రాష్ట్రాల రవాణా 2 లో..

## కాంగ్రెస్ దాడిని ఖండించిన బిజెపి నేతలు

- తలుచుకుంటే గాంధీభవన్ పునాదులు ఉండవు
- ఘాటుగా హెచ్చరించిన బండి, ఏలేటి.,ధర్మపురి



**హైదరాబాద్,జనవరి7( వెలుతురు):**
బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని బిజెపి తీవ్రంగా ఖండించింది. పార్టీ నేతలు ఈ దాడిని తీవ్రంగా తీసుకున్నారు. తాము తలచుకుంటే గాంధీభవన్ ఉంటుందా అని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ మూకలు దాడి చేయడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..10 మంది కార్యకర్తలొచ్చి దాడులు చేస్తుంటే బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే గాంధీభవన్ సహా కాంగ్రెస్ కార్యాలయాల పునాదులు కూడా మిగలవని హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అధికార పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రాళ్ల దాడులను కాంగ్రెస్ పార్టీ 2 లో..



## సుప్రీంను ఆశ్రయించిన కెటిఆర్

- నేడోరేపో విచారణకు వచ్చే అవకాశం

**హైదరాబాద్,జనవరి7( వెలుతురు):**
ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మాజీ మంత్రి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు మంగళవారం కొట్టివేయడంతో ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లారు. బీఆర్ఎస్ 2 లో..

## నేడు విశాఖకు ప్రధాని మోడీ

- ఏర్పాట్లను పరిశీలించిన పురంధేశ్వరి
- విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ వస్తుందని ఆశాభావం



**విశాఖపట్టణం,జనవరి7( వెలుతురు):**
విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్దరణ కోసం మంచి ప్యాకేజీ కేంద్రం ప్రకటిస్తుందని బీజేపీ ఎంపి, పార్టీ రాష్ట్ర 2 లో..

## కుప్పంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

- జననాయకుడు పోర్టల్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ
- ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న చంద్రబాబు

**కుప్పం,జనవరి7( వెలుతురు):**
మోడల్ నియోజకవర్గంగా కుప్పాన్ని తీర్చిదిద్దుతామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని ప్రాంతాలతో సమానంగా.. అవసరమైతే మిన్నగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. కుప్పంలోని తెదేపా కార్యాలయంలో 'జననాయకుడు' పేరిట ఫిర్యాదుల స్వీకరణకు పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు, పార్టీ కార్యకర్తల సమస్యలు, విజ్ఞప్తులను సీఎం పరిశీలించారు. ప్రతి కౌంటర్ వద్దకు స్వయంగా వెళ్లి ప్రజల సమస్యలను




అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు, ఫిర్యాదులు రిజిస్టర్ చేసేలా ఈ పోర్టల్‌లో ఏర్పాట్లు చేశారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. 'ఫిర్యాదుల స్వీకరణకు 'జననాయకుడు' పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రజలతో పాటు తెదేపా 2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## డిండి ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించడం పట్ల హర్షం

కేటాయించినందుకు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మరియు సీపీఐ రాష్ట్ర నాయకులు కలిసి జిల్లా మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు, డిండి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేసేందుకు 18 వందల కోట్లు కేటాయించడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లు బాలు నాయక్, కుందూరు రఘువీర్ రెడ్డి లతో పాటు సిపిఐ పార్టీ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం సిపిఐ రాష్ట్ర కార్యవర్గలు సభ్యులు పల్లా నర్సింహారెడ్డి మాజీ శాసనసభ్యులు ఉజ్జిని యాదగిరిరావు తదితరులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు,

## ప్రముఖ కళాకారుడు జగదీష్ మిట్టల్ కన్నుమూత

మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం తెలియజేశారు. భారతీయ కళలు, వారసత్వాన్ని పరిరక్షించడానికి, వాటిని ప్రోత్సహించడానికి జగదీష్ మిట్టల్ గారు చేసిన అపారమైన కృషి అమూల్యమైనదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.హైదరాబాద్ కేంద్రంగా ప్రారంభించిన "జగదీష్ అండ్ కమలా మిట్టల్ మ్యూజియం ఆఫ్ ఇండియన్ ఆర్ట్" ద్వారా ఆయన అందించిన వారసత్వం తరతరాల కళాకారులు, కళాభిమానులు, చరిత్రకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.జగదీష్ మిట్టల్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులు, ఆత్మీయులకు ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ ఒక సందేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఫ్యూచర్ సిటీ ,శామీర్ పేట్, మేడ్చల్ మెట్రో మార్గాలపై చర్చించిన సీఎం

చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మూడు మెట్రోల డీపీఆర్‌లకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం పొంది ఏప్రిల్ నెలాఖరుకు టెండర్లు పిలవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్ల నిర్మాణాలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలపై ముఖ్యమంత్రి మంగళ వారం ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు.రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం – ఫ్యూచర్ సిటీ మెట్రో (40 కి.మీ.), జేబీఎస్ – శామీర్‌పేట మెట్రో (22 కి.మీ.), ప్యారడైజ్ – మేడ్చల్ మెట్రో (23 కి.మీ.) మార్గాలకు సంబంధించి భూ సేకరణను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు.ఎలివేటెడ్ కారిడార్ల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి. ఎలైన్‌మెంట్ రూపొందించేటప్పుడే క్షేత్ర స్థాయిలో సమగ్ర పరిశీలన చేయాలన్నారు మేడ్చల్ మార్గంలో ఎన్‌హెచ్ మార్గంలో ఇప్పటికే ఉన్న మూడు ఫ్లైఓవర్లను దృష్టిలో ఉంచుకొని మెట్రో లైన్ తీసుకెళ్లాలి. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలి.శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రోలు ఒకే చోట ప్రారంభమయ్యేలా చూసుకోవాలి. అక్కడ అధునాతన వసతులు, భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారీ జంక్షన్ ఏర్పాటు చేయాలి.జంక్షన్‌కు సంబంధించిన పూర్తి ప్రణాళికను తయారు చేయాలి. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (HGCL) కింద రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సూచించారు,సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు, హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ తదితరులు పాల్గొన్నారు.ఐ

## యూత్ కాంగ్రెస్ దాడి దుర్మార్గం

అయిన కాంగ్రెస్ పార్టీ.. తీరు మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడటం దుర్మార్గమన్నారు. పోలీసులను వెంట తీసుకొచ్చి భాజపా కార్యాలయంపై రాళ్లు విసిరారని, పోలీసులు ఇలా వ్యవహరించడం ఎంత వరకు సమంజమని హైదరాబాద్ సీపీని ప్రశ్నించారు. భాజపా తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రోడ్లమీద తిరగలేరని హెచ్చరించారు. రోజు రోజుకూ కనుమరుగవుతున్న కాంగ్రెస్ పార్టీ.. నిరాశతో భౌతిక దాడులకు దిగడాన్ని ప్రజలు క్షమించరన్నారు. ప్రజాస్వామ్యంలో హింసా రాజకీయాలు, భౌతిక దాడులకు తావు లేదన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఉందని భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. దాడిపై సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## కరీంనగర్ లో టెక్నికల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయండి

ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. శాతవాహన విశ్వవిద్యాలయం తోపాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు దీని ఏర్పాటుతో లాభం చేకూరుతుందనే విషయాన్ని బండి సంజయ్ కుమార్ వివరించారు. ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మూడు ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలు.. తొమ్మిది ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయని వాటి పరిధిలో దాదాపు ఆరువేల మంది విద్యార్థులకు దీనివల్ల సాంకేతిక సృజన పెరుగుతుందనే విషయాన్ని వివరించారు. సాంకేతిక పరంగా పట్టు దొరకడం వల్ల జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి ఉద్యోగాలను అందుకునేందుకు విద్యార్థులు ప్రతిభను చూపేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనను మార్చేందుకు పీఎం శ్రీ పథకం కింద కరీంనగర్ జిల్లాలో ఎంపిక చేసిన 24 ప్రభుత్వ పాఠశాలలు, సిరిసిల్ల జిల్లాలో ఎంపిక చేసిన 16 పాఠశాలలకు ప్రతి పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు.. విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు రూపాయలు 40 లక్షల చొప్పున నిధులు ఎంపిక చేసిన ప్రతి బడికి అందించాలని కోరారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో అటల్ టింకిల్ ల్యాబ్ ద్వారా విద్యార్థుల్లో వైజ్ఞానిక ప్రతిభ పెరుగుతుందనే విషయాన్ని మంత్రికి బండి సంజయ్ కుమార్ వివరించారు.కరీంనగర్ పార్లమెంటు పరిధిలో విద్యాప్రగతికి వీలైనంత మేలు చేయాలని సంకల్పంతో తాను ప్రత్యేక శ్రద్ధను పెడుతున్నానే విషయాన్ని తెలిపారు. నాణ్యమైన బోధనను అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను కేంద్ర ప్రభుత్వ సహకారంతో అందించేందుకు చొరవ చూపిస్తాననే విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.

## సుప్రీంను ఆశ్రయించిన కెటిఆర్

న్యాయవాదుల బృందం కేసును సుప్రీంకోర్టులో ఫైల్ చేసింది. బుధవారం లేదా గురువారం కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని కేటీఆర్ తరఫు న్యాయవాదులు చెబుతున్నారు. ఫార్ములా–ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే దీనిపై విచారణ చేసిన కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది, ఇవాళ తాజాగా ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను రద్దు చేస్తూ తీర్పు చెప్పింది. అంతేకాకుండా అంతకుముందు కేటీఆర్‌ను అరెస్టు చేయవద్దంటూ రెండుసార్లు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సైతం న్యాయస్థానం ఎత్తివేసింది. దీంతో కేటీఆర్‌ను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టును కేటీఆర్ ఆశ్రయిచారు. మరోవైపు సుప్రీంకోర్టును కేటీఆర్ ఆశ్రయిస్తారని ముందుగానే పసిగట్టిన తెలంగాణ ప్రభుత్వం ఆయన కంటే ముందే ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేసింది. తమ వాదనలు వినకుండా కేటీఆర్ పిటీషన్‌పై ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దంటూ సర్కార్ కేవియట్ దాఖలు చేసింది. దీంతో సుప్రీంకోర్టును కేటీఆర్ ఆశ్రయించినప్పటికీ వెంటనే మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశాలు తక్కువగా ఉండనున్నాయి. తెలంగాణ ప్రభుత్వ వాదనలు విన్న తర్వాతే సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది.

# దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి..)

బల ప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పులు.. ఒప్పులు తేల్చేది కోర్టులని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదని స్పష్టం చేశారు. తాము ఎవరినీ టార్గెట్ చేయలేదన్నారు. కేటీఆర్ తప్పు చేయక పోతే కోర్టుకు ఎందుకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగిందని చమత్కరించారు.కాంగ్రెస్ పార్టీకి బాండ్స్ ఎందుకు ఇచ్చారో.. అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చెప్పాలని డిమాండ్ చేశారు. బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయటకు రావాల్సినవి చాలా ఉన్నాయన్నారు. ఇక విదేశీ కంపెనీకి వెళ్లిన నగదు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయో తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ ఏ కేసులో ఉన్నా.. మాజీ మంత్రి హరీష్ రావు అక్కడ ఉంటారంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ కుటుంబాన్ని కావాలని టార్గెట్ చేసే ఆలోచన లేదన్నారు. అయితే ఏది బయట పడినా.. అందులో ఆ కుటుంబం పాత్ర మాత్రం ఉంటుందన్నారు. ఇక ఇప్పటి వరకు వేసిన కేసులు, విచారణ కమిషన్లు అన్ని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు అడిగితేనే వేశామని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం, విద్యుత్, ఈ ఫార్ములా అంశాలపై సైతం విచారణ జరపాలని వారు కోరారని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. కక్షపూరితంగా, ఉద్దేశపూర్వకంగా చేసిందేమీ లేదన్నారు. వ్యవస్థలో వాళ్లు తప్పులు చేశారని.. కాబట్టే అన్ని బయటపడుతోన్నాయని చెప్పారు. జైలుకు వెళ్తేనే సీఎం అవుతానని కేటీఆర్ అనుకుంటే.. కల్వకుంట్ల కవిత ముందు ఉన్నారని గుర్తు చేశారు. ఇవేది లాభ నష్టాల కోసం జరుగుతున్నవి కావన్నారు. ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ నిజాలు చేప్తే.. అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు. జాతీయ పార్టీలకు లేని నిధులు ప్రాంతీయ పార్టీలకు ఎలా వచ్చాయంటూ ఆయన అనుమానం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా.. దేశం గురించి తప్ప తెలంగాణ గురించి మాట్లాడలేదన్నారు. సంక్రాంతి పండుగ అనంతరం రికార్డులను ఫోరెన్సిక్ ఆడిట్ కోసం ప్రైవేట్ సంస్థలకు ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. భూదాన్, దేవాదాయ, అసైన్డ్ భూముల్లో జరిగిన కుంభకోణాలన్నీ ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా బహిర్గమవుతాయని పేర్కొన్నారు. సిరిసిల్లలో 2 వేల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని తెలిపారు. రంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాల్లో జరిగిన భూ బాగోతం ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత వెలుగులోకి వస్తుందన్నారు. ఇక భుబారతి బిల్లు గవర్నర్ వద్ద ఉందని వివరించారు. గవర్నర్ నుంచి అనుమతి రాగానే గెజిట్ విడుదల అవుతుందని తెలిపారు. అయితే రూల్స్ ఫ్రేమ్ చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. విద్యుత్ కమిషన్ రిపోర్ట్ వచ్చింది.. ప్రభుత్వం లీగల్ ఒపినియన్ తీసుకుంటున్నదన్నారు.అలాగే కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ బహిరంగ విచారణ సైతం కొనసాగుతోందన్నారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసు ఇంకా అవ్వ లేదని స్పష్టం చేశారు. ఈ కేసు ఇంకా కొనసాగుతుందన్నారు. తాను మంత్రి అయిన తర్వాత.. మా జిల్లా మాజీ మంత్రి తాను ఎదురు పడలేదన్నారు. అసలు ఉన్నాడా? లేదా అన్నట్లుగా ఉందన్నారు. ఫార్ములా కార్ల రేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ రోజు.. ఈడీ ఎదుట హాజరు కావాల్సి ఉంది. తనకు గడువు ఇవ్వాలని ఈడీని ఆయన కోరారు. దీంతో జనవరి 16వ తేదీన హాజరుకావాలని కేటీఆర్‌ను ఆదేశించారు.

# డ్రైవింగ్ శిక్షణా కేంద్రాల విధానాన్ని ప్రకటించిన మంత్రి పొన్నం ప్రభాకర్

(మొదటి పేజీ తరువాయి..)

శాఖ మంత్రులు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. సమావేశంలో తెలంగాణ రవాణా శాఖ అమలు చేస్తున్న పాలసీ లు తదితర వాటిపై మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.వాహనం & సారథి ప్రభుత్వం గత సంవత్సరం సెప్టెంబర్ 30 న జీవో తీసుకొచ్చిసారథి వాహన్ సాఫ్ట్‌వేర్‌లను అమలు చేయడానికి ప్రభుత్వం అనుమతిని ఇచ్చింది. సారథి డేటా పోర్టింగ్‌తో పాటు డ్రైవర్ లొకేషన్‌లో సారథిని ప్రారంభించిన తర్వాత వాహనం యొక్క డేటా పోర్టింగ్‌ను ప్రారంభించాలని ఎన్ఐసీ ను అభ్యర్థించింది.సికింద్రాబాద్ రవాణా శాఖ కార్యాలయంల పరీక్షించిన తర్వాత సారథి అప్లికేషన్ మే 2025 మొదటి వారంలో వాహన్ సారథి రాష్ట్రంలో అందుబాటులోకి వస్తుంది.తెలంగాణ ప్రభుత్వం గత సెప్టెంబర్ 30 బ స్క్రాపింగ్ పాలసీ తీసుకొచ్చింది.వెహికల్స్ స్క్రాపింగ్ ఫెసిలిటీస్ (RVSF) మరియు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్‌లు (ATS ) అమలు చేయడం ద్వారా వాహనాల జీవిత కాలాన్ని దశలవారీగా తొలగించడం, రహదారి భద్రతను పెంపొందించడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని ప్రోత్సహించడం. 2 RVSF కేంద్రాలుఆమోదించబడ్డాయి. ఇతర దరఖాస్తులు పరిగణించబడుతున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా 37 ATS (ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్స్)సౌకర్యాల కోసం 296 కోట్లు ఖర్చు చేయనున్నారు.కొత్త ఎలక్ట్రిక్ వాహనాల విధానం దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ తీసుకొచ్చింది. హైదరాబాద్ (జీహెచ్ఎంసీ) నగర పరిధిలో ఏటా సగటున 5 లక్షల వాహనాలు చేరుతున్నాయి. వాహనాల నుంచి వెలువడే వాయు, శబ్ద కాలుష్యం తగ్గించేందుకు, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం వివిధ రకాల ఎలక్ట్రిక్ వాహనాలకు 100% రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో రెండు సంవత్సరాల వ్యవధిలో 2026 డిసెంబర్ 31 వరకు రాయితీ లు వర్తించునున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు, చిన్న వయస్సులోనే పిల్లలకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు విద్యాశాఖ సమన్వయంతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులను ఏర్పాటు చేయాలని డిపార్ట్‌మెంట్ నిర్ణయించింది. చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కుల ఏర్పాటుకు 52 పాఠశాలలు ముందుకు వచ్చాయి. ఈ జాతీయ రహదారి భద్రతా మాసంలో ఈ చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులను ఏర్పాటు చేయనున్నారు. CMV నిబంధనల ప్రకారం రిఫ్లెక్టివ్ టేప్‌ల అనుబంధాన్ని డిపార్ట్‌మెంట్ నిర్ధారిస్తోంది. అన్ని రవాణా వాహనాలు రిఫ్లెక్టివ్ యొక్క తయారీదారులతో అతికించబడి ఉన్నాయని నిర్ధారించుకోవడానికి టేప్‌లు మరియు సమర్థవంతంగా పర్యవేక్షించడానికి, మెరుగైన రహదారి భద్రతను నిర్ధారించడం కోసం తాజా సాంకేతికతలను అధ్యయనం చేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్ టూల్స్ ఉపయోగించి మహిళా ప్రయాణీకుల భద్రత మరియు భద్రతను నిర్ధారించడానికి తెలంగాణలో వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్ అమలు చేయబడుతుంది. వాహనాల పర్యవేక్షణ కోసం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ ప్రాంతంలో ఎలక్ట్రానిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయబడుతుంది మరియు ఈ-చలాన్‌ల ఆటో జనరేషన్ ద్వారా జాతీయ రహదారులు మరియు రాష్ట్ర రహదారులను గుర్తించిందని మంత్రి ప్రభాకర్ తెలిపారు,దరాష్ట్రంలోని మొత్తం 21 డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లు పారదర్శకంగా మరియు సాంకేతికతతో నడిచే పరీక్ష కోసం ఆటోమేషన్ కోసం ప్రణాళిక చేయబడుతున్నాయని మంత్రి తెలిపారు,అన్ని నమోదిత వాహనాలకు 100% హెచ్ఎస్ఆర్పి (హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్స్) SIAM పోర్టల్ సహాయంతో 01-04-2019 కి ముందు రిజిస్టర్ చేయబడినపాతఉపయోగించబడిన వాహనాలపై హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ (హెచ్ఎస్ఆర్పి) అతికించడంపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖకుసమర్పించబడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు, రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స అందించడం జరుగుతుంది. ప్రమాదం జరిగే ప్రదేశాల చుట్టూ ట్రామా కేర్ యొక్క అదనపు ఆసుపత్రుల ఎంప్యానెల్‌మెంట్ కోసం ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటుందని మంత్రి తెలిపారు, మేడ్చల్ ప్రాంతంలో ఇటీవల 40 ఎకరాల ప్రభుత్వ భూమిని రవాణా శాఖ సేకరించింది. హైదరాబాద్ కేంద్రంగా ఉన్నందున డ్రైవర్లకు శిక్షణ ఇచ్చేందుకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవర్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని మంత్రి ప్రభాకర్ తెలిపారు,ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్లు కొత్త %గా×ఖ్రా% నిబంధనలను ప్రవేశపెట్టడానికి ముందు, రాష్ట్రంలో తిరుగుతున్న ఆల్ ఇండియా టూరిస్ట్ బస్సుల నుండి ప్రభుత్వానికి సంవత్సరానికి సుమారు రూ. 83 కోట్ల పన్ను ఆదాయం వచ్చేది, ప్రస్తుతం ఆల్ ఇండియా టూరిస్ట్ వాహనాల ద్వారా దాదాపు రూ. 23 కోట్లు మాత్రమే అందుతోందని చెప్పారు,తెలంగాణలో జీవిత పన్ను రేట్లు మోటారు సైకిళ్లకు 12%, వాహనం ధరను బట్టి కార్లకు 13% నుండి 18% వరకు ఉంటాయని చెప్పారు,%దీఎ% సిరీస్‌లో ప్రతిపాదించబడిన జీవిత పన్ను చాలా తక్కువగా ఉంటుంది, అంటే 12% వరకు మాత్రమే, మరియు దామాషా పన్ను కూడా 2 సంవత్సరాలు మాత్రమే వసూలు చేయబడుతుంది. 2 సంవత్సరాల తర్వాత మరియు ప్రభుత్వ సేవ నుండి పదవీ విరమణ చేసిన వారి నుండి మరియు ఒక ప్రైవేట్ కంపెనీ నుండి మరొక కంపెనీకి లేదా విదేశాలకు బదిలీ చేయబడిన ఉద్యోగుల నుండి పన్ను చెల్లింపును పర్యవేక్షించడం కష్టమని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు, ప్రస్తుతం మేము NOC పొందిన తర్వాత ఇతర రాష్ట్రాలకు తరలించబడిన వాహనాల విషయంలో దామాషా ప్రకారం లైఫ్ టాక్స్ రీఫండ్ చేస్తున్నాము అని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

# కాంగ్రెస్ దాడిని ఖండించిన బిజెపి నేతలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రోత్సహించాలనుకుంటోందా? పిల్లలు, వృద్ధులకు రాళ్ల తగిలితే పరిస్థితి ఏ విధంగా ఉండేదా తెలియదా? అని నిలదీశారు. బీజేపీ కార్యకర్తల సహనాన్ని చేతగానితనంగా భావించొద్దన్నారు. తప్పుడు వ్యాఖ్యలు ఎవరు చేసినా ఖండించాల్సిందే. చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేగాని చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. తక్షణమే దాడికి పాల్పడ్డ కార్యకర్తలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ శాసన సభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి స్పందిస్తూ.. బీజేపీ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నానన్నారు. బీజేపీ కార్యాలయం పై కాంగ్రెస్ దుండగులను పంపించి దాడులు చేశారని, కార్యకర్తల తలలు పగలగొట్టారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వ ఉందా..? అని ఆయన ప్రశ్నించారు. ఏం చెప్పాలని అనుకుంటున్నారు.. ఏమిటి ఈ సంస్కృతి.. రాష్ట్రానికి హోంమంత్రి లేరు.. సీఎం ఏం చెప్పాలని అనుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పీసీసీ చీఫ్ దీనికి బాధ్యత వహించాలని, మహేష్ కుమార్ గౌడ్ వి చిల్లర చేష్టలు అని ఆయన ధ్వజమెత్తారు. దాడికి బాధ్యత వహించి మహేష్ కుమార్ గౌడ్ రాజీనామా చేయాలని, హోం మంత్రి సీఎం చేతుల్లో ఉంది ఆయన రాజీనామా చేస్తారా ? అని ఆయన దుయ్యబట్టారు. దీంతోపాటు.. ఫార్ములా ఈ రేసు కేసు గురించి మాట్లాడుతూ.. కేటీఆర్ అధికారుల ప్రమేయం ఉందని అంటున్నారని, అధికారులను కేటీఆర్ బెదిరించారన్నారు. కేటీఆర్ నిర్దోషి ఐతే నిలబడి ఎదుర్కోవాలని, వాస్తవాలను బయటపెట్టాలన్నారు. గత ప్రభుత్వంలో అనేక అక్రమాలు జరిగాయన్నారు మహేశ్వర్ రెడ్డి. ఈ పరిస్థితులపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆయన మాట్లాడుతూ, 'బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి దురదృష్టకరమైన ఘటన. ఇది కాంగ్రెస్ పార్టీ అసహనాన్ని, బీఆర్ఎస్ తరహా విధానాలను ప్రతిబింబిస్తోంది. మేము కూడా ప్రతిగా ఇలానే ప్రవర్తిస్తే, మీ జాతీయ నాయకులు ఎక్కడికి దాక్కుంటారో' అని ప్రశ్నించారు. అదే సమయంలో, తెలంగాణలో అవినీతి విషయాలపై ఆయన తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 'కేటీఆర్ ఎంతకాలం తప్పించుకుని తిరుగుతారు? చంచల్‌గూడ జైలుకు వెళ్లాలా లేక తీహార్ జైలుకు వెళ్లాలా అనేది కేటీఆర్ నిర్ణయించుకోవాలి. కేసీఆర్ కుటుంబం లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడింది. ప్రజల డబ్బును దోచుకుని కోర్టుల్లో పిటిషన్లు వేస్తూ కాలయాపన చేస్తున్నారు. బీజేపీ మాత్రం తెలంగాణలో త్వరలో అధికారంలోకి వస్తుంది,' అని ధర్మపురి భరోసా వ్యక్తం చేశారు. తెలంగాణలో పాలనపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల విధానాలను విమర్శిస్తూ, బీజేపీ తన రాజకీయ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టంగా పేర్కొన్నారు.

## కుప్పంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

నేతలు, కార్యకర్తలు తమ ఫిర్యాదులు, సమస్యలను నమోదు చేయవచ్చు. వాట్సప్ ద్వారా కూడా సమాచారం ఇవ్వొచ్చు. వాటిని పోర్టల్‌లో నమోదు చేసి విశ్లేషించి పరిష్కారం చూపుతాం. స్థానిక ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గం విషయంలో నాపై ప్రత్యేక బాధ్యత ఉంది. ఇక్కడి ప్రజలు వరుసగా 8 సార్లు గెలిపించారు. సీఎంగా ఉన్నందున అంచనాలు ఎక్కువగా ఉంటాయి. ఏ అర్జీ వచ్చినా నిర్దిష్ట సమయంలో పరిష్కార మార్గం చూపిస్తాం. ఇది వినూత్న ప్రయోగం' అని చంద్రబాబు అన్నారు. స్వర్ణ కుప్పంలో భాగంగా ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. వివిధ కంపెనీల ప్రతినిధులతో సీఎం సమావేశమయ్యారు. చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం ఐపీ తంబిగాని పల్లి, తంబి గానిపల్లి గ్రామంలో 41.22 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ప్రాసెసింగ్ ప్లాంట్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. మదర్ డెయిరీ ఫ్రూట్ విజిటబుల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.105.10 కోట్ల వ్యయంతో ఈ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. 4800 మందికి ఉపాధి దిశగా ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఫ్రూట్ పల్ప్ (మామిడి, టమోటా) తయారీ ద్వారా 50 వేల మంది రైతులకు ప్రయోజనం పొందేలా చర్యలు చేపడుతున్నట్లు మదర్ డైరీ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ జయ తీర్థ చారి.. సీఎంకు వివరించారు.అలాగే శాంతిపురం మండలం ఐపీ తంబి గానిపల్లి, తంబి గానిపల్లి గ్రామం వద్ద 40 ఎకరాలలో ఏసీఐఐసీ ద్వారా శ్రీజ ప్రొడ్యూసర్ కంపెనీ (పాల పొడి తయారీ)కి భూమిని కేటాయించారు. దాదాపు రూ.233 కోట్లతో 4000 మందికి ఉపాధి కల్పించే విధంగా ఈ ప్రాజెక్టను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే లక్ష మంది మహిళా రైతుల భాగస్వామ్యంగా ఉన్నారని ముఖ్యమంత్రికి సీఈఓ తిమ్మప్ప, చైర్మన్ శ్రీదేవి వివరించారు. ఒకే రోజు 200 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి చేసే సామర్థ్యం గల క్యాటిల్ ఫీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. కుప్పం మున్సిపాలిటీలో అర్బన్ ప్రాజెక్టుల నిర్వహణ, అధికారుల అతిథి గృహాల నిర్మాణం కోసం సమీకృత కాంప్లెక్స్‌లో రూ.10 కోట్ల అంచనా వ్యయంతో కమాండ్ కంట్రోల్ రూమ్ (2 అంతస్తులు) నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. డీకే పల్లి పార్కుల అభివృద్ధి, సుందరీకరణ, కుప్పం ఏరియా అభివృద్ధిలో రోడ్డు జంక్షన్లు, వీధి దీపాలను ప్రత్యేక గ్రాంట్లతో రూ.60.20 కోట్ల అంచనా వ్యయంతో కుప్పంలో ఏర్పాటు చేశారు.

## నేడు విశాఖకు ప్రధాని మోడీ

అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఉక్కు ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులో ఇబ్బందులు ఉన్నాయన్న విషయం కేంద్రమంత్రి దృష్టికి తీసుకుని వెళతామని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల జరిగే అభివృద్ధి నమూనాకు ఆంధ్రప్రదేశ్ ఉదాహరణ అని పురందేశ్వరి తెలిపారు. విశాఖలో ప్రధాని సభా వేదిక ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ఎ÷-లాంట్‌కు త్వరలో కేంద్ర ఉక్కు మంత్రి కుమార స్వామి రివైవల్ ప్యాకేజీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది.. రూ.17 వేల కోట్లు రివైవల్ ప్యాకేజీ వచ్చే అవకాశం ఉందని అన్నారు. అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరంకు రూ.12500, టాక్స్ డివల్యూషన్ కింద 7200, పంచాయతీ రాజ్ శాఖకు 4800 ఓఔఖీఇఉ÷ూ పెద్ద ఎత్తున నిధులు ఇచ్చి కేంద్రం సహకరించిందని పురందేశ్వరి తెలిపారు. రూ.6000 కోట్లతో జల్ జీవన్ మిషన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. మరోవైపు.. మోడీ సభలకు జన సమీకరణ అవసరం లేదని చెప్పారు. మరోవైపు.. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ దాడిపై పురందేశ్వరి స్పందించారు. కాంగ్రెస్ అప్రజాస్వామికంగా వ్యవరించిందని దుయ్యబట్టారు. బీజేపీ నేతలపై దాడి చేయడం ఖండిస్తున్నామన్నారు. చట్టపరంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నామని పురందేశ్వరి తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం విశాఖకు వస్తున్నారు. పర్యటనలో భాగంగా.. ఎన్టీపీసీ ప్రాజెక్ట్, వైజాగ్ రైల్వే జోన్, జోనల్ హెడ్ క్వార్టర్ శంకుస్థాపన వంటి కార్యక్రమాలకు ప్రధాని శంఖుస్థాపన చేస్తారు. అంతేకాకుండా.. కొన్ని పూర్తి అయిన ప్రాజెక్టులను కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ప్రధాని పర్యటనకు ఏపీ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు ప్రత్యేకంగా ప్రధాని టూర్ పై దృష్టి పెట్టారు. మంత్రి నారా లోకేష్ స్వయంగా వైజాగ్ వెళ్లి మరీ సమీక్ష నిర్వహించారు. మరోవైపు.. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ వైజాగ్‌లో రోడ్ షో నిర్వహించనున్నారు.

# జల విహార్ లో జరిగిన సెక్యూరిటీ అసోసియేషన్ 10 వ వార్షికోత్సవం

**హైదరాబాద్ వెలుతురు జనవరి 07:**
జలవిహార్ లో జరిగిన 10వ వార్షికోత్సవం సందర్భంగా సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ యొక్క అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతు ఈరోజు పదవ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాదులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఏజెన్సీ మిత్రులతో కలిసి సెమినార్ కండక్ట్ చేయడం జరిగింది. ఈ సెమినార్ కి గాను మా చీఫ్ అడ్వైజర్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ ఇందిర శోభన్, మరియు శ్రీ డి టి నాయుడు, ఐపీఎస్ రిటైర్డ్ మరియు ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి శ్రీ మహేష్ భగవత్ ఎ డీజీపీ లా అండ్ ఆర్డర్, మరియు జనక్ ప్రసాద్ లేబర్ చైర్మన్ మినిమం వెయిట్ కమిటీ సోమవారం రోజున ఈ మీటింగ్ లో వచ్చినటువంటి అతిథులు మాట్లాడడం జరిగింది. మాకు కావాల్సినటువంటి కొన్ని డిమాండ్స్ మేము రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది సెక్యూరిటీ గాడులుగా 2,50,000 మంది ఉద్యోగులు గవర్నమెంట్ ల వివిధ డిపార్ట్మెంట్లలో ఔట్సోర్సింగ్ పద్ధతి ద్వారా విధులు నిర్వహిస్తున్నారు. మొత్తం 750000 ఉద్యోగులు వారి ఫ్యామిలీస్ ఈ ఇండస్ట్రీ మీద ఆధారపడి ఉంది వీరికి గాను రాష్ట్రవ్యాప్తంగా మినిమం వేజెస్ ఇంప్లిమెంట్ కావాలని వారికి రావాల్సినటువంటి జీవో నెంబర్ 43, 60 ప్రకారం జీతాలు గవర్నమెంట్ చొరవ తీసుకొని ప్రైవేట్ ఇండస్ట్రీ నుంచి గవర్నమెంట్ డిపార్ట్మెంట్ నుంచి వచ్చే విధంగా సర్కులర్ జారీ చేయమనిచైర్మన్విన్నవించుకున్నాము అలాగే డీజీపీ అడిషనల్ డీజీపీ ల్యాండ్రేటరీ వచ్చారు వారితో కూడా మాట్లాడడం జరిగింది వారు కూడా హామీ ఇచ్చారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఐదు లక్షల మంది సెక్యూరిటీ గార్డ్స్ కి ఒకటే యూనిఫామ్ ఇవ్వడం కోసం కామన్ యూనిఫామ్ రిక్వెస్ట్ ఇవ్వడం జరిగింది వారు దానికి సానుకూలంగా ఓకే అని చెప్పడం జరిగింది. ఇందుకుగాను రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 1000 ఏజెన్సీ మిత్రులు ఏకమై మరో మీటింగ్ పెట్టుకొని సీఎం గారి దృష్టికి తీసుకెళ్లి వారికి మా కున్నటువంటి ఇబ్బందులు అన్నీ కూడా చెప్పి ఎందుకంటే మాకు సంబంధించిన డిపార్ట్మెంట్లు లేబర్ హెూం డిపార్ట్మెంట్ ఈ రెండు కూడా గౌరవనీయులైన ముఖ్యమంత్రి వారు చూస్తున్నారు కాబట్టి వారికి మేము ఈ విన్నపాన్ని తెలియజేయాలనుకున్నాము. ఈ మీటింగ్ ద్వారా మరియు మీ మీడియా ద్వారా కూడా మా యొక్క డిమాండ్స్ ని మా యొక్క సమస్యలనువిన్నవించుకుంటున్నాము.

# లొట్టపీసు కేసన్న కేటీఆర్ ఏసీబీ విచారణకు ఎందుకు భయపడుతున్నారు..

## తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.



**కూకట్ పల్లి జనవరి 7 వెలుతురు:**
ప్రజల సొమ్ము ను దుర్వినియోగం చేసి, అహంకారంగా మాట్లాడిన కేటీఆర్ ఇప్పటికైనా నిజం ఒప్పుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. కేటీఆర్ ఏసీబీ, ఈడీ అధికారులకు సహకరించి నిజాయతీ నిరూపించుకోవాలని డిమాండ్ చేస్తూ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజా ధనం పణంగా పెట్టి, దొరలు కోట్లు దోచుకోవాలే.. ఇదే ఫార్ములా ఈ రేసుకి కారణం! తెలంగాణ సర్కారు. ఎఫ్ఈవో లండన్, గ్రీన్ కో మధ్య త్రై పాక్షిక ఒప్పందం 2002 లో జరిగిందని, బిఆర్ఎస్ కు గ్రీన్ కో అనుబంధ సంస్థల నుంచి రూ. 49 కోట్లు అదే ఏడాదిలో వచ్చాయని అన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో దేశంలో అత్యధికంగా వసూలుకు పాల్పడిన పార్టీ ఏదన్న ఉంది అంటే అది బిఆర్ఎస్ మాత్రమే అన్నారు. అత్యధికంగా ఎలక్ట్రోరల్ బాండ్ల, ఫండ్ రూపంలో వసూలు చేసిన పార్టీ దేశంలో ధనిక ప్రాంతీయ పార్టీ బిఆర్ఎస్ అన్నారు. రూ. 55 కోట్లు అక్రమంగా విదేశీ కంపెనీకి పంపిస్తే .. దానిపై ఈడీ విచారణకు పిలిచిందన్నారు. నాడు తొడ కొట్టి సవాలు చేసిన కేటీఆర్ ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. విచారణ తప్పించుకునేందుకు దొంగ సాకులు..లాయర్ ఉంటేనే వస్తానంటూ పారిపోయిన డ్రామారావు ఫార్ములా ఈ రేస్ కు సంబంధించి ప్రభుత్వం పెట్టిన కేసులో ఏముంది లొట్టపీస్..అన్న కేటీర్ ఏసీబీ విచారణకు ఎందుకు బయపడుతున్నారని, ఈ ఒప్పందానికి ఎలాంటి చట్టబద్ధత లేదని అనుమతి లేని ఒప్పందంతో పాటు ఫార్ములా రేస్ జరగకముందే.. ఆ కంపెనీకి హెచ్ఎండీఏ అడ్వాన్సులు కూడా ముట్టజెప్పింది అని, కేటిఆర్ ఆదేశాలతో గత ఏడాది (2023 అక్టోబర్ లో) హెచ్ఎండీఏ రూ. 55కోట్లు ఆ కంపెనీకి అడ్వాన్సులు చెల్లింపులు చేసిందన్నారు. ఈ చెల్లింపులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి, కేబినెట్ నుంచి, ముఖ్యమంత్రి నుంచి, మంత్రుల నుంచి ఎలాంటి ఆమోదాలు లేవనీ ఆ సమయంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. కోడ్ ఉన్నపుడు అడ్వాన్సు చెల్లింపులు చేయటం, చాటు మాటూగా రూ.55 కోట్లు ముట్టజెప్పడం వెనుక కేటీఆర్ కీలక పాత్ర పోషించినట్లు స్పష్టమౌతుంది అన్నారు. డిసెంబర్ లో కొత్త ప్రభుత్వం రాగానే ఆ రేసు నిర్వహణను రద్దు చేసిందని, రూ.55 కోట్ల అడ్వాన్సులు తిరిగి ఇచ్చేందుకు ఫార్ములా రేస్ కంపనీ నిరాకరించింది అన్నారు. అవి ఎలా చెల్లించారు, ఎవరు చెల్లించారని ఆరా తీయటంతో డొంకంతా కదిలింది అన్నారు. ఏసీబీ హాజరు కావాలని కేటీఆర్ ని కోరితే, హాజరు కాకుండా డ్రామాలు చేశారని, తన నటన విశ్వరూపాన్ని ప్రదర్శించి మహానటుటుడుగా నిరూపించుకున్నారని ఎద్దేవా చేసారు. ఏసీబీ దగ్గరేమో లాయర్ లేకుంటే రానంటూ డ్రామా.. ఈడీ దగ్గరేమో విచారణకు రాలేనంటూ డ్రామా తప్పు చేయకుంటే ఈ డ్రామాలు ఎందుకో అని అన్నారు.

# బి.ఆర్.ఎస్.వి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కృష్ణారావు...



**కూకట్ పల్లి జనవరి 7 వెలుతురు:**
బి ఆర్ ఎస్ వి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి బి.ఆర్ ఎస్ వి నాయకులు వి.యశ్వంత్ కుమార్, జి.శ్రీనివాస్, కె.రోజా, రాజు, పి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న పేదవారందరికీ ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలి...

- కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



**కూకట్ పల్లి జనవరి 7 వెలుతురు:**
ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న పేదవారందరికీ ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలనీ వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పేర్కొన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ లోని రిక్షా పుల్లర్స్ కాలనీ, రామకృష్ణ నగర్ లలో వివిధ విభాగాలకు చెందిన అధికారులతో కలిసి పాదయాత్ర చేసి ఇందిరమ్మ ఇండ్లు సర్వే, శానిటేషన్, సివరేజ్, ఎలక్ట్రికల్ పలు సమస్యలను మాధవరం రోజాదేవి రంగారావు ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అప్లై చేసుకున్న వారి పేర్లు ఇప్పుడు సర్వే చేసే డేటాలో చాలావరకు లేవని అన్నారు. అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అప్లై చేసుకున్న వాళ్లందరికీ కూడా ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే వాటర్ వాల్ దగ్గర లీకేజ్ అవుతుందని వీలైనంత త్వరగా మరమ్మత్తులు చేసి సింగల్ ఫేస్ లైన్లో కొన్ని వీధుల్లో లేవని అక్కడ త్రీఫేస్ లైన్లు మార్చాలని, అధికారులకి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సి ఓ పాపా గౌడ్, విద్యుత్ శాఖ ఏఈ పీరు నాయక్, జలమండలి మేనేజర్ ప్రియాంక, కాలనీల సభ్యులు అల్వాల్ గిరిబాబు, మాచర్ల భద్రయ్య, లింగయ్య, కృష్ణ, మల్లేష్ ,మధు, ప్రవీణ్, జగదీష్ గౌడ్, కిరణ్, రవి, నవీన్, రవీందర్ రావు, మోహన్ చారి,జగదీష్, మాధవి రెడ్డి, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందుతాయి...

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ .



**కూకట్ పల్లి జనవరి 7 వెలుతురు:**
ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందుతాయని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని కేటీఆర్ కాలనీలో తెలంగాణ ప్రభుతం అదేశాలమేరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించేందుకు నిర్వహిస్తున్న సర్వేను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మున్సిపల్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులు వారి ఇళ్ల వద్దకు వెళ్లి సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సర్వే కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ లో లబ్ధిదారుల వివరాలు పొందుపరచడం జరుగుతుందని అన్నారు. సొంత స్థలం ఉండి లేదా రేకుల ఇల్లు ఉన్న లబ్ధిదారులను ఎంపికచేసి వారు స్లాబు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరపున ఐదు లక్షల రూపాయల ఆర్థికసాయం అందించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, జిల్లా గణేష్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, వెంకటేష్, షకీల్ మున్నా, నరసింహులు, గౌస్, యాకుబ్, అలీ, ఇస్మాయిల్, నాయక్, సి.ఓ ముస్తఫా, సౌందర్య, కృష్ణవేణి, వనజ, మున్నీ, లలిత, రషీద, వరలక్ష్మి, అరుణ కుమారి, మంజుల, శైలజ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# చైనా మంజా అమ్మితే కట్టిన చర్యలు తప్పవు

- చైనా మాంజ అమ్మడం చట్టరీత్యా నేరం..
- అమ్మినచో ఐదు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా...
- ఎం. కాశీ నాథ్, జహీరాబాద్ పట్టణ ఎస్ ఐ



**జహీరాబాద్ వెలుతురు జనవరి 07:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగి అమ్మకం దారులు చైనా మంజా అమ్మరాదని విజ్ఞప్తి చేస్తూ జహీరాబాద్ పట్టణ ఎస్ ఐ కాశీనాథ్ మంగళవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. వారు ప్రకటనలో వెల్లడించిన వివరాల ప్రకారం... తెలంగాణ ప్రభుత్వం ది ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986 సెక్షన్ 5 ప్రకారం చైనా మాంజాను నిషేధించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా చైనా మాంజను అమ్మినచో ఈ చట్టం ప్రకారం ఐదు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందని, అంతేకాకుండా వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 ప్రకారం సెక్షన్ 51 ప్రకారం ఏడు సంవత్సరాల జైలు శిక్ష, పదివేల రూపాయలు జరిమానా కలదని తెలిపారు. కావున ఈ నిషేధించబడిన చైనా మాంజను ఎవరు కూడా అమ్మరాదాని, అమ్మినచో అది చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. జహీరాబాద్ పట్టణంలో ఏ షాప్ లో నైనా చైనా మాంజను అమ్మినచో 8712656763 నెంబర్ కు తెలియపరచగలరని ఈ సందర్భంగా వారు పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా సమ్మారెడ్డి జన్మదిన వేడుకలు...



**కూకట్ పల్లి జనవరి 7 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ సమ్మారెడ్డి జన్మదినం సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం తన కార్యాలయంలో సమ్మారెడ్డి ని ఘనంగా శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, జిల్లా గణేష్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, రాజేందర్, సంతోష్ బిరాదర్, సందీప్, నరసింహులు, ప్రశాంత్, వరలక్ష్మి, అరుణ కుమారి, మంజుల, శైలజ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ డివిజన్ లో డ్రైనేజ్ సమస్యను పరిష్కారం చేస్తాం

- నవ జీవన్ రెడ్డి



**వెలుతురు, హయత్ నగర్, జనవరి 7:**
హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శారదా నగర్ కాలనీలో అధికారులతో కలిసి కాలనీవాసుల సమస్యను మంగళ వారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం జీవన్ రెడ్డి పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో డ్రైనేజీ సమస్య పరిష్కరించే విధంగా చర్యలను తీసుకుంటామన్నారు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు అధికారులతో కలిసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని జీవన్ రెడ్డి తెలిపారు, అలాగే హయత్ నగర్ డివిజన్ లోని శారదా నగర్ తో సహా అన్ని ప్రధాన కాలనీలలో ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని నవజీవన్ రెడ్డి తెలిపారు,ఆయన అధికారులతో కలసి పలు కాలనీలలో పర్యటించారు, అలాగే డ్రైనేజ్ సమస్య ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ పరిశీలనలో ఏఈ హేము నాయక్ ,జలమండలి మేనేజర్ వాహిని ,సూపర్ వైజర్ బాలు ,కాలనీవాసులు నర్సింహా రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేత పేర్ని నానికి హైకోర్టులో ఊరట

- బెయిల్ పిటిషన్ విచారణ 20కి వాయిదా

**అమరావతి,జనవరి7( వెలుతురు):**
ఏపీలో సంచలనం సృష్టించిన బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నానికి హైకోర్టులో కాస్త ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి పేర్నినాని వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్పై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. తదుపరి విచారణను ఈనెల 20కి ధర్మాసనం వాయిదా వేసింది. అప్పటి వరకు తొందరపాటు చర్యలు వద్దని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో రేషన్ బియ్యం అమ్ముకున్న ఘటనలో ఏ6గా పేర్నినాని ఉండగా, ఏ1గా పేర్నినాని సతీమణి జయసుధ ఉన్నారు. గోడౌన్ మొత్తం కూడా జయసుధ పేరుమీద ఉండటంతో మొదటి నుంచి ఈ కేసులో జయసుధ ఉన్నారు.

అయితే ఏ6గా పేర్నినాని చేర్చారు పోలీసులు. ఈ విషయం తెలిసిన వెంటనే పేర్నినాని హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ పిటిషన్ను దాఖలు చేశారు. నిన్న ఈ కేసుపై విచారణ జరుగగా.. నేటికి వాయిదా వేసింది హైకోర్టు. ఈరోజు మరోసారి పేర్నినాని పిటిషన్పై హైకోర్టులో విచారణకు వచ్చింది. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం.. జనవరి 20 (సోమవారం) వరకు ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

# సంపాదకీయం..

## చైనా జలఖడ్గంపై దృష్టి పెట్టాల్సిందే!

చైనా ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులు వేస్తూనే ఉంటుంది. పొరుగు దేశాలను గుప్పిట్లో ఉంచుకోవడం, ఎదుగుతున్న దేశాలకు ఎసరు పెట్టడం దాని లక్ష్యంగా ఉంది. కరోనాతో ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన చైనా తన మనుగడ, పెత్తనం కోసం ఎంతకైనా తెగిస్తుందని రుజువు చేసింది. తాజాగా హెచ్ఎంపివి వైరస్ కూడా ఇలాంటిదే. కరోనా సమయంలోనూ తమకు సంబంధం లేదని బుకాయించింది. అలాగే ఇప్పుడీ కొత్త వైరస్‌పైనా ప్రపంచాన్ని బుకాయిస్తోంది. ఎలాంటి ప్రాణాంతకం కాదని చెబుతోంది. చైనా తన మార్కెట్ పరిధిని పెంచుకునే ప్రయత్నంలో ఎలాంటి దురాగతాలకైనా పాల్పడుతుందనడానికి ఇవి నిదర్శనాలు. ఇకపోతే ఇప్పుడు చైనాతో అతిపెద్ద ముప్పు ఏర్పడబోతోంది. భారత్, నేపాల్‌లతో చైనా తన సరిహద్దుల ముక్కోణపు కూడలికి బాగా దగ్గరగా యార్లుంగ్ జాంగ్బో నదిపైన, గంగా ఉపనదిపైన టిబెట్‌లో కొత్త డ్యామ్‌ను నిర్మిస్తున్నదని వార్తలు వచ్చాయి. ఈ వార్త కొన్ని సంవత్సరాలుగా వివిధ వార్తా పత్రికల్లో ప్రచురితమైంది. నిజానికి ఈ డ్యామ్ నిర్మాణం జరిగితే భారత్ భద్రతకు తీవ్ర ముప్పు ఉందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో అలాంటిదేమీ లేదని తాజాగ ఆచైనా ప్రకటించింది. దీంతో భారత్‌కు ఎలాంటి ఉపద్రవం రాదని న మ్మబలికింది. చైనా ప్రభుత్వం బ్రహ్మపుత్రకు టిబెట్ పేరు అయిన యార్లుంగ్ జాంగ్బో నది దిగువ పరివాహక ప్రాంతాల్లో ఒక జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆమోదించింది. జల విద్యుత్ ప్రాజెక్టు యార్లుంగ్ జాంగ్బో నది దిగువ పరివాహక ప్రాంతంలో ఉంటుంది. హిమాలయ ప్రాంతంలో ప్రధాన ఇరుకైన లోయలో డ్యామ్ నిర్మాణం జరుగుతుంది. అక్కడ నది నాటకీయంగా మలుపు తీసుకుని అరుణాచల్ ప్రదేశ్‌లోకి ప్రవహించి, చివరగా బంగ్లాదేశ్‌కు చేరుకుంటుంది. ఆ డ్యామ్ చైనాకు నదీ ప్రవాహంపై నియంత్రణాధికారం కల్పిస్తుందని, ప్రాజెక్టు స్థాయి కారణంగా సరిహద్దు ప్రాంతాలను వరదల్లో ముంచెత్తేందుకు అవకాశం ఇస్తూ, సంక్షోభ సమయాల్లో అధిక మొత్తంలో నీటి విడుదలకు వీలు కల్పిస్తుందని భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. కానీ, బ్రహ్మపుత్ర నదిపై చైనా భాగంలో డ్యామ్ నిర్మాణాన్ని ఆమోదించాలన్న తన నిర్ణయాన్ని చైనా సమర్థించుకున్నది. ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్‌ను టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై నిర్మించాలన్న చైనా యోచనపై భయాందోళనలు అనవసరమని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ డిసెంబర్ 27న అన్నారు.మెగా ప్రాజెక్టు దిగువ నదీ పరివాహక దేశాలను ప్రభావితం చేయదని, దశాబ్దాల తరబడి అధ్యయనాల ద్వారా వాటి భద్రత ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని సరి చేయడమైందని మావో నింగ్ స్పష్టం చేశారు, 137 బిలియన్ డాలర్ల ప్రాజెక్టును టెక్టోనిక్ ప్లేట్ సరిహద్దు పొడుగునా పర్యావరణపరంగా సున్నితమైన హిమాలయ ప్రాంతంలో నిర్మిస్తున్నారు. ప్రపంచంలోని అతిపెద్ద డ్యామ్ ప్రభావం పల్లపు ప్రాంతాలపై పడదని ఆమె చెప్పారు. ఆ డ్యామ్‌ను ఉపగ్రహ చిత్రాల ఆధారంగా దిగువ ప్రాంతాలకు నీటి ప్రవాహం నియంత్రణ కు చైనా ఉపయోగించుకోవచ్చు. చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని జిన్‌హువా వార్తా సంస్థ ఉటంకించిన అధికార ప్రకటన ప్రకారం, తుదకు 2024 డిసెంబర్ 25న అన్ని సందేహాలను పరిహరిస్తూ వెలువరించింది. ఇప్పుడు భారత్ అభ్యంతరం చెప్పడంతో అంతగా భయపడాల్సిన అవసరం లేదని అంటోంది. సీమాంతర నదుల అభివృద్ధి పట్ల చైనా ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా ఉంటున్నట్లు, టిబెట్‌లో జలవిద్యుత్ అభివృద్ధిపై దశాబ్దాల పాటు అధ్యయనం చేసినట్లు, ప్రాజెక్టు భద్రతకు, పర్యావరణ, వాతావరణ పరిరక్షణకు సముచిత చర్యలు తీసుకున్నట్లు మావో నింగ్ చెబుతున్నా నమ్మశక్యంగా లేవు. భారత సరిహద్దుకు సమీపంగా టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై 137 బిలియన్ యుఎస్ డాలర్లు విలువ చేసే భూగ్రహంపై అతిపెద్ద మౌలిక వసతుల ప్రాజెక్టుగా పేర్కొంటున్న ప్రపంచంలోనే ప్రతిపాదిత అతిపెద్ద డ్యామ్ నదీ పరివాహక దేశాలు భారత్, బంగ్లాదేశ్‌లలో ఆందోళనలు కలిగిస్తోంది. డ్యామ్‌పై మొత్తం పెట్టుబడి ఒక ట్రిలియన్ యువాన్లు (137 బిలియన్ డాలర్లు) దాటిపోగలదు. ప్రపంచంలోనే అతిపెద్దదిగా పరిగణిస్తున్న చైనా సొంత త్రీ గార్జెస్ డ్యామ్ సహా ఈ గ్రహంపై ఏ ఇతర ఒక్క మౌలికవసతుల ప్రాజెక్టు ఖర్చును మరుగుజ్జును చేస్తుంది. హిమాలయ పర్వత ప్రాంతంలో ఒక భారీ లోయలో డ్యామ్‌ను నిర్మించడమన్నది పొరుగున ఉన్న మనపై జలయుద్ధ ట్యాంకును ఎక్కు పెట్టడమే. కైలాస శిఖరం నుంచి టిబెట్ మీదుగా భారత్, బంగ్లాదేశ్‌లకు పేర్ల మార్పుతో ప్రవహిస్తున్న నదిపై మెగా డ్యామ్‌ల నిర్మాణం గురించి పోటాపోటీగా వ్యవహరిస్తున్నా రెండు దేశాలు సీమాంతర నదులకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించేందుకు 2006లో నిపుణుల స్థాయి యంత్రాంగం ను ఏర్పాటు చేశాయి. దాని కింద వరద కాలాల్లో బ్రహ్మపుత్ర నది, స్లటెజ్ నదికి సంబంధించి జలప్రవాహ సమాచారాన్ని భారత్‌కు చైనా అందజేస్తున్నది. సరిహద్దు అంశానికి సంబంధించి భారత, చైనా ప్రత్యేక ప్రతినిధులు ఎన్ఎస్ఎ అజిత్ దోవల్, చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యి మధ్య డిసెంబర్ 18న బీజింగ్‌లో జరిగిన చర్చల్లో సీమాంతర నదుల డేటా పంచుకోవడమైంది. సీమాంతర దేశాలపై దూకుడుగా వ్యవహరించేందుకు తన డ్యామ్‌లను ఉపయోగించుకుంటున్న చరిత్ర చైనాది. ఏడాది పొడుగునా వర్షపాతంలో గణనీయమైన పెరుగుదల ఉన్నది. జూలై, సెప్టెంబర్ మధ్య గరిష్ఠంగా ఉంటుంది. బ్రహ్మపుత్ర నది రెండు అధిక నీటిమట్టం సీజన్‌లను చూస్తుంటుంది. ఈ క్రమంలో బ్రహ్మపుత్ర ద్వారా నీటిని ఒక్కసారిగా వదిలితే అది భారత్‌ను ముంచెత్తే ప్రమాదం ఉందన్న ఆందోళన వస్తోంది. దీంతో దీనిపై భారత్ గట్టిగానే వ్యతిరేకిస్తున్నా..అడ్డుకోవడమే మంచిది.

# విశ్వవేదికపై తెలంగాణ క్రీడారంగం

- స్పోర్ట్స్ వర్సిటీతో అభివృద్ధికి యత్నం
- ప్రపంచ దేశాల్లో నైపుణ్యాల పరిశీలన
- సింగపూర్ పర్యటనలో అధ్యయనం చేయనున్న రేవంత్



**హైదరాబాద్, జనవరి 7,వెలుతురు:** తెలంగాణ రాష్ట్రం క్రీడా రంగంలో కీలకమైన అడుగులు వేయబోతోంది. క్రీడా వర్సిటీ కోసం చేస్తున్న యత్నాలు ఫలిస్తే తెలంగాన క్రీడారంగంలో దూసుకుపోవడం ఖాయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తూ, దేశంలోని అత్యంత ఆధునిక స్థాయిలో లక్ష మంది కూర్చునే సామర్థ్యం కలిగిన భారీ స్టేడియాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ఫ్యూచర్‌సిటీలో లేదా మరో ప్రాంతంలో 100 ఎకరాల్లో ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఈ స్టేడియంలో అత్యాధునిక సాంకేతికతతో క్రికెట్, ఫుట్‌బాల్ వంటి వివిధ క్రీడలకు అనువైన మైదానాలను రూపొందిస్తారు. రాష్ట్రంలోని క్రీడాకారులకు ప్రపంచ స్థాయి శిక్షణ, మౌలిక సదుపాయాలు అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా తెలంగాణను క్రీడల కేంద్రంగా మార్చాలన్నది సీఎం రేవంత్ రెడ్డి దృష్టిగా ఉంది. దీనికి సంబంధించిన ప్లానింగ్ వంటి అంశాలపై అధ్యయనం చేస్తారు. 18న సింగపూర్ లో పర్యటించనున్న సీఎం, అక్కడి మల్టీ-యూజ్ స్పోర్ట్స్ ఫెసిలిటీస్, ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులు, క్రీడా మైదానాల నిర్వహణపై అవగాహన పెంపొందించుకుంటారు. సింగపూర్‌లో చిన్న దేశంగా ఉన్నప్పటికీ, ఒలింపిక్స్ మెడల్స్ సాధించడంలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను పరిశీలిస్తారు. ప్రస్తుతం గుజరాత్‌లోని మోతేరా స్టేడియం దేశంలోనే అతిపెద్దది, 1.32 లక్షల మంది సామర్థ్యంతో ఉంది. తెలంగాణలో నిర్మించబోయే ఈ కొత్త స్టేడియం గుజరాత్ స్థాయికి తగ్గదిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ మైదానం అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్లు, ఐపీఎల్ మ్యాచ్‌లకు కేంద్రంగా మారుతుందని అంచనా.క్రీడాభివృద్ధిపై మరింత అవగాహన పొందేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 15, 16 తేదీల్లో ఆస్ట్రేలియా పర్యటనకు సిద్ధమవుతున్నారు. అక్కడి క్రీడా మైదానాలు, శిక్షణా విధానాలు, ప్లానింగ్ వంటి అంశాలపై అధ్యయనం చేస్తారు. 18న సింగపూర్ లో పర్యటించనున్న సీఎం, అక్కడి మల్టీ-యూజ్ స్పోర్ట్స్ ఫెసిలిటీస్, ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులు, క్రీడా మైదానాల నిర్వహణపై అవగాహన పెంపొందించుకుంటారు. సింగపూర్‌లో చిన్న దేశంగా ఉన్నప్పటికీ, ఒలింపిక్స్ మెడల్స్ సాధించడంలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను పరిశీలిస్తారు. తెలంగాణలో ఇప్పటికే 760 ఎకరాల్లో స్పోర్ట్స్ హబ్‌ను ఏర్పాటు చేశారు. దీనికి తోడు ఇప్పుడు ఈ భారీ ప్రాజెక్ట్ రాష్ట్ర క్రీడారంగానికి దిశానిర్దేశర చేయనుంది. క్రీడలకు సంబంధించిన ప్రణాళికలు, క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలను ప్రభుత్వం ప్రోత్సహి స్తూ, సమగ్ర విధానం అమలులోకి తెచ్చే యోచనలో ఉంది. 20-24 తేదీల్లో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం పాల్గొంటారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులపై కూడా చర్చించనున్నా రు. తెలంగాణ క్రీడా రంగానికి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ అయిన ఈ స్టేడియం, రాష్ట్రాన్ని క్రీడా భవిష్యత్తు కేంద్రంగా మార్చేందుకు సహాయపడుతుదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# కొరకరాని కొయ్యగా బైడెన్ నిర్ణయాలు

- సహజవాయు డ్రిల్లింగ్‌పై ఆంక్షలపై అభ్యంతరం
- అధికారంలోకి రాగానే సమీక్షిస్తానన్న ట్రంప్



**వాషింగ్టన్, జనవరి 7,వెలుతురు:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అధ్యక్షుడిగా తన చివరి సమయంలో తీసుకున్న అధికారిక నిర్ణయాలు, చర్యలతో పరిపాలనను, అధికార బదిలీని కష్టతరం చేశారని కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. తాను అధికారం స్వీకరించడానికి ముందే ఎన్ని కష్టతరమైన మార్పులు సాధ్యమో అన్నీ చేస్తున్నారని మండిపడ్డారు. న్యాయవ్యవస్థలో ఇలా జరగడం మునుపెన్నడూ చూడలేదని పేర్కొన్నారు. ఖరీదైన, అర్థంలేని పరిపాలనా ఉత్తర్వులు ఇచ్చి గ్రీన్ న్యూ స్కామ్, ఇతర రకాలుగా డబ్బును వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఉత్తర్వుల విషయంలో అమెరికా ప్రజలు భయపడాల్సిన పనిలేదని, తాను అధికారం చేపట్టగానే వాటిని తొలగిస్తానన్నారు. తన పరిపాలనలో అమెరికాను మరింత శక్తివంతమైన దేశంగా నిలబెడతానన్నారు. ఇప్పటికే తాము రూపొందించిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ ద్వారా ప్రభుత్వ వ్యయాలను తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాగా అమెరికా తీర ప్రాంతంలో చమురు, సహజవాయువు కోసం చేసే డ్రిల్లింగ్‌ను బైడెన్ నిషేధించారు. కాలిఫోర్నియా, ఒరెగాన్, తూర్పుగల్ఫ్ ఆఫ్ మెక్సికో మొదలైన ప్రదేశాల్లో 625 మిలియన్ ఎకరాల తీర ప్రాంతంలో ఆయిల్, గ్యాస్ డ్రిల్లింగ్‌లు చేపట్టకుండా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. దేశీయ ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహిస్తామని వాగ్దానం చేసిన ట్రంప్ ప్రమాణస్వీకారం చేయడానికి కొద్ది రోజుల ముందు బైడెన్ ఈ చర్యలు తీసుకోవడం గమనార్హం. అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికను అమెరికా కాంగ్రెస్ సోమవారం లాంఛనంగా ధ్రువీకరించింది. గొప్ప ఎన్నికల్లో సాధించిన ఘన విజయాన్ని కాంగ్రెస్ ధ్రువీకరించడం చరిత్రలో పెద్ద పరిణామమని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్‌పై పోటీచేసి ఓడిపోయిన ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఆయన విజయాన్ని ధ్రువీకరించే లాంఛనప్రాయ క్రతువుకు అధ్యక్షత వహించారు. అధికార బదలాయింపు శాంతియుతంగా జరిగేలా చూడడం తన పవిత్ర కర్తవ్యమని ఆమె ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం ఎంతటి సున్నితమైనదో చూస్తున్నామని, అధికార మార్పిడి సాఫీగా పూర్తయ్యేందుకు అందరూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు.అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు వీలైనన్ని ఇబ్బందులు సృష్టించే పనిలోపడ్డారు ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్. తాజాగా ట్రంప్ లక్ష్యమైన గ్యాస్, చమురు డ్రిల్లింగ్ పనులు ముందుకువెళ్లకుండా ఆయన ఏకంగా 75 ఏళ్ల నాటి ఓ చట్టాన్ని తెర పైకి తీసుకొచ్చారు. అమెరికా సముద్ర జలాల్లో దాదాపు 62 కోట్ల ఎకరాల ప్రదేశాన్ని ఆయిల్, గ్యాస్ డ్రిల్లింగ్ నుంచి కాపాడేందుకు దీనిని వాడనున్నారు. ఈ విషయాన్ని సోమవారం శ్వేతసౌధం ప్రకటించింది. శిలాజ ఇంధన ఉత్పత్తిని పెంచాలన్న ట్రంప్ ప్లాన్ అమలును ఇది మరింత జఠిలం చేయనుంది. 1953 ఔటర్ కాంటినెంటల్ షెల్ఫ్ ల్యాండ్ యాక్ట్ ఇందుకోసం బైడెన్ వాడుతున్నారు. దీని ప్రకారం చమురు, గ్యాస్ డ్రిల్లింగ్ నుంచి ఔటర్ కాంటినెంటల్ షెల్ఫ్‌ను పూర్తిగా మినహాయించే అధికారం అధ్యక్షుడికి లభిస్తుంది. తూర్పు, పశ్చిమతీరాలు, తూర్పు గల్ఫ్ మెక్సికో, అలాస్కాలోని ఉత్తర బేరింగ్ సముద్రం వంటివి వీటి కిందకు వస్తాయి. అంతేకాదు.. అసలు ఈ చట్టం తర్వాత వచ్చే అధ్యక్షుడికి దానిని అడ్డుకొనే శక్తిని ఇవ్వదు. దీనిని ఆపాలంటే ట్రంప్ మళ్లీ కాంగ్రెస్ ఆమోదం పొందాల్సి ఉంటుంది. 'తాజాగా వారు అనుకొన్నచోట్ల డ్రిల్లింగ్ చేస్తే.. కోలుకోలేనంత నష్టం వాటిల్లుతుంది. వాస్తవానికి అమెరికా ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి అది అనవసరం. రిస్క్ చేయాల్సినంత విలువైందేమీ కాదు. ఇప్పటికే దేశంలోని పలు ప్రాంతాలను వాతావరణ మార్పులు ప్రభావితం చేస్తున్నాయి. మనం క్లీన్ ఎనర్జీ ఆర్థికవ్యవస్థ దిశగా అడుగులు వేస్తున్నాం. ఈ తీరాలను మన పిల్లలు, మనవళ్ల కోసం సంరక్షించి తీరాల్సిందే. కాలిఫోర్నియా నుంచి ఎ÷-లోరిడా వరకు రిపబ్లికన్లు, డెమోక్రట్ గవర్నర్లు, కాంగ్రెస్ సభ్యులు, తీరప్రాంత ప్రజలు ఏకతాటిపైకి వచ్చి చమురు, సహజవాయు డ్రిల్లింగ్ నుంచి తీరాలను రక్షించడానికి ఏకతాటి పైకి రావాలి' అని జోబైడెన్ పిలుపునిచ్చారు. దీనిపై ట్రంప్ కార్యవర్గంలోని ప్రెస్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించనున్న కరోలైన్ లెవిట్టీ స్పందిస్తూ.. దీనిని అమెరికా ప్రజలపై అవమానకర ప్రతీకార చర్యగా పేర్కొన్నారు. చమురు వెలికితీతలో బైడెన్ విఫలమయ్యారని అభివర్ణించారు.

# నెరవేరబోతున్న రైల్వేజోన్ కల



- నేడు ప్రధాని మోడీ శంకుస్థాపన

**విశాఖపట్టణం,జనవరి 7,వెలుతురు:** రైల్వే శాఖకు సంబంధించి రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోంది. ఏళ్లుగా ఊరిస్తున్న దక్షిణ కోస్తా రైల్వేజోన్ ఏర్పాటుకు కీలక ముందడుగు పడింది. విశాఖ కేంద్రంగా జోన్ కార్యాలయం నిర్మాణానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయనున్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన విశాఖ కేంద్రంగా వాల్తేర్ డివిజన్ తో కూడిన జోన్ ఏర్పాటు అనేది డిమాండ్. విభజన చట్టం 13వ షెడ్యూల్లో ఇచ్చిన హామీ మేరకు 2019 ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం దక్షిణకోస్తా రైల్వేజోన్ ప్రకటన చేసింది. ప్రస్తుతం ఉన్న గుంతకల్లు, గుంటూరు, విజయవాడ డివిజన్లతో కలిపి జోన్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించింది. వాల్తేర్ డివిజన్ ను రెండు భాగాలుగా విభజించి విజయవాడ డివిజన్‌లో విలీనం చేయాలని.. మిగిలిన భాగాన్ని తూర్పు కోస్తా రైల్వేజోన్ పరిధిలోని రాయగడ కేంద్రం కొత్త డివిజన్ ఏర్పాటుకు నిర్ణయించింది. ఈ పక్రియలో రాయగడ డివిజన్ రూపుదిద్దుకోగా వాల్తేర్ మనుగడ మీద క్లారిటీ లేదు. జోన్, డివిజన్ కొనసాగించడం ద్వారానే ఆశించిన ప్రయోజనాలు సాధ్యం అంటున్నాయి రైల్వే యూనియన్ లు. మొత్తంగా ఎట్టకేలకు రైల్వేజోన్ కల సాకారం అవుతుండగా.. ప్రధాని మోడీ చేతులు మీదుగా శంకుస్థాపన జరుగుతుండటం రాజకీయ వర్గాల ఆసక్తిని రెట్టింపు చేసింది. విశాఖలోని ముడసర్లోవ దగ్గర రైల్వేకు కేటాయించిన భూముల్లో జోనల్ హెడ్ క్వార్టర్ సముదాయం రూపుదిద్దుకోనుంది. ఇక్కడ రైల్వేశాఖకు 52 ఎకరాల స్థలం ఉండగా, సుమారు పదెకరాల్లో కొత్త భవనాలు వస్తాయి. 149 కోట్లతో 9 అంతస్తుల్లో భవనాలు నిర్మాణం కోసం టెండర్ల పక్రియను ప్రారంభించింది రైల్వేశాఖ. వాస్తవానికి దక్షిణ కోస్తా జోన్ పక్రియ వైసీపీ ప్రభుత్వ హయంలోనే ప్రారంభమైనప్పటికీ భూ కేటాయింపుల్లో జాప్యం జరిగిందని రైల్వే వర్గాలు చెబుతున్నాయి. ముడసర్లోవలో ప్రతిపాదించిన భూములు రిజర్వాయర్ క్యాచ్ మెంట్ ఏరియాకు దగ్గరగా వుండటం, సాగు చేసుకుంటున్న రైతుల నుంచి అభ్యతరాలు రావడం కారణం. కూటమి ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత జోన్ భూములపై వున్న అడ్డంకులను తొలగించేందుకు చర్యలు చేపట్టింది. చినగదిలి మండలం ముడసర్లోవలో 52.22 ఎకరాలు కేటాయించింది. గత ఆగస్టులో ఆ భూమిని రైల్వేకు అప్పగిస్తూ ప్రొసీడింగ్స్ ఇచ్చింది. మ్యుటేషన్ ద్వారా రైల్వేశాఖకు భూమి ఇచ్చినట్లు రెవెన్యూ రికార్డుల్లోనూ నమోదైంది. ఉత్తరాంధ్ర అభివృద్ధికి రైల్వేజోన్ మైల్ స్టోన్ అవుతుందని ప్రభుత్వం చెబుతోంది.. రైల్వే జోన్ కోసం భూముల కేటాయింపులో జాప్యం కారణం అవ్వడం పై అధికార, విపక్షాల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. గత ఏడాది జనవరిలోనే తమ ప్రభుత్వం క్లియరెన్స్ ఇచ్చిందని.. అదే భూముల్లో జోనల్ కార్యాలయం నిర్మాణం చేస్తూ విమర్శలు చేయడం కరెక్ట్ కాదంటోంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. ఈ వ్యవహారం పక్కన పెడితే.. తూర్పు కోస్తా రైల్వే జోన్ లో వాల్తేర్ డివిజన్ ప్రస్థానంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# శ్రీ మరిగమ్మ మోతిమాతా జాతర ఘనంగా నిర్వహించాలి

- ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు





**జహీరాబాద్ వెలుతురు జనవరి 07:**
సంగారెడ్డి జిల్లా మొగడం పల్లి మండలం ఉప్పర్పల్లి తండాలో ఈ నెల 12, 13 రెండు రోజులు జరిగే శ్రీ మరిగమ్మ మోతిమాతా జాతర మహోత్సవాల కొరకు జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు అన్ని శాఖల అధికారులతో కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగే భక్తుల సౌకర్యార్థం ఈ సంవత్సరం కూడా ఆలయం వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, జాతర ఘనంగా జరుగుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు కేషు సింగ్ రాథోడ్,గౌరవ అధ్యక్షులు కిషన్ పవార్ తదితరులు పాల్గొన్నారు.

# విపంచి ఫౌండేషన్ వారి చేయూత



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 7**
విపంచి ఫౌండేషన్ వారు ఈరోజు ప్రాథమిక పాఠశాల ఎల్లంకిలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురుకుల మెటీరియల్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ .కే. శేఖర్ రావడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు ఫౌండేషన్లు నిర్వహించడం ద్వారా, ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడంతో పాటుగా పేద విద్యార్థులకు సహాయం ,సహకారం అందించినవారు. అవుతారని తెలియజేశారు.విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచడానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల ప్రగతికి తమ వంతు సహాయ సహకారం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విపంచి ఫౌండేషన్ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి , లక్ష్మణాచారి , నకిరేకంటి సతీష్ , అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు సోమిరెడ్డి , బిక్షమయ్య ,సువర్ణ , వెంకటయ్య , మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ,బీజేపీ మాజీ ఎంపీ రమేష్ బిధురీ వ్యాఖ్యలు సిగ్గుచేటు

## - రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు గాదె శోభారాణి

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 7**



వయానాడ్ ఎంపీ ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి మాజీ ఎంపీ రమేష్ భిధురిని వెంటనే బిజెపి నుంచి సస్పెండ్ చేయాలని రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ ఎంపీ ప్రీయాంక గాంధీపై బీజేపీ మాజీ ఎంపీ రమేష్ భిధురి చేసిన అనుచిత వ్యాఖ్యలు చాలా సిగ్గుచేటుగా ఉన్నాయన్నారు. బిజెపి నాయకులకు మహిళల పట్ల ఎలాంటి గౌరవం ఉందో ఆయన వ్యాఖ్యలతోనే అర్ధం చేసుకోవచ్చున్నారు. నాడు ఇందిరాగాంధి ,రాజీవ్ గాంధీ ,హయంలో గాని నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో గాని నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ మహిళలకు బ్రహ్మరథం పడుతూ రాజకీయంగా,ఆర్థికంగా మహిళలకు సముచిత స్థానం కల్పిస్తుంటే, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం మహిళలను కించపరుస్తూ మహిళలను స్వేచ్ఛగా నిర్భయంగా తిరిగే పరిస్థితి లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు.బిజెపి అధిష్టానానికి మహిళల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న రమేష్ భీధురిని వెంటనే సస్పెండ్ చేసి,యావత్ మహిళలోకానికి క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

# తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం శంకర్ పల్లి మండల శాఖ క్యాలెండర్2025 ఎంఎల్సీ ఎవిఎన్ రెడ్డిచే ఆవిష్కరణ



**శంకర్ పల్లి వెలుతురు జనవరి 6**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం శంకర్పల్లి మండల క్యాలెండర్ 2025 ఆవిష్కరణ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి చే ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న 4డిఎ లను వెంటనే విడుదల చేయాలి మరియు ఉద్యోగులకు మంచి పిఆర్సి 45% కి తగ్గకుండా అమలు చేయాలి అని చెప్పడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే సీపీఎస్ రద్దు చేసి ఓపిఎస్ ని అమలు చేయాలి, హెల్త్ కార్డ్స్ అన్ని ఆసుపత్రుల్లో పరిమితిలేని చికిత్సని అందించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం చేతుల్లో ఉంది దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి ఈ ప్రభుత్వం. అలాగే ప్రాథమిక ,ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసే ప్రతి ఉపాధ్యాయునికి ఎమ్మెల్సీ ఓటు హక్కు ఇవ్వాలని ఎమ్మెల్సీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాశీరావు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సొంటి కొమ్ము జంగయ్య, కవ్వ గూడెం శ్రీను, వెంకటేష్, రాజేందర్ రెడ్డి హరి శంకర్, లక్ష్మారెడ్డి, మాలీస్ శ్రీనివాస్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలు

## రౌడీల్లాగా వ్యవహరిస్తూ.. రాళ్లతో, కర్రలతో చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను



**చేవెళ్ళ మండలం బిజెపి ఉపాధ్యక్షులు గౌండ్ల కృష్ణ గౌడ్**

చేవెళ్ళ వెలుతురు జనవరి 7 తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం పైన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలు, రౌడీల్లాగా వ్యవహరిస్తూ.. రాళ్లతో, కర్రలతో చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇది పిరికిపిందల చర్య. ఇలాంటి దుర్మార్గమైన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ పార్టీ తన తీరును మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని చేవెళ్ళ మండలం బిజెపి ఉపాధ్యక్షులు గౌండ్ల కృష్ణ గౌడ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు రాష్ట్ర బీజేపీ ఆఫీస్ గేటు వద్ద దాడికి పాల్పడటం దుర్మార్గం. బీజేపీ కార్యాలయం ముందు వరకు చేరుకుని రాళ్లు, కర్రలతో కాంగ్రెస్ గూండాలు పోలీసుల సమక్షంలో, పోలీసులతో కలిసి వచ్చి ఆఫీస్ పైన, బీజేపీ కార్యకర్తలపైన దాడులు చేస్తుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారు. ప్రజాస్వామ్యంలో హింసా రాజకీయాలకు, భౌతిక దాడులకు తావు లేదు. ఇలాంటి రాజకీయాలకు మేం పూర్తి వ్యతిరేకం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇలాంటి కక్షపూరిత, ద్వేషపూరిత రాజకీయాలు రాష్ట్రంలో పెరిగిపోయాయి. గతంలో సొంతపార్టీకి చెందిన ముఖ్యమంత్రులను గద్దెదించేందుకు మతకల్లోలాలు సృష్టించిన దుర్మార్గమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీ సొంతం. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అసమర్థ పాలనతో ప్రజల్లో ఆదరణ కోల్పోతున్న తరుణంలో అసహనంతో ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతోంది. ఇలాంటి దాడులను ఆపకపోతే.. ఆ తర్వాత తలెత్తే పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీని హెచ్చరిస్తున్నాను. పోలీసుల సమక్షంలో బీజేపీ కార్యాలయంపై దాడిచేసి.. మా కార్యకర్తలను గాయపరిచే విషయం ముఖ్యమంత్రికి తెలియకుండా జరగదు. ఖబడ్దార్, అసహనం కోల్పోయి మీరు చేస్తున్న చర్యలకు వ్యతిరేకంగా బీజేపీ కార్యకర్తలు తిరగబడితే.. దేశంలో కాంగ్రెస్ కు ఉన్న కొద్దిపాటి నాయకులు తిరుగలేని పరిస్థితులు ఏర్పడుతాయి. రాష్ట్రంలో ఈ రకమైన దాడులతో భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాను. మా సహనాన్ని అసమర్థతగా భావించొద్దు. మేం హింసా రాజకీయాలను ప్రోత్సహించం. అలాగని మాపై దాడులు చేస్తే సహించం. ఎవరి వ్యాఖ్యలైనా మీకు నచ్చకపోతే.. నిరసన తెలియజేయండి అంతే కాని.. కార్యాలయంపై భౌతికంగా దాడి చేయడం, రాళ్లు, కర్రలతో దాడికి దిగడం సరికాదు. తన వ్యాఖ్యలకు ఢిల్లీకి చెందిన మాజీ ఎంపీ రమేశ్ భిదూరీ గారు క్షమాపణలు చెప్పిన తర్వాత కూడా.. అసహనంతో దాడులు చేయడం సరైనదేనా.. గతంలోనూ ప్రధానమంత్రి గారికి పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేక గాంధీ-నెహ్రూ కుటుంబసభ్యులు.. తీవ్ర అసహనంతో.. తక్కువ కులంవాడు, చాయ్ అమ్ముకునే వ్యక్తి ఎలా ప్రధాని అవుతారు, మౌత్ కా సౌదాగర్, హిట్లర్ వంటి ఎన్నో అవాక్కులు, చెవాక్కులు పేలారు. దీన్ని ఖండిస్తూ బీజేపీ ఎక్కడైనా దాడులు చేసిందా? ఈ వ్యాఖ్యలకు ఒక్కసారి కూడా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒక్కసారైనా క్షమాపణలు చెప్పారా? అలాంటి సంస్కారం కాంగ్రెస్ పార్టీకి లేదు. మేం దీనికి ప్రతిగా సమాధానం చెబితే.. ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు దేశంలో రోడ్లపై తిరగలేడు. కానీ ఇది మా సంస్కృతి కాదు. మీ సంస్కృతిని మార్చుకోండి.

# ఇక్ఫాయ్ టెక్ ఆధ్వర్యంలో క్లైమేట్ ఛేంజ్ అవగాహన వర్క్‌షాప్

**శంకర్ పల్లి వెలుతురు జనవరి 7**
2005 జనవరి 7న, ఇక్ఫాయ్ టెక్ మరియు అధికారిక పర్యావరణ క్లబ్ అయిన పరితంత్ర కలిసి "క్లైమేట్ ఛేంజ్ మరియు అవగాహన" అనే శీర్షికన ఐబిఎస్ ఆడిటోరియంలో వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా అత్యవసర సమస్యగా ఉన్న వాతావరణ మార్పులపై అవగాహన పెంచడానికి మరియు చర్యలకు ప్రేరణ కల్పించడానికి లక్ష్యంగా చేసుకుంది. వర్క్‌షాప్‌ను ఆరంభం చేసినప్పుడు, గౌరవనీయ అతిథులను పచ్చదనంగా పాదపాలు అందజేసి సత్కరించారు. ఐఎఫ్ఎచ్ఇ వైస్-చాన్సలర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, పర్యావరణ అవగాహన పెంపొందించడంలో విద్యాసంస్థల పాత్రను హైలైట్ చేశారు. ఇక్ఫాయ్ టెక్ డైరెక్టర్ యూనివర్శిటీ స్థిరత్వం పట్ల నిబద్ధతను మరియు భవిష్యత్ తరాలను సాధికారత కల్పించే దృష్టిని వివరించారు. కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మకమైన స్పీకర్లు చేర్చుకున్న వివిధ





సమావేశాలు జరిగాయి.
హ్యూమన్ క్లైమేట్ ఇంటరాక్షన్ ఇనిషియేటివ్ డైరెక్టర్ శ్రీ రితురాజ్ ఫుకాన్ క్లైమేట్ ఛేంజ్, దాని ప్రపంచ, జాతీయ ప్రభావాలు, మరియు పారిస్ అగ్రిమెంట్ వంటి అంతర్జాతీయ ఒప్పందాలకు అనుగుణంగా డికార్బనైజేషన్ చర్యల అవసరాన్ని వివరించారు.
దక్షిణాసియాలోని నీటి సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ, ఎస్ఎమ్ఎటి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు మరియు చీఫ్ ఎడిటర్ ఐఎంఒ శ్రీ కరుణాకర్ రెడ్డి నీటి కొరత సామాజిక-ఆర్థిక ప్రభావాలను వివరించారు. 1,000 రోజుల పాటు మొక్కను పెంచడం పట్ల ఆయన తపన వ్యక్తిగత బాధ్యతకు ప్రేరణగా నిలిచింది.
హ్యూమన్ క్లైమేట్ ఇంటరాక్షన్ ఇనిషియేటివ్ చైర్మన్ డాక్టర్ సౌమిత్ర దాస్ క్లైమేట్ ఛేంజ్‌ను అర్థం చేసుకోవడం మరియు వినూత్న పద్ధతులను చర్చిస్తూ సాంకేతిక అభివృద్ధి మరియు సహకారం అవసరాన్ని గమనించారు.
ఇంతేకాక, వర్క్‌షాప్‌లో పాల్గొన్న వారు గుంపుల చర్చల ద్వారా వాస్తవ ప్రపంచ వాతావరణ సవాళ్లకు ఆచరణాత్మక పరిష్కారాలను ఆలోచించారు. ప్లీనరీ సెషన్‌లో ఆలోచనల మార్పిడి సహకారం మరియు సృజనాత్మకతను ప్రోత్సహించి, పర్యావరణ సమస్యల పరిష్కారానికి సామూహిక ప్రయత్నాల శక్తిని ప్రదర్శించింది.
ఈ కార్యక్రమం చివరగా శ్రీ కరుణాకర్ రెడ్డి ప్రేరణాత్మక ఉపన్యాసంతో ముగిసింది. వర్క్‌షాప్ నుంచి నేర్చుకున్న విషయాలను వ్యక్తిగత మరియు వృత్తి జీవితాల్లో అనుసరించాలని ఆయన సూచించారు.
ఇక్ఫాయ్ టెక్ మరియు పరితంత్ర సంయుక్తంగా నిర్వహించిన ఈ వర్క్‌షాప్ స్థిరత్వానికి అవసరమైన ఆవిష్కరణ, సహకారం, బాధ్యత గురించి హైలైట్ చేస్తూ వాతావరణ మార్పులపై అవగాహన పెంపొందించడంలో విజయవంతమైంది.

# హోరా హోరిగా కొనసాగుతున్న ఖేజర్ యాప్పై గోల్డ్ కప్ క్రికెట్ పోటీలు..

- సేవాలాల్ సీసీ జట్టును ఓడించి సెమీ ఫైనల్ కు చేరిన బళ్లారి సీసీ జట్టు..
- ఏఆర్ఏం స్పోర్ట్స్ అచ్చంపేట జట్టును ఓడించి క్వార్టర్ ఫైనల్ కు చేరిన నేషనల్ కలిమ్ ఎలెవన్ జైనూర్ జట్టు..
- ముఖ్య అతిధులుగా హాజరైన స్థానిక కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుభాష్ రాథోడ్, దేశెట్టి పాటిల్ లు...





**జహీరాబాద్ వెలుతురు జనవరి 07:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో మంగళవారం నాడు ఖిజర్ యప్పై గోల్డ్ కప్ క్రికెట్ పోటీల్లో భాగంగా రెండు లీగ్ మ్యాచులు జరిగాయి. మొదటి మ్యాచ్ కు ముఖ్య అతిధులు డాక్టర్ సీతారామరాజు, డాక్టర్ సునీల్ కుమార్ లు హాజరయ్యారు. అదేవిధంగా రెండవ మ్యాచ్ కు స్థానిక కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుభాష్ రాథోడ్, దేశెట్టి పాటిల్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతచక్కటి టోర్ని నిర్వహించి కులమతాలకు అతీతంగా క్రీడలు నిర్వహించి స్థానిక యువతను దేశం నలుములల నుంచి క్రీడాకారులను పరిచయం చేసి స్థానిక యువకులను క్రికెట్ పై మక్కువ పెరిగే విదంగా ఖిజర్ యప్పై చొరవ చూపడం అభినందనీయం అని అన్నారు. మూడవ రోజు జరిగిన ప్రథమ పోటీలో జై సేవాలాల్ ఎలెవన్ మరియు మ్యాక్ బళ్లారి సీసీ జట్ల మధ్య జరిగిన పోటీల్లో టాస్ గెలిచి మ్యాక్ బళ్లారి సీసీ బ్యాటింగ్ ఎంచుకోని నిర్ణిత 20 ఓవర్లలో 222 పరుగులు చేయగా 223 పరుగుల లక్ష్యంతో బరిలోకి సేవాలాల్ సీసీ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 194 పరుగులు చేయడంతో బళ్లారి సీసీ విజయం సాధించి సేమి ఫైనల్లో ప్రవేశించింది. క్రాంతి 55 పరుగులు చేసి 2 వికెట్లు సాధించడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ముఖ్య అతిధులు డాక్టర్ సీతారామరాజు, డాక్టర్ సునీల్ కుమార్ ల చేతుల మీదుగా వెయ్యి రూపాయల నగదు, ట్రాఫీతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ఇచ్చారు. అదేవిధంగా ఈ రోజు జరిగిన రెండవ పోటీలో నేషనల్ కలిమ్ ఎలెవన్ జైనూర్ మరియు ఏఆర్ఏం స్పోర్ట్స్ అచ్చంపేట జట్ల మధ్య జరిగిన పోరులో కలిమ్ జైనూర్ సీసీ టాస్ గెలిచి బ్యాటింగ్ చేస్తూ నిర్ణిత 18 ఓవర్లలో అలౌట్ అయ్యి 197 పరుగులు చేయడంతో 198 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన అచ్చంపేట 19.3 ఓవర్లలో 149 పరుగులకు అలౌట్ అవ్వడంతో 48 పరుగుల తేడాతో అచ్చంపేట సీసీపై విజయం సాధించి క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించింది. ముఖ్య అతిధులు స్థానిక కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుభాష్ రాథోడ్, దేశెట్టి పాటిల్ ల చేతుల మీదుగా వెయ్యి రూపాయల నగదు, ట్రాఫీతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ చైర్మన్ రాములు నేత, అదం యప్పై, అబుద్ యప్పై, తహ యప్పై, నిర్వాహక కమిటీ అధ్యక్షుడు సంతోష్ గుప్త, తులసీదాస్ గుప్త, వ్యాఖ్యాతలు అబ్దుల్లా సిద్దిఖీ, మొహమ్మద్ ఫెరోజ్, మీడియా ఇంచార్జ్ సయ్యద్ మహేబూబ్ అలీ, మెయిన్, రాకేష్ పబ్బతి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గుండాగిరి చేస్తోంది..

- బిజెపి స్టేట్ ఆఫీస్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము..
- జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి...



**కరీంనగర్ వెలుతురు జనవరి 07:**
రాష్ట్రంలో కాంగ్రెస్ గుండాగిరి మొదలుపెట్టిందని, బిజెపి స్టేట్ ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడాన్ని జిల్లా పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును కాంగ్రెస్ విస్మరించిందని , కేవలం రౌడీయిజాన్ని నమ్ముకొని దాడులు చేస్తుందన్నారు. ఆ దిశలోనే బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు రాళ్లు , కోడిగుడ్లతో దాడులు చేశారని , ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదన్నారు. ప్రజాస్వామ్యవా దులు అందరూ ఇలాంటి దాడులను ఖండించాలన్నారు. దాడులు చేసిన కాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్టు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి, పి సిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ లు బిజెపి కార్యాలయం పై జరిగిన దాడికి సమాధానం చెప్పాలన్నారు.

# సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు కొత్త మెనూ అమలు చేయాలి.

## - జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు జనవరి 07:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కొత్త మెనూని సంక్షేమ వసతి గృహాలలో అమలు చేయాలనీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు. అధికారులు అలసత్వం వహిస్తున్నారని తక్షణమే కొత్త మెనూ అమలుపరిచే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాలలో ఇరుకు గదుల్లో నివసిస్తున్న విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. వారికి అనారోగ్య సమస్యలు కూడా వస్తున్నాయి. కావున విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వసతి గృహాలకు గురుకుల పాఠశాలలకు, కళాశాలలకు సొంతభవనాలని నిర్మించాలని పెండింగ్లో ఉన్న మెస్ బకాయిలను కూడా తక్షణమే విడుదల చేయాలనీ లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికీ విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జనవరి 07:**
తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్యాద గోపాల్, జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటస్వామి, జిల్లా సహాయ కార్యదర్శిలు అల్వాల బాబు, రాపర్తి ప్రభాకర్ పి భాస్కరరావు, పారిపెల్లి రాజు, హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ గారి ఆఫీస్ కి వచ్చి వారి చేతుల మీదగా 2025వ సంవత్సరము కాలమానాన్ని ఆవిష్కరింప చేశారు ఈ సందర్భంగా మహాలక్ష్మి రామన్ గౌడ్ సంఘ పెద్దలను ఉద్దేశించి మాట్లాడుతూ హిమాయత్ నగర్ డివిజన్ నందు ఉన్న రజక కులాల అందరిని కూడా ఒకసారి సమావేశపరిచి హిమాయత్ నగర్ డివిజన్లో వారి సభ్యులకు కావలసిన సదుపాయాల గురించి చర్చించుదామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కిరణ్ గౌడ్, సందీప్, అనుష, జగదీష్, శేఖర్.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు...



**జహీరాబాద్ వెలుతురు జనవరి 07:**
సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తుందని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ పట్టణానికి, మొగడం పల్లి మండలానికి, ఝరాసంగం మండలానికి చెందిన సుమారు 17 మంది లబ్ధిదారులకుగాను సీఎం సహాయ నిధి నుండి విడుదల అయిన 6 లక్షల 18 వేల 5 వందల రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.

**చెక్కులు అందుకొన్న లబ్దిదారుల పూర్తి వివరాలు మండలాల వారీగా :**

1.జహీరాబాద్ పట్టణం బాగారెడ్డిపల్లి కి చెందిన మల్లేశంకి రూ.16,500లు, 2.జహీరాబాద్ కు చెందిన తబితకి రూ.48,000లు, 3.రంజోల్ కు చెందిన శ్రీనివాస్ కి రూ.29,500లు 4. బాబుకి రూ.60,000లు, 5. ముసానగర్ కి చెందిన సుబియ ఫర్యాల్ ఖాన్ కి రూ.60,000లు,6.రచన్న పేట్ కి చెందిన రాధిక కి రూ.36,000లు, 7. సుశీలమ్మకి రూ.26,000లు, 8.ఝరాసంగం మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన ముజ్జమిల్ కి రూ.43,500లు, 9. పొట్పల్లి గ్రామానికి చెందిన సత్యమ్మకి రూ.16,000లు, 10. కక్కేరావాడ గ్రామానికి చెందిన నాగమ్మకి రూ.21,000లు, 11.చిలేమమిడి గ్రామానికి చెందిన హారిక కి రూ.33,000లు, 12. చిలేమమిడి గ్రామానికి చెందిన నరేష్ కి రూ.45,000లు, 13. గినియార్పల్లి గ్రామానికి చెందిన హన్మంతు కి రూ.33,000లు, 14.పొట్పల్లి గ్రామానికి చెందిన మల్లేశ్ కి రూ.29,000లు, 15. మొగడం పల్లి మండలం విట్టునాయక్ తండా కు చెందిన చందుకి రూ.46,500లు, 16. రూప్ సింగ్ కి రూ.33,000లు, 17. మోగుడంపల్లి కి చెందిన పాషా మియా కి రూ.43,500 లు యున్నారు. చెక్కులు అందుకొన్న లబ్దిదారులు ఎమ్మెల్యే మాణిక్ రావుకు, ఆయా మండల అధ్యక్షులకు, బిఆర్ఎస్ నాయకులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, సత్యం , మూర్తుజా, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, ప్రభు, నరేష్ రెడ్డి, అశోక్ రెడ్డి, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ సర్పంచ్ లు నర్సింలు , జగదీష్, గోపాల కృష్ణ , సిద్దన్న పటేల్, నాయకులు బాబు మియ, రాములు, హేమాద్ పటేల్, మొగడం పల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను అమలు చేయాలని ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతి



**సంస్థాన్ నారాయణపూరం మండలం వెలుతురు జనవరి 07:**
భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో ఓబీసీ మోర్చా మండల కమిటీ అధ్యక్షుడు సుర్వి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో కర్ణాటక ముఖ్య మంత్రి సిద్ధరామయ్య తో బీసీ డిక్లరేషన్ పేరుతో బలహీనవర్గాల కు హామీలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచి ఎన్నికల కు వెళ్ళాలి అని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన డిక్లరేషన్ లోని ప్రభుత్వ సివిల్ కన్ స్ట్రాషన్ , మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42% రిజర్వేషన్. బీసీ సబ్ ప్లాన్ కు అత్యధిక నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హోదాతో మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామన్నారు. బీసీ సంక్షేమానికి ఒక సంవత్స రానికి 20వేల కోట్ల చొప్పున 5 ఏళ్ల లో లక్ష కోట్లు కేటాయింపులు చేస్తామన్నారు. ఎంబీసీల అభివృద్ధి కోసం ఎంబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామన్నారు. బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్ ల ఏర్పాటు, బీసీ యువతకు చిరు వ్యాపారాల నిర్వహణ కోసం బ్యాంక్ రుణాలు, ఉన్నత విద్య కోసం 10 లక్షలు వరకు పూచిక త్తులేని వడ్డీ లేని రుణాలు ఇస్తాం అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ బీసీ ఐక్య భవనాలు ఆ భవనాలలో క్యాంటీన్లతో కూడిన లైబ్రరీలు, స్టడీ సర్కిల్ ను ఏర్పాటు. ప్రతి మండలంలో నవోదయ విద్యాలయాలతో సమానంగా బీసీలకు కొత్త గురుకులాలు ప్రతి జిల్లాలో ఒక కొత్త డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారు. బీసీ కుటుంబాల యువతకు ర్యాంకు లతో సంబంధం లేకుండా ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తాం అన్నారు. తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసి ఆక్వాకల్చర్ ను ప్రోత్సహించడం క్యాప్టివ్ సీడ్ నర్సరీలు మార్కెటింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈత చెట్ల పెంపకానికి ప్రతి గ్రామానికి ఐదు ఎకరాల భూమిని కేటాయింపు. ఈత మొక్కలు బిందు సేద్యం కాంపౌం డ్ల నిర్మాణం పై 90% సబ్సిడీ ఇవ్వడం. మద్యం షాపుల లైసెన్సుల్లో గౌడలకు 25% కు రిజర్వేషన్ను పెంచడం. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జనగామ జిల్లాగా ఏర్పాటు చేస్తాం. తెలంగాణ మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి పారిశ్రామిక ప్రోత్సాహం అందిస్తామన్నారు. జగిత్యాల నారాయణపేట భువనగిరిలో పవర్లూమ్ క్లస్టర్లను ఏర్పాటు. పద్మశాలీలకు పవర్లూమ్స్ పరికరాలపై 90% సబ్సిడీ. మంగలి, స్వర్ణకారులు, కుమ్మరి, వడ్రంగులు,కుమ్మరులకు 90% సబ్సిడీతో కూడిన టూల్ కిట్స్ ఇవ్వడం. రాష్ట్రవ్యాప్తంగా దోబీ గడ్ల ఆధునీకరణ కోసం ప్రతి జిల్లాకు 10 కోట్లు కేటాయింపు చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో సుర్వి రాజు గౌడ్ దాసోజు వెంకటా చారి వంగరి రఘు ,ఉప్మాగుల గిరిబాబు, కట్కూరి వెంకటేష్, బూస శీను ,గంజి సునీల్ ,సుర్వి లింగస్వామి, సంగిశెట్టి లక్ష్మీనారాయ ణ, పర్సనబోయిన బుగ్గ రాములు, బద్దం యాదయ్య , నర్రి నరసింహ, కాట్కూరి శ్రీకాంత్ , గూడూరు మంజునాథరెడ్డి, చెరుకుపల్లి రాజా రమేష్, బింగి నర్సింగరావు, కోగురు శ్రవణ్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- నకిరేకంటి లింగస్వామి గౌడ్



**చండూర్ వెలుతురు జనవరి 07:** తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయం, నాంపల్లి వద్ద కాంగ్రెస్ గూండాలు బీజేపీ కార్యకర్తలపై దాడికి పాల్పడడం తీవ్రంగా ఆగ్రహానికి గురిచేస్తోంది. ప్రజాస్వామ్యంలో ఇలాంటి రౌడీయిజానికి తావులేదు. బీజేపీ కార్యకర్తల రక్తపు ప్రతి బొట్టుకూ జవాబుదారీగా కాంగ్రెస్ పార్టీ నిలవాల్సి ఉంటుంది. మా కార్యకర్తలపై దాడి చేసి భయపెట్టాలని చూసే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ అనైతికత, బలహీనతలకు నిదర్శనం. మా కార్యాలయం కేవలం ఒక భవనం కాదు, అది లక్షలాది కార్యకర్తల కృషి, త్యాగాలకు ప్రతీక. ఈ దాడి ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నది. మేము అధికారులను వెంటనే చర్యలు తీసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి, రౌడీయిజాన్ని అంతమొందించటానికి బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుంది.

# జైనథ్ మండలంలో మల్టీపర్పస్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ



**జైనథ్ మండలం వెలుతురు జనవరి 07:** జైనథ్ మండలంలోని మాంగూర్ల , దత్తగూడ లో పీఎం జన్మన్ స్కీం కింద రూ. కోటి 20 లక్షలతో మల్టీపర్పస్ సెంటర్ నిర్మాణానికి ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ జి. నగేష్ తో కలిసి మంగళవారం భూమి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక దృష్టితోనే నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోతురాజు రమేష్ వసంత్ రాజు మీరాబాయి రేణుక భాయ్ తదితరులు ఉన్నారుద.

# కోమటి గూడెం ను నూతన గ్రామ పంచాయతీ గా ఏర్పాటు చేయాలి

- యూత్ కాంగ్రెస్ నేత పోలగాని వెంకటేష్ గౌడ్



**వెలుతురు, నల్గొండ, జనవరి 7:** నల్గొండ జిల్లాత్రిపురారం మండలం, కోమటిగూడెం ను గ్రామ పంచాయతీ గా ఏర్పాటు చేయాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నేత పోలగాని వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన పలు నాయకులతో కలిసి ప్రజా ప్రతినిధులకు, అధికారులకు వినతి పత్రాలు అందించినట్లు గా వెంకటేష్ గౌడ్ తెలిపారు , అయితే కంపాసాగర్ నుండి 4 కి.మీ.లకు పైగా దూరంగా కోమటి గూడెం ఉండడం వలన గ్రామానికి ఓటు వినియోగించుకోవడానికి, రేషన్, పించన్ కోసం 4 కి.మీ. పైబడి దూరం నడవాల్సి వస్తుందని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నేత పొలగాని వెంకటేష్ గౌడ్ తెలిపారు, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి ఫలాలు హరితహారం, నర్సరీ, పల్లె ప్రకృతివనం, స్మశానవాటిక, మిషన్ భగీరథ వాటర్, విద్యుత్ దీపాలు, మురికి కాల్వలు, సి.సి. రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు గానీ, బి.సి. లోన్లు, ఎస్సీ లోను లాంటి ఎలాంటి అభివృద్ధి ఫలాలు అందడం లేదని వెంకటేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు,కోమటి గూడెం గ్రామ అభివృద్ధికి నోచుకోవడం లేదు. కోమటిగూడెం గ్రామానికి చెందిన వారు నేటికీ సర్పంచ్ పదవి ఇప్పటి వరకు నోచుకోలేదని వెంకటేష్ గౌడ్ తెలిపారు,కోమటి గూడెం గ్రామములో 200 ఇండ్లు, 300 మంది ఓటర్లతో సుమారు 500లకు పైగా జనాభా కలిగి ఉన్నారు. అయితే కోమటి గూడెం గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు గురించి మాజీ సీఎల్పీ నేత మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డి , నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి , నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ లకు వినతి పత్రం అందించి కోమటిగూడెం గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరినట్లుగా వెంకటేశ్ గౌడ్ తెలిపారు,

# పోలీసుల అదుపులో ఎంపీ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డి


**పులివెందుల,జనవరి7( వెలుతురు):** కడప ఎంపీ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డిని పులివెందులలోని ఆయన నివాసంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైకోర్టు ముందస్తు బెయిల్ తిరస్కరించడంతో పులివెందులలోని అతని ఇంటికి వెళ్లిన పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వైకాపా సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్‌రెడ్డితో అసభ్యకర పోస్టులు పెట్టించారని రాఘవరెడ్డిపై అభియోగాలు ఉన్నాయి. నవంబరు 8న నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసులో రాఘవరెడ్డి 20వ నిందితుడిగా ఉన్నారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్ వ్యవహరిస్తున్నారు. రాఘవరెడ్డిని పోలీసులు అరెస్టు చేస్తారనే ప్రచారంతో వైకాపా కార్యకర్తలు భారీగా పులివెందుల పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.

# హమాలి కార్మికుల పెంచిన కూలి రేట్ల జీవో ను వెంటనే విడుదల చేయాలి

- బీహార్ కూలీలతో కవ్వింపు చర్యలు చేపడితే తిరుగుబాటు తప్పదు
- బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్



**కరీంనగర్ వెలుతురు జనవరి 07:** గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం సివిల్ సప్లై హమాలి కార్మికులకు పెంచిన కూలీరేట్లు పెంచుతూ తెచ్చిన జీవోను వెంటనే విడుదల చేయాలని, బీహార్ కూలీలతో కవ్వింపు చర్యలకు పాల్పడితే తిరుగుబాటు తప్పదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హేచ్చరించారు. మంగళవారం రోజున రోజున పద్మ నగర్ లో AITUC ఆధ్వర్యంలో సివిల్ సప్లయీస్ హమాలిల 7 వ రోజు నిరవధిక




సమ్మెను సృజన్ కుమార్ కార్మికులకు దండలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ కూలీ రేట్లు పెంచుటకు అంగీకరించి జి.ఓ. విడుదల చేసి దానిని అమలు చేయకపోవడం చాలా బాధాకరం అని అన్నారు కార్మిక శాఖ నిబంధనల ప్రకారం రెండు సంవత్సరాలకు ఒకసారి రేట్ల సవరణ చేస్తూ ప్రభుత్వం మరియు పౌరసరఫరాల శాఖ చిత్తశుద్ధితో హమాలీ కార్మికుల శ్రమను గుర్తించి హమాలీ రేట్లు పెంచటం జరుగుతుందని,గత ఒప్పందం ప్రకారం కొత్త సంవత్సరం నుండి కొత్త రేట్ల ఒప్పందం జరగాల్సివున్నప్పటికీ చర్చలు జరిపి సమస్య పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వం సమ్మెను విచ్చిన్నం చేయడానికి బీహార్ కూలీలతో కవింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ రేట్లు క్వింటాల్కు 26రూపాయల నుండి 35 రూపాయలకు పెంచాలని, 350కిలోల బెల్స్ బండలకు ఒక్కటికి ఎగుమతి, దిగుమతికి రూ.200 లకు పెంచాలని దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీటుకు రూ.800 నుండి రూ.1200లకు పెంచాలని, కార్మికులకు ఇయస్ ఐ సౌకర్యం కల్పించాలని,. హమాలీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, బోనస్ రూ.6500 నుండి రూ.10,000 లకు పెంచి చెల్లించాలని రిటైర్డ్ ఐన హమాలీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ సౌకర్యం కల్పించాలని,హమాలీ కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా నియమించాలి,యూనిఫాం కుట్టుకూలి రూ.1300 నుండి 2 వేలకు పెంచాలిని,గోడౌన్లలో కార్మికుల అవసరాన్ని బట్టి కార్మికులను నియమించుకునే అధికారం కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ పథకాన్ని సంపూర్ణంగా రద్దు చేసి ఎటిఎం,ఎటిఆర్ లను పెట్టే నిర్ణయాన్న ఉపసంహరించుకోవాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో AITUC జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ హమాలీ యూనియన్ అధ్యక్షులు మంద అంజయ్య, ఉపాధ్యక్షులు పొన్నాల రాజయ్య నాయకులు కమటం శ్రీధర్, ఏ. మల్లయ్య, గొర్రె కానుకయ్య, గడ్డి లచ్చయ్య, మల్లేశం,సంపత్ రాయమల్లు,సుధాకర్,కుమార్, తదితరులు పాల్గొన్నారు

# టీయూటీఎఫ్ 2025 సంవత్సర డైరీ,క్యాలెండర్ల ఆవిష్కరణ

- ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులుగా ఉండాలి!
- ఉపాధ్యాయులు వృత్తి నిబద్ధతతో విద్యా బోధన చేయాలి...డీఈఓ అశోక్

**సూర్యాపేట జిల్లా వెలుతురు జనవరి 07:** తెలంగాణా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2025 సంవత్సరం దైనందినిని సూర్యాపేట జిల్లా విద్యాశాఖాధికారి కె.అశోక్ గారితోపాటు జిల్లా విద్యా శాఖ కార్యాలయం ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రవణ్ కుమార్, సెక్టోరియల్ అధికారి యర్రంశెట్టి రాంబాబు గార్లు సూర్యాపేటలోని కలెక్టర్ కార్యాలయంనందు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ టీయూటీఎఫ్ సంఘ సభ్యులు సమాజ నిర్దేశకులుగా ఉండాలని,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతో పాటుగా,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకు వృత్తి నిబద్ధతతో విద్యా బోధన చేయాలని కోరారు. అనంతరం టీయూటీఎఫ్ వాల్ క్యాలెండర్లను టీయూటీఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు దామెర శ్రీనివాస్ గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మాజీ రాష్ట్ర కోశాధికారి బెల్లంకొండ పర్వతాలు,రాష్ట్ర అకడమిక్ కమిటీ కన్వీనర్ ధరణికోట రవి కుమార్,రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యర్రంశెట్టి చలమంద రావు,జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు మామిడి అరవిందు,కస్తూరి కిషన్ ప్రసాద్,గౌరవ అధ్యక్షులు కటకం నరసింహ స్వామి,ఆర్థిక కార్యదర్శి మహ్మద్ షఫి,సహాధ్యక్షులు దంతాల జవహర్, కార్యదర్శులు నోముల వెంకన్న,శ్రీనివాస చారి అకడమిక్ కమిటీ కన్వీనర్ గన్న శ్రీనివాస్,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ అక్కినపల్లి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.



టీయూటీఎఫ్ డైరీని ఆవిష్కరిస్తున్న సూర్యాపేట జిల్లా డీఈఓ అశోక్ గారు



వాల్ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ దామెర శ్రీనివాస్ గారు

# రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు అనడానికి ఇంతకన్నా నిదర్శనం కావలా

## బీజేపీ కార్యకర్తలపై దాడి ని తీవ్రంగా ఖండించిన బొక్క బాల్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు జనవరి 07:** రాష్ట్ర బీజేపీ కార్యాలయం పై,అక్కడ ఉన్న కార్యకర్తలపై కాంగ్రెస్ గూండగిరి ని తీవ్రంగా ఖండిస్తున్నం అని బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో లేవు అనడానికి ఈ ఘటన ప్రత్యక్ష నిదర్శనం అని అన్నారు.నిన్న మజ్లిస్ పార్టీ ఫేక్ హడావిడి పై తాము నిరసన తెలిపితే తమను అరెస్ట్ చేశారని,ఇప్పుడు కాంగ్రెస్ గూండాలు దాడి చేస్తే పోలీస్ లు అసలు వారిని అరెస్ట్ చేశారా అని ప్రశ్నించారు. పోలీస్ ప్రధాన కార్యాలయం, సెక్రటేరియట్,అసెంబ్లీ లాంటి ప్రాంతాలు కూతవేటు దూరం లో ఉండగా దాడి విషయం పోలీస్ లు ముందే తెలుసుకోలేకపోవడం విచిత్రంగా ఉందన్నారు.దాడి జరిగిన తర్వాత కూడా పోలీస్ లు కేవలం బీజేపీ కార్యకర్తలని భయభ్రాంతులకి గురిచేసే విధంగా ప్రవర్తించడం పోలీస్ వ్యవస్థ కే మాయని మచ్చ అని మండిపడ్డారు. దాడి చేసిన వారు కాంగ్రెస్ కార్యకర్తలు అని,ఇలా దాడి చేయకూడదు అని టీపీసీసీ అధ్యక్షుడు ప్రకటించడం కన్నా పోలీస్ లకి ప్రత్యక్ష సాక్ష్యం కావలా అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుని మాటల ద్వారా,వారు కాంగ్రెస్ కార్యకర్తలు అని తేలింది అని,ఈ కుట్ర అంతా గాంధీభవన్ లో ప్లాన్ చేసింది అని,కాబట్టి పోలీస్ లు వెంటనే గాంధీభవన్ ని తమ అధీనంలోకి తీసుకుని ఈ కుట్ర ఎలా జరిగిందో బయటపెట్టాలి అని డిమాండ్ చేశారు. సెక్షన్ 30 అమలు అనేది కేవలం బీజేపీ నాయకులకేనా లేక అందరికీ వర్తిస్తుందా అనేది హైదరాబాద్ పోలీస్ కమీషనర్ వారు తెలియజేయాలి అని కోరారు. గాయపడ్డ కార్యకర్తలు అధైర్యపడవద్దు అని,ఈ దుర్మార్గ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే రోజు దగ్గరలో ఉంది అని బాల్ రెడ్డి అన్నారు కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన దుర్ఘటనలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు గారికి తలపై బలమైన గాయం కావడంతో వారిని హుటాహుటిన నాంపల్లి కేర్ ఆస్పత్రికి తరలించడం జరిగింది. ఆయనను బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, బిజెపి అధికార ప్రతినిధి ఎన్. వి. సుభాష్ దగ్గర ఉండి ఆస్పత్రికి తరలించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ప్రియాంకగాంధీపై బిజెపి నేత అనుచిత వ్యాఖ్యలు

- పరస్పర దాడులకు తెగబడ్డ కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు
- నాంపల్లి బిజెపి కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ దాడి
- ప్రతిగా గాంధీభవన్‌పై దాడికి దిగిన బిజెపి శ్రేణులు
- రంగంలోకి దిగి చెదరగొట్టిన పోలీసులు



**హైదరాబాద్,జనవరి7( వెలుతురు):**
బిజెపి, కాంగ్రెస్ శ్రేణులు పరస్పర దాడులతో హైదరాబాద్ నాంపల్లి ప్రాంతంలోని ఈ రెండు పార్టీ ఆఫీసుల వద్ద ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీపై ఢిల్లీ బీజేపీ కాల్కాజీ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బిదురి చేసిన వ్యాఖ్యలపై వివాదం కొనసాగుతోంది. రమేష్ బిదురి వ్యాఖ్యలకు నిరసనగా, రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కేంద్ర మంత్రులను అడ్డుకోవాలని యూత్ కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ కార్యకర్తలు హైదరాబాద్ నాంపల్లి బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించారు. రాళ్లు, కోడిగుడ్లతో దాడులు చేసి, రమేష్ బిదూరి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ దాడిలో ఓ బీజేపీ కార్యకర్త తలకు తీవ్ర గాయాలపాలయ్యాడు. దీనికి ప్రతిగా, కోపోద్రికులైన బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలపై కర్రలతో దాడి చేయడానికి ప్రయత్నించడంతో, ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. తరవాత బిజెపి కార్యకర్తలు దాడికి దిగడంతో గాంధీ భవన్ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గాంధీ భవన్ ముట్టడించేందుకు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున రావడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పెద్దఎత్తున గాంధీ భవన్ వద్దకు చేరుకున్న కాషాయం కార్యకర్తలు అక్కడ ఉన్న ఫ్లెక్సీలను చింపివేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇరువర్గాల మధ్య పెద్దఎత్తున ఘర్షణ జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో బీజేపీ శ్రేణులను అడ్డుకున్న పోలీసులు వారిని అరెస్టు చేశారు. తెలంగాణలో బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి తీవ్ర రాజకీయ ప్రకంపనలు రేపుతోంది. ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందిస్తూ, రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ దాడిని దురదృష్టకరంగా అభివర్ణిస్తూ, ప్రభుత్వ వైఫల్యాన్ని బహిర్గతం చేస్తున్నారు. దాడి అనంతరం, బీజేపీ కార్యకర్తలు గాంధీభవన్‌ను ముట్టడించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. కానీ పోలీసులు అప్రమత్తమై బీజేపీ శ్రేణులను అడ్డుకోవడంతో, గాంధీభవన్ వైపుగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో, బీజేపీ కార్యకర్తలు రాళ్ల దాడి చేస్తుండగా, పోలీసులు వారిని నియంత్రించేందుకు లాఠీచార్జ్ చేశారు. పలువురిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరోవైపు, ఈ ఘటన తర్వాత బీజేపీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు చేరుకుని నిరసనలు వ్యక్తం చేసారు.

# బిజెపి కార్యాలయంపై దాడిని ఖండించిన పిసిసి

- ప్రజాస్వామ్యంలో దాడులు సరికాదన్న మహేశ్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్,జనవరి7( వెలుతురు):**



బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిపైన టీపీసీసీ సీరియస్‌గా స్పందించింది. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేపట్టడం అవసరం అయినా, రాజకీయ పార్టీ కార్యాలయంపై దాడికి వెళ్లడం సరైంది కాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రియాంక గాంధీపై బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, యూత్ కాంగ్రెస్ ఇలాంటి చర్యలకు పాల్పడడం తగదని ఆయన అన్నారు. యూత్ నేతలను పిలిచి వారిని మందలించనున్నట్లు మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. బీజేపీ నేతలు కూడా ఇలాంటి దాడులు చేయడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. బీజేపీ నేతల తీరును తీవ్రంగా ఖండిస్తున్నా అని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య సంస్కృతి కాపాడాలని, శాంతి భద్రతల విషయంలో బీజేపీ నేతలు సహకరించాల్సిన అవసరం ఉందని కూడా మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో దాడులు పద్ధతి కాదన్నారు.

## సంక్రాంతి రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు

- రానూపోనూ బుక్ చేసుకుంటే పదిశాతం రాయితీ
- ఎపిఎస్ ఆర్టీసి ప్రకటన

**అమరావతి,జనవరి7( వెలుతురు):**
సంక్రాంతి పండగ దృష్ట్యా అదనపు బస్సులు నడపాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏపీఎస్‌ఆర్టీసీ నిర్ణయించింది. తెలంగాణ సహా ఇతర రాష్ట్రాలకు బస్సులు నడపాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ ఎండీ ప్రకటించారు. జనవరి 8 నుంచి మొదలు 13 వరకూ ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నుంచి పలుచోట్లకు 2,153 బస్సులు, బెంగళూరు నుంచి 375, విజయవాడ నుంచి 300 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు చెప్పారు. తిరుగు ప్రయాణానికి ఈ నెల 16 నుంచి 20 వరకు 3,200 ప్రత్యేక బస్సులను నడపనున్నామని ఎండీ పేర్కొన్నారు. ప్రత్యేక బస్సుల్లో ఎలాంటి అదనపు ఛార్జీలుండవని, సాధారణ ఛార్జీలనే వసూలు చేస్తామన్నారు. ఒకేసారి రెండు వైపులా టికెట్లు బుక్ (చేసుకుంటే టికెట్ ధరపై 10 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ఆర్టీసీ ఎండీ తెలిపారు. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు టికెట్ బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం చేయాలని.. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

# గీత కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలి

- వృత్తిని ఉద్యమాన్ని ప్రతిబింబించే విధంగా కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్
- ఆవిష్కరణ సభలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు యం.వి రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు



**హైదరాబాద్ వెలుతురు జనవరి 07:**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు యం.వి.రమణ బెల్లంకొండ వెంకటేశ్వర్లు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ సభలో ప్రభుత్వాన్ని కోరారు. వృత్తిలో మరణించిన వారి కుటుంబాలకు, వికలాంగులైన వారికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా సంవత్సరము నుండి ఇవ్వలేదని వీటిని వెంటనే ఇచ్చి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని



అన్నారు. ఎన్నికల ప్రణాళికలో నెలరోజుల లోపు ఇస్తామని, ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. వృత్తి పెన్షన్ 2 వేల నుండి 4 వేలకు పెంచుతామవి, సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇస్తామని, లిక్కర్ షాపుల రిజర్వేషన్స్ 10 నుడి 25% నికి పెంచి సొసైటీలకు ఇస్తామని, ఏజెన్సీ ఏరియాలో సొసైటీలు పునరుద్ధరిస్తామని, జనగామ జిల్లాకు పాపన్న పేరు పెడతామని, ట్యాంక్ బండ్ పై విగ్రహం పెడతామని, వృత్తిలో ఆధునీకరణ తీసుకువచ్చి ఉపాధి మెరుగు పరుస్తామని చెప్పారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుని తమ చిత్తశుద్ధి చాటుకోవాలని అన్నారు. కల్లుగీత వృత్తిని, ఉద్యమాన్ని ప్రతిబింబించే విధంగా క్యాలెండర్ రూపొందించడం జరిగిందన్నారు. ఈ పదేండ్ల కాలంలో సంఘం నిర్వహించిన ముఖ్య కార్యక్రమాలను దీనిలో పొందుపరిచామవి రాష్ట్రవ్యాప్తంగా దీనిని పంపిణీ చేస్తామన్నారు. ప్రకటనలు ఇచ్చి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయ రాములు, వి.వెంకట నర్సయ్య, పి అచ్చాలు , బాల్నే వెంకట మల్లయ్య, గౌని వెంకన్న, రాష్ట్ర కార్యదర్శులు చౌగాని సీతారాములు, ఎస్ రమేష్ గౌడ్, బూడిద గోపి, బండ కింది అరుణ్, మడ్డి అంజిబాబు మరియు అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పీవీ పుట్టిన గడ్డపై 'నవోదయ' విద్యాలయం

- సిరిసిల్ల జిల్లాలోనూ నవోదయ విద్యాలయం మంజూరు చేయండి
- ప్రతి మండలంలో పీఎం శ్రీ కింద రెండు పాఠశాలలను స్థాపించండి
- కేంద్ర విద్యాశాఖ మంత్రికి బండి సంజయ్ వినతి
- సానుకూలంగా స్పందించిన ధర్మేంద్ర ప్రదాన్

**న్యూఢిల్లీ వెలుతురు జనవరి 07:**
మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ పీవీ నర్సింహారావు జన్మించిన 'వంగర'లో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. దీంతోపాటు సిరిసిల్ల జిల్లాలోనూ నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తోంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం రోజున న్యూఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. తెలంగాణలో కొత్తగా 18 జిల్లాల్లో నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. అయితే అందులో హనుమకొండ జిల్లా అంశం ప్రస్తావన లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ విషయాన్ని బండి సంజయ్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన బండి సంజయ్ సిద్దిపేటలోని హుస్నాబాద్ నియోజకవర్గం వంగరలో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ కు విజప్తి చేశారు. దీంతోపాటు తెలంగాణలోని ప్రతి జిల్లాలో నవోదయ విద్యాలయాన్న ఏర్పాటు చేయాలని, అందులో భాగంగా సిరిసిల్ల జిల్లాలోనూ నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.
రీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రతి మండలంలో రెండు పాఠశాలలను ప్రధానమంత్రి శ్రీ స్కీమ్ కింద స్థాపించాలని అభ్యర్థించారు. ఈ స్కీం కింద ఎంపికైన ప్రతి పాఠశాలకు రూ.40 లక్షల చొప్పున నిధులు మంజూరవుతాయని, తద్వారా ఆయా పాఠశాలలను సమగ్రాభివృద్ధి చచేసే అవకాశం ఏర్పడనుందని వివరించారు.
అట్లాగే కరీంనగర్ జిల్లాలో టెక్నికల్ యూనివర్సిటీ స్థాపించాలని కోరుతూ బండి సంజయ్ కేంద్ర మంత్రికి మరో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టెక్నికల్ యూనివర్సిటీ అవసరాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. తన పార్లమెంట్ నియోజకవర్గంలో నైపుణ్య అభివృద్ధి, టెక్నికల్ విద్యను ప్రోత్సహించడానికి యూనివర్సిటీ కీలకంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. అధునాతన విద్యాసంస్థల కొరతను తీర్చడం ద్వారా యువతకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు అందించేందుకు దోహదపడుతుందన్నారు. ప్రాంతీయ అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఈ ప్రాజెక్ట్ అత్యవసరమని పేర్కొన్నారు. బండి సంజయ్ వినతి పట్ల సానుకూలంగా స్పందించిన ధర్మేంద్ర ప్రదాన్ తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



**ఈ కింద మండలాల్లో పీఎం శ్రీ కింద పాఠశాలలను ఏర్పాటు చేయాలని కోరారు...**

- కరీంనగర్ టౌన్
- కోతపల్లి
- కరీంనగర్ రూరల్
- మనకొండూర్
- తిమ్మాపూర్
- గన్నేరువరం
- గంగాధర
- రామడుగు
- చొప్పదండి
- చిగురుమామిడి
- హుజూరాబాద్
- వీనవంక
- సైదాపూర్
- జమ్మికుంట
- ఎల్లందకుంట
- శంకరపట్నం

# ఆశ్రమ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉండాలి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపి జి నగేష్
- కోటి 50 లక్షలతో అదనపు గదులకు పనులకు భూమి పూజ



**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 07:**
విద్య వ్యవస్థ బాగుండాలని ఆదివాసి ప్రాంతంలోని ఆదివాసి పిల్లలు చదువుతున్న అన్ని పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మంగళవారం బెల మండలంలోని. దేవజీగూడ. సదల్పోర్..సయీుద్పూర్ గ్రామాలలో ఆశ్రమ పాఠశాలలో కోటి యాభై లక్షలతో అదనపు గదుల నిర్మాణానికి, అభివృద్ధి పనులకు ఎంపీ జి. నగేష్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆశ్రమ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉండాలని ఉద్దేశంతోనే కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు.



ఢిల్లీలో ఉన్న నరేంద్ర మోడీ ఆలోచిస్తున్నారు.. ఈ గ్రామానికి ఏం కావాలి.. ఈ పాఠశాలలకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని పర్యవేక్షిస్తున్నారు అన్నారు.
రోడ్లు వేసుకున్నంత మాత్రాన, రంగులు వేసుకున్నంత మాత్రాన అభివృద్ధి కాదన్నారు. సమాజంలో ఉన్నటువంటి అన్ని కుటుంబాలు బాగుపడాలంటే ఆ కుటుంబంలో ఉన్నటువంటి పిల్లలకు సరైన రీతిలో చదువు అందిస్తేనే సమాజం బాగుపడదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అనేక సమస్యలు పరిష్కారం అవుతాయి అనుకున్నాం.
కేంద్రం లక్షల కోట్లు బడ్జెట్ ఇచ్చిన.. గతంలో ఉన్న ప్రభుత్వం కానీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ.. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను సరైన రీతిలో సద్వినియోగం చేసుకోవాలని విఫలమవుతున్నాయి అన్నారు. దేశాన్ని పరిపాలిస్తున్నటువంటి నరేంద్ర మోడీకి బేల మండలంలోని సదల్పూర్ గ్రామానికి సంబంధించిన సమస్యలు అర్థమవుతున్నాయన్నారు. కానీ రాష్ట్రం పరిపాలిస్తున్నటువంటి ప్రభుత్వానికి ఇక్కడున్నటువంటి సమస్యలు ఎందుకు కనబడటం లేదని ప్రశ్నించారు... మండల నాయకులను. దత్త.గణేష్. రము.నవీన్. మహేశ్.రాజు. మోరేష్. తదితరులు పాల్గొన్నారు.


# 95కు చేరిన భూకంప మృతులు

● భారత్‌లోనూ సరిహద్దు ప్రాంతాల్లో ప్రకంపనలు

**న్యూఢిల్లీ,జనవరి7( వెలుతురు):**
నేపాల్ సరిహద్దుల్లో టిబెట్ సమీపంలో మంగళవారం ఉదయం భూకంపం సంభవించిన ఘటనలో 95 మంది మరణించారు. అంతకంతకూ మృతుల సంఖ్యల పెరుగుతోంది. అలాగే భారత్‌లోని పలు ప్రాంతాలు.. బిహార్, అసోం, పశ్చిమ బెంగాల్‌లో సైతం భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఈ మేరకు చైనా మీడియా సంస్థ వెల్లడించింది. టిబెట్ రాజధాని లాసాకు దాదాపు 400 కిలోమీటర్ల దూరంలోని షిగాట్సే నగరంలోని టింగ్రి కౌంటీ వద్ద భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు వివరించింది. మంగళవారం ఉదయం ఈ ప్రాంతంలో వరుసగా పలుమార్లు భూకంపం సంభవించిందని తెలిపింది. తొలుత ఉదయం 6.35కు.. ఆ తర్వాత 7.02 గంటలకు 10 కిలోమీటర్లు లోతుగా 4.7 తీవ్రతతో భూకంపం సంభవించిందని పేర్కొంది. ఆ కొద్ది సెకన్లకే అంటే.. 7.07 గంటలకు 30 కిలోమీటర్ల లోతులో మళ్లీ భూమి మరింతగా కంపించిందని.. ఇది 4.9 తీవ్రతతో వచ్చిందని చైనా మీడియా చెప్పింది. హిమాలయ ప్రాంతంలో తరచూ భూకంపాలు సంభవిస్తోంటాయని గుర్తు చేసింది. అయితే 2015లో నేపాల్‌లో 7.8 తీవ్రతతో భూకంపం ఏర్పడిందని గుర్తు చేసింది. ఈ ఘటనలో దాదాపు 9 వేల మంది మరణించారని వివరించింది. అలాగే 22 వేల మంది గాయపడ్డారని చెప్పింది. అయితే ఈ భూకంప తీవ్రతకు లక్షలాది ఇళ్లు నేలమట్టం అయ్యాయని గుర్తు చేసింది.

# కెటిఆర్‌కు ఇడి మరోమారు నోటీసులు

● 16న విచారణకు రావాలని ఆదేశం




**హైదరాబాద్,జనవరి7( వెలుతురు):**
ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మరోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నెల 16న విచారణకు రావాలని కేటీఆర్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. వాస్తవానికి ఈడీ ఎదుట కేటీఆర్ మంగళవారమే హాజరు కావాల్సి ఉంది. అయితే, ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని ఇప్పటికే హైకోర్టులో వేసిన కేసులో తీర్పు రిజర్వ్‌లో ఉందని తెలిపారు. హైకోర్టుపైనున్న గౌరవంతో.. తీర్పును వెలువరించేంత వరకు ఈ అంశంలో తనకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ఈడీకి కేటీఆర్ సమాధానం పంపారు.అయితే ఫార్ములా–ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ క్రమంలో ఈడీ తాజాగా మళ్లీ నోటీసులు జారీ చేసి 16న విచారణకు రావాలని కేటీఆర్‌ను ఆదేశించింది. హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. కాగా, క్వాష్ పిటన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నందినగర్‌లోని కేటీఆర్ నివాసానికి పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు.

# పార్ముాలా కార్ కేసులో ఎపిలో లింకులు

● మచిలీపట్నంలో ఎసిబి సోదాలు



**అమరావతి,జనవరి7( వెలుతురు):**
తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తెలంగాణ హైకోర్టు తీర్పుతో ఏసీబీ అధికారులు ఫార్ములా ఈ రేసు కేసులో దూకుడు పెంచారు. ఫార్ములా–ఈ కేసులో పలుచోట్ల ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి సోదాలు చేపట్టారు. ఈ కేసుతో ఆంధ్రప్రదేశ్‌తోనూ లింక్ ఉందని అధికారులు గుర్తించారు. దీంతో ఏసీబీ అధికారులు మంగళవారం ఏపీకి వెళ్లి సోదాలు నిర్వహించారు. పలు కార్యాలయాల్లో సోదాలు నిర్వహించి కీలక డాంక్యుమెట్లను స్వాధీనం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. మచిలీపట్నంలో ఏస్ అర్బన్ డెవలపర్స్ కార్యాలయంలోకి ఏసీబీ అధికారులు ప్రింటర్లు తీసుకువెళ్లారు. పలు డాక్యుమెంట్లను ఏసీబీ బృందం కాపీలు తీసుకుంటున్నారు. మొత్తం 12 మంది ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ కార్ రేస్‌కు సంబంధించి నిధులు ఏ అకౌంట్ నుంచి వచ్చాయనే అంశంపై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు. సిబ్బందిని అడిగి పలు వివరాలు సేకరిస్తున్నారు. తెలంగాణ నుంచి వచ్చిన ఏసీబీ ఉన్నతాధికారుల బృందం తనిఖీలు చేస్తోంది. ఇప్పటికే హైదరాబాద్‌లో ఏసీబీ బృందం ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. చలమశెట్టి సునీల్‌కు చెందిన గ్రీన్కో అనుబంధ సంస్థ అని తెలంగాణ పోలీసులు చెబుతున్నారు. చలమశెట్టీ సునీల్ జన్మస్థలం కృష్ణా జిల్లా మచిలీపట్నం. సునీల్ తల్లి వెంకటలక్ష్మి గతంలో బందర్ మున్సిపల్ చైర్మన్‌గా పనిచేశారు. తెలంగాణ నుంచి ఉదయాన్నే ఏసీబీ బృందం అధికారులు వచ్చారు. పై అధికారుల ఆదేశాల మేరకే తాము సోదాలు చేస్తున్నామని తెలంగాణ ఏసీబీ అధికారులు తెలిపారు.

# సతీసమేతంగా ఆమ్‌ఆద్మీ పార్టీలోకి బీఎస్పీ నేత

**న్యూఢిల్లీ, జనవరి 7 ( వెలుతురు):**
దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడటంతో వివిధ పార్టీల్లో చేరికలు, రాజీనామాలు జోరందుకున్నాయి. తాజాగా ఢిల్లీకి చెందిన బీఎస్పీ నేత మదన్ మోహన్ తన భార్య సుధేశ్వతితో సహా అధికార ఆమ్ ఆద్మీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ సమక్షంలో వారు ఆ పార్టీలో చేరారు. సంజయ్ సింగ్ వారికి స్వయంగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మదన్ మోహన్ దంపతులు సంజయ్ సింగ్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చారు. కాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఫిబ్రవరి 5న ఢిల్లీ అంతటా ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. మంగళవారం భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ ప్రెస్‌మీట్ పెట్టి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు.

# పారిశుద్ధ్య కార్మికుల వేతలు

● ప్రధాని మోడియే కాళ్లు కడిగినా.. మారని బతుకులు
● పెరగని వేతనాలు.. పర్మినెంట్ కాని ఉద్యోగాలు
● కనీస సౌకర్యాలకూ కటకటే



**ప్రయాగ్‌రాజ్ జనవరి 7 ( వెలుతురు):**
అది 2019వ సంవత్సరం ఫిబ్రవరి నెల. అంటే సుమారు ఐదు సంవత్సరాల నాటి మాట. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా పారిశుధ్య కార్మికుల కాళ్లు కడిగి ఆ నీటిని నెత్తిన చల్లుకున్నారు. ఆ దృశ్యాన్ని చూసి అందరూ తన్మయత్వంతో పులకించిపోయారు. ఇప్పు డు మరోసారి కుంభమేళా వస్తోంది. నాటి కుంభమేళాలో మోడీ చేత కాళ్లు కడిగించుకొని పట్టరాని ఆనందంతో ఉబ్బి తబ్బిబైన పారిశుధ్య కార్మికుల జీవితాల్లో మాత్రం ఎలాంటి మార్పులు చోటుచేసుకోలేదు. అదే కుల వివక్ష.. చాలీచాలని జీతాలు.. తుమ్మితే ఊడే ఉద్యోగాలు. వేతనాలు పెంచాలని, ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని అరచి గీపెడుతున్నా వారి మొర ఆలకించే నాథుడే కరువయ్యాడు.

శక్తివంతుడైన నేత కాళ్లు కడిగినా: 2019 కుంభమేళాలో మోడీ ఐదుగురు పారిశుధ్య కార్మికుల పాదాలు కడిగారు. ఆ నీటిని నెత్తిన చల్లుకున్నారు. ఇప్పుడు వారిలో ముగ్గురు మళ్లీ కుంభమేళా విధులకు హాజరవుతున్నారు. ఆ నాటి నుండి తమ జీవితాల్లో వచ్చిన గొప్ప మార్పులేవీ లేవని కర్బాకు చెందిన జ్యోతి మోక్షాతార్ వాపోయారు. 'దేశంలో అత్యంత శక్తివంతుడైన నాయకుడు మా కాళ్లు కడిగారు. అయినా మా పట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది' అని ఆవేదన వ్యక్తం చేశారు. జ్యోతి అభిప్రాయంతో మరో ముగ్గురు కార్మికులు కూడా ఏకీభవించారు. కుంభమేళా సమయంలో ఒకే గదిలో తలదాచుకున్న వీరందరి పాదాలనూ నాడు మోడీ కడిగారు. వీరంతా దళితులే. మోడీతో కాళ్లు కడిగించుకున్న కార్మికుల్లో ఉత్తరప్రదేశ్‌లోని బందాకు చెందిన ప్యారేలాల్, నరేష్ కుమార్, చౌబీ, సంభాల్‌కు చెందిన హోరీ లాల్, ఛత్తీస్‌గఢ్‌లోని కర్బాకు చెందిన జ్యోతి మోక్షాతార్ ఉన్నారు.

ఇప్పటికీ అంటరానివారమే: వీరిలో ముగ్గురు ఇప్పుడు కుంభమేళా విధులకు హాజరవుతున్నారు. హోరీ లాల్ తిరిగి తన స్వగ్రామానికి వెళ్లిపోగా చౌబీ చనిపోయారు. ఆమె ఉద్యోగం భర్తకు లభించింది. కుంభమేళా ఫిబ్రవరిలో ముగుస్తుందని, ఆ తర్వాత తమ భవిష్యత్తు ఏమిటని కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న ప్యారేలాల్, నరేష్ కుమార్, జ్యోతి మెష్జతార్ ఆందోళన వ్యక్తం చేశారు. తాము నివసిస్తున్న శిబిరాల్లో ఎలాంటి మార్పులు లేవని 56 ఏండ్ల ప్యారేలాల్ చెప్పారు. కరెంట్, తాగునీటి సౌకర్యాలు సరిగా లేవని, భారీ వర్షం పడితే ఇక్కడ నివసించడం కూడా కష్టమేనని, తమను నేటికీ అంటరానివారిగానే చూస్తున్నారని వాపోయారు. తాను వాల్మీకి తెగకు చెందిన వాడినని, తన కంటే ఎక్కువ కులానికి చెందిన వారు తనతో కలిసి భోజనం కూడా చేయరని నరేష్ కుమార్ తెలిపారు. తమను అఖారాల లోపలికి వెళ్లనివ్వడం లేదని, కుంభ్‌కు సంబం ధించిన ఏ మత కార్యక్రమానికీ తమకు ప్రవేశం లేదని చెప్పారు. నెరవేరని సొంతింటి కల: మంచి జీవన స్థితిగతుల కోసం 2019లో ప్రయాగ్‌రాజ్ వచ్చామని, పీఎంఏవై కింద ఇంటి కోసం దరఖాస్తు చేశామని, అయితే ఇప్పటి వరకూ అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేదని జ్యోతి తెలిపారు. ప్రస్తుతం ఓ మురికివాడలో నివసిస్తున్నామని, పారిశుధ్య కార్మికులం కావడంతో వేరే చోట ఇల్లు దొరకదని చెప్పారు. ప్యారేలాల్ కూడా పీఎం ఆవాస్ యోజన కింద ఇంటి కోసం దరఖాస్తు చేశారు. అయితే ఇప్పటికీ అది పరిశీలనలోనే ఉంది. 1990వ దశకం చివరి నుండీ కుంభమేళాలో పనిచేస్తున్నానని అంటూ కనీసం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి అయినా వేతనం పెంచాలని అధికారులకు మొర పెట్టుకున్నారు. ఆయనకు ఎనిమిది మంది పిల్లలు. ఐదుగురు కుమార్తెలకు వివాహం అయింది. ముగ్గురు కొడుకులు దినసరి వేతన కార్మికులుగా పనిచేస్తున్నారు. నరేష్ కూడా ఇంటి కోసందరఖాస్తు చేశారు. కానీఆ కలనేటికీనెరవేరలేదు. 2019 లో ఆయనకు నెలకుఎనిమిది వేలరూపాయలవేతనం లభించింది. ఇప్పుడు సుమారు పది వేల రూపాయలు వస్తున్నాయి. ఈ స్వల్ప మొత్తంతో కుటుంబాన్ని ఎలా నెట్టుకురావాలని ఆయన ప్రశ్నించారు.

# కేటీఆర్ ఏసీబీ కేసు పై స్పందించిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి

●■ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిట్ చాట్

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 7:**
కేటీఆర్ ఏసీబీ కేసు పైస్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.తప్పు ఎప్పటికైనా బయటపడుతుంది,తప్పు ఒప్పులు తేల్చేది కోర్టులు,తప్పు చేసిన వారు ఎప్పటికీ తప్పించుకోలేరని రాష్ట్ర సమాచార, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.కోర్టులు, వ్యవస్థల ముందు బలప్రదర్శన చేయడం కరెక్ట్ కాదన్నారు,మాకు బిఆర్ ఎస్ నాయకులు టార్గెట్ కాదు.మేము ఎవరినీ టార్గెట్ చేయడం లేదన్నారు,కేటీఆర్ తప్పు చేయకపోతే కోర్టుకు ఎందుకు వెళ్లారు? అని ప్రశ్నించారు,కోర్టు తీర్పు తరువాత కేటీఆర్ ట్వీట్ పై పొంగులేటి శ్రీనివాసరెడ్డి సెటైరికల్ కామెంట్స్ చేశారు,కేటీఆర్ మారలేదు.ఆయన రైటర్ మారినట్లుందని మంత్రి పొంగులేటి విమర్శించారు,కొత్త సంవత్సరంలో కేటీఆర్ లో స్పిరిట్ పెరిగింది.కాంగ్రెస్ పార్టీకి బాండ్స్ ఎందుకు ఇచ్చారో అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ ఎస్ చెప్పాలన్నారు,బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయట పడాల్సినవి చాలా ఉన్నాయనీ మంత్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు, విదేశీ కంపెనీకి వెళ్లిన డబ్బులు ఎవరి ఖాతాకు వెళ్ళాయో తేలాలని మంత్రి అన్నారు,ప్రాంతీయ పార్టీల్లో రిచేస్ట్ పార్టీ బిఆర్ ఎస్ అంత డబ్బు ఎలా వచ్చిందని మంత్రి ప్రశ్నించారు, కేసీఆర్ ఏ కేసులో ఉన్నా హరీష్ అక్కడ ఉంటారనీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు,రేవంత్ రెడ్డి కి.కాంగ్రెస్ ప్రభుత్వానికి.కావాలని కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేసే ఆలోచన లేదని అన్నారు,ఏది బయట పడినా అందులో ఆ కుటుంబం పాత్ర ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు,ఇప్పటి వరకు వేసిన కేసులు, విచారణ కమిషన్ లు బిఆర్ఎస్ వాళ్లు అడిగితేనే వేశామనీ చెప్పారు,కాళేశ్వరం, విద్యుత్, ఈ ఫార్ములా పై విచారణ వారే అడిగారని చెప్పారు,కక్షపూరితంగా, ఉద్దేశపూరితంగా చేసింది ఏమీలేదని మంత్రి విమర్శించారు,సిస్టంలో వాళ్ళు తప్పులు



చేశారు కాబట్టేఅన్నిబయటపడుతున్నాయన్నారు,జైలుకు వెళ్తేనే సిఎం అవుతాను అనుకుంటే కేటీఆర్ కంటే ముందు కవిత ఉన్నారన్నారు,ఇవేవీ లాభనష్టాల కోసం జరుగుతున్నవి కాదు.అరవింద్ కుమార్ నిజాలు చెప్తే అన్ని బయటకు వస్తాయి. జాతీయ పార్టీలకు లేని నిధులు ప్రాంతీయ పార్టీకి ఎలా వచ్చాయి..కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు దేశం గురించి తప్ప తెలంగాణ గురించి మాట్లాడలేదని మంత్రి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు,సంక్రాంతి పండుగ తరువాత రికార్డుల ఫోరెన్సిక్ ఆడిట్ కోసం ప్రైవేట్ సంస్థలకు ఇవ్వబోతున్నమని మంత్రి తెలిపారు, భూదాన్, దేవాదాయ, అసైండ్ భూముల్లో జరిగిన కుంభకోణాలు అన్నీ ఫోరెన్సిక్ ఆడిట్ లో బయట పడతాయని మంత్రి తెలిపారు, సిరిసిల్లలో 2వేల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయిందన్నారు,రంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాల్లో జరిగిన భూ బాగోతం ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత బయట పడుతుందన్నారు,

**భుబారతి బిల్లు గవర్నర్ వద్ద ఉంది.**

గవర్నర్ నుంచి అనుమతి రాగానే గెజిట్ విడుదల అవుతుంది.రూల్స్ ప్రేమ్ చేయడానికి రెండు నెలల టైం పడుతుందని మంత్రి తెలిపారు,సియోల్ బాంబులు పేలడం మొదలు అవుతున్నాయివిద్యుత్ కమిషన్ రిపోర్ట్ వచ్చింది...ప్రభుత్వం లీగల్ ఒపినియన్ తీసుకుంటున్నదని మంత్రి చెప్పారు,కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణ కొనసాగుతోందని చెప్పారు,ఫోన్ ట్యాపింగ్ కేసు ఇంకా అవ్వలేదు.కొనసాగుతుంద న్నారు,నేను మంత్రి అయ్యాక మా జిల్లా మాజీ మంత్రి నేను ఎదురుపడలేదన్నారు,అసలు ఉన్నాడా? లేడా అన్నట్లు నడుస్తోందని మంత్రి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు,

# ఇద్దరు మంత్రులకు పదవీ గండం

**హైదరాబాద్, జనవరి 7 ( వెలుతురు):**
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయింది. ఏడాది పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం రేవంత్.. నిఘావర్గాలు, సునీల్ కనుగోలు టీమ్‌తో కలిసి సర్వే తెప్పించుకున్నారని తెలుస్తోంది. అయితే ఈ సర్వేలో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. రేవంత్ కేబినేట్ లోని ఇద్దరు మంత్రులపై జనాలు తీవ్ర అసంతృప్తిలోఉన్నారని రిపోర్టులో వెల్లడైనట్లుగా తెలుస్తోంది. అయితే వారిని సీఎం స్వయంగా పిలిచి మాట్లాడుతారా లేకా కేబినేట్ నుంచి తొలిగిస్తారా అన్నది ఇప్పుడు మరింత హాట్ టాపిక్ గా మారింది. అంతేకాకుండా 20 మంది ఎమ్మెల్యేల పనితీరు బాలేదని రిపోర్టులో వెల్లడైనట్లుగా పొలిటికల్ సర్కిల్ లో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇందులో కొత్తగా శాసనసభకు ఎన్నికైన ఎమ్మెల్యేలపైనే ఎక్కువగా ప్రజా వ్యతిరేకత ఉన్నట్లుగా సర్వేలో వెల్లడైందట. ఈ సర్వేలను త్వరలో ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్‌లో సీఎం రేవంత్ పంపించనున్నారట. దీంతో సర్వే నివేదికల్లో ఏముందన్న టెన్షన్ ఎమ్మెల్యేల్లో నెలకొంది. సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఇటీవల సీఎం ఇంటికి వెళ్లిన కొంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు రేవంత్ క్లాస్ తీసుకున్నారు. కొత్తగా ఎన్నికైన కొంతమంది ఎమ్మెల్యేలు అత్యుత్సా హం చూపిస్తున్నారని, అతి చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. వర్గ విభేదాలు పక్కన పెట్టాలని.. కార్యకర్తలకు సమయం ఇవ్వాలంటూ సూచించారు సీఎం. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యే లందరి రిపోర్టులు తన దగ్గర ఉన్నాయని.. నేను మారాను మీరు కూడా మారండి అంటూ సీఎం వారికి చెప్పారు. ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం వారికి సూచించారు. నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళదామని పార్టీ నేతలతో సీఎం చెప్పుకొచ్చారు. ఇదిలాఉండగా.. సీఎం రేవంత్ బృందం జనవరి 21 నుంచి 23వ తేదీ వరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో పర్యటించనున్నారు. దావోస్‌లో 20 నుంచి 24వ తేదీ వరకు అంటే ఐదు రోజుల పాటు 'ప్రపంచ ఆర్థిక వేదిక' వార్షిక సదస్సు జరగనుంది. ఈ సదస్సులో తెలంగాణకు మరిన్ని పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ బృందం ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ లో బుర్జ్ ఖలీఫా తరహా టవర్: దుబాయ్ నగరంలో ప్రముఖ ఐకానిక్ సింబల్‌గా ఉన్న బుర్జ్ ఖలీఫా టవర్ లాంటిదాన్ని హైదరాబాద్ శివారులో ఉనికిలోకి రానున్న ఫ్యూచర్ సిటీ (ఫోర్త్ సిటీ)లోనూ నిర్మించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఈనెల 13 నుంచి 24 వరకు ఆస్ట్రేలియా, సింగపూర్, దావోస్‌లలో పర్యటించనున్న ముఖ్యమంత్రి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ బృందం దీనికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ను పారిశ్రామికవేత్తలకు ప్రదర్శించి నిర్మాణం కోసం ముందుకు రావాల్సిందిగా కోరే అవకాశమున్నది.గతేడాది దావోస్ పర్యటన సందర్భంగా ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ కాన్సెప్ట్‌ను అక్కడి ఇన్వెస్టర్లకు పరిచయం చేశారు. దీనికి కొనసాగింపుగా నిర్మాణానికి అవసరమైన ప్రాథమిక డిజైన్, ప్లానింగ్ గురించి ఈసారి పర్యటన సందర్భంగా వివరించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సచివాలయ వర్గాల సమాచారం. హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కనెక్టివిటీ ఉన్నందున ఫోర్త్ సిటీకి అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధుల రాకపోకలకు వీలుగా ఉంటుందన్నది ప్రభుత్వ ఉద్దేశం. దీనికి తోడు ప్లాన్డ్ సిటీగా తీర్చిదిద్దాలని భావిస్తున్నందున ఇండస్ట్రియల్, ఫార్మా, కమర్షియల్, టూరిజం క్లస్టర్లను ఫోర్త్ సిటీలో నెలకొల్పాలని ఆలోచిస్తున్నది. వేలాది ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ నిర్మాణం కానున్నది.ఫోర్త్ సిటీని రాష్ట్ర ప్రభుత్వం 'ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ'గా భావిస్తున్నది. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ మూడు సిటీలుగా ఉండగా ఫ్యూచర్ సిటీ ఫోర్త్ సిటీగా అవతరించనున్నది. ఫోర్త్ సిటీకి సింబాలిక్‌గా బుర్జ్ ఖలీఫా టవర్ లాంటిదాన్ని ఈ సిటీ మధ్యలో నిర్మించాలని ప్రభుత్వం భావిస్తున్నది. 300 అడుగుల వెడల్పయిన రహదారులు, వాటికి అనుసంధానించేలా రేడియల్ రోడ్లపై ఇప్పటికే రహదారుల మంత్రిత్వశాఖ స్పష్టమైన అవగాహనతో ఉన్నది.ఎలాగూ రీజినల్ రింగు రోడ్డు ఈ సిటీ మీదుగా వెళ్తున్నందున రోడ్డు కనెక్టివిటీ కూడా సౌలభ్యంగా ఉంటుంది. స్పోర్ట్స్, స్కిల్స్ యూనివర్శిటీలతో పాటు రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన వివిధ రంగాలను కూడా ఫోర్త్ సిటీలో భాగం చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. దుబాయ్ నగరంలో పక్కా ప్రణాళికతో అర్బన్ సిటీని నిర్మించినట్లుగానే హైదరాబాద్ శివారులో శంషాబాద్ అవతలి వైపు రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోని ప్రాంతాల్లో కొన్ని ఫోర్త్ సిటీలో భాగం కానున్నాయి.ఇప్పటివరకూ పారిశ్రామి కంగా పెద్దగా అభివృద్ధికి నోచుకోని ఈ ప్రాంతమంతా ఫోర్త్ సిటీ నిర్మాణంతో డెవలప్డ్ ప్రాంతంగా మారనున్నది. ఉపాధి అవకాశాలతో పాటు రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూర్చే సిటీగా ఆవిర్భవించనున్నది. సైబరాబాద్ ప్రాంతంలో దాదాపుగా ఖాళీ జాగా లేకుండా ఐటీ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ), దాని అనుబంధ పరిశ్రమలు ఏర్పాటై హైదరాబాద్, సికింద్రాబాద్‌లతో పోల్చలేని తీరులో అభివృద్ధి చెందింది. దీన్నిమరిపించేలా ఫోర్త్ సిటీ ఉనికిలోకి రావాలన్నది ప్రభుత్వ ఆలోచన. దీనికి తోడు మూసీ రివర్ ఫ్రంట్ డెవప్‌మెంట్ ప్రాజెక్టుతో పర్యాటక రంగం కూడా కొత్త పుంతలు తొక్కనున్నది. దావోస్ పర్యటన తర్వాత ఏయే దేశాల కంపెనీలు ఫోర్త్ సిటీ అభివృద్ధిలో పాలుపంచుకోనున్నాయనేది స్పష్టం కానున్నది


# కన్ఫ్యూజన్ లో గులాబీ కేడర్




**హైదరాబాద్, జనవరి 7,వెలుతురు:**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారా? పార్టీ వ్యవహారాలను కేటీఆర్ లేదా కవితకు అప్పగించారా? పార్టీ కేడర్ ఎందుకు కన్ఫ్యూజన్‌లో పడింది? సీఎం రేసు కోసం కేటీఆర్–కవిత పోటీ పడుతున్నారా? ఇదే చర్చ పార్టీ నేతలతోపాటు కేడర్‌ను వెంటాడుతోంది.అధికారం పోయిన తర్వాత గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటోంది బీఆర్ఎస్. నేతల వలసలు కాసేపు పక్కన బెడితే.. వయోభారం కారణంగా మాజీ సీఎం కేసీఆర్ మునుపటి మాదిరిగా రాజకీయాల్లో యాక్టివ్ కాలేకపోతున్నారు.ఇక అసలు విషయానికొద్దాం.. పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు, రెండు వారాల కిందట ఫ్యామిలీ సభ్యులతో కేసీఆర్ సమావేశమయ్యార. దీనికి కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు మరో ముగ్గురు కీలక నేతలు హాజరయ్యారు. అనారోగ్యం, వయోభారం కారణంగా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలనే ఆలోచన బయటపెట్టారట. పార్టీకి కావాల్సిన సలహాలు మాత్రం ఇస్తానని, మీ ముగ్గురు పార్టీ వ్యవహారాలు చూసుకోవాలని చెప్పారట పెద్దాయన.ప్రస్తుతం ప్రతిపక్ష నేతగా తాను కొద్దిరోజులు కంటిన్యూ అవుతానని అన్నారట. వీలు కుదిరినప్పుడు అసెంబ్లీకి వచ్చి వెళ్తానని, సమావేశాలు సైతం మీరే చూసుకోవాలని తెలిపారట. అయితే పార్టీలో ఎవరికి ఏయే పదవులు అన్నదానిపై నోరు ఎత్తలేదని తెలుస్తోంది.ఇటీవల మీడియాతో చిట్ చాట్ చేసిన కేటీఆర్, ప్రస్తుతం కేసీఆర్ రెస్టు తీసుకుంటున్నారని అన్నారు. అంతేకాదు పార్టీలో సంస్థాగత ఎన్నికలు జరుగుతాయని చెప్పడం వెనుక ఉద్దేశం ఇదేనని అంటున్నారు. దీంతో అధ్యక్షుడు పోటీకి కేటీఆర్–కవిత మధ్య పోటీ నెలకొందని తెలుస్తోంది.కార్యకర్తలతో సమావేశం పెట్టినప్పుడల్లా హార్డ్ కోర్ అభిమానులు మాత్రం కేటీఆర్ సీఎం.. కవిత సీఎం స్లోగన్ చేయడం కూడా అధిపత్యం ఎవరి ఎత్తులు వారు వేస్తున్నట్లు చెబుతున్నారు పార్టీ నేతలు. జరుగుతున్న పరిణామాలను గమనించిన కారు పార్టీ కార్యకర్తలు కాసింత డైలామాలో పడిపోయారు. రేపోమాపో స్థానిక ఎన్నికలు రానున్నాయి. ఎన్నికల ముందు ఈ తరహా కన్ఫ్యూజన్ కరెక్ట్ కాదనే వాదన బలంగా వినిపిస్తోంది. దీనివల్ల కేడర్ చెదిరిపోయే పరిస్థితి తలెత్తవచ్చని అంటున్నారు.పార్టీ వ్యవహారాలు కేటీఆర్–కవిత చుట్టూ తిరగడంతో హరీష్‌రావు మద్దతుదారులు ఆసక్తి గమనిస్తున్నారు. పార్టీలో ఇంత జరుగుతున్నా, తమ అభిమాన నేత నోరు మెదపపోవడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. దీనిపై అప్పుడే పార్టీలో చిన్నపాటి చర్చ మొదలైపోయిందిఒకప్పుడు రూరల్‌గా బలంగా ఉండేది కారు పార్టీ. మొన్నటి ఎన్నికల్లో గ్రామీణ ఓటర్లు ఝలక్ ఇచ్చారు. ఈ క్రమంలో పార్టీలో అంతర్గత వ్యవహారాలు కేడర్‌తోపాటు నేతలకు మింగుడుపడడం లేదు. ఈ వ్యవహారం రాబోయే రోజుల్లో ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో వెయిట్ అండ్ సీ.

# కోటి మంది కార్యకర్తలకు ఇన్సూరెన్స్

**గుంటూరు, జనవరి 7,వెలుతురు:**




తెలుగుదేశం పార్టీకి కోటి మంది కార్యకర్తలు ఉన్నారు. సభ్యత్వ నమోదులో ఆ పార్టీ చరిత్ర సృష్టించింది. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం తెలుగుదేశానికి ఉందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని కార్యకర్తల సంక్షేమ నిధి సమన్వయకర్తగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక వారికి విద్య, ఉద్యోగ, వైద్య సహాయం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని టీడీపీ తెలిపింది. 2024 ఏడాది అక్టోబర్ 26న ప్రారంభమైన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం డిసెంబర్ 31తో ముగియాల్సి ఉన్నప్పటికీ ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనతో మరో 15 రోజులు పొడిగించినట్లుగా టీడీపీ ప్రకటించారు. ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో దాదాపు కోటి మంది వరకు సభ్యత్వం తీసుకున్నారు. కార్యకర్తలు ఏదైనా ప్రమాదంలో మరణించినప్పుడు ఆదుకోవడానికి సభ్యత్వ నమోదు ఉపయుక్తంగా ఉంటుంది. ఈ మేరకు కోటి మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించేందుకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇప్పటికే యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్, ప్రాగ్మాటిక్ ఇన్స్యూరెన్స్ బ్రోకింగ్ ప్రతినిధులతో అవగాహన ఒప్పందం చేసుకున్నారు. టీడీపీ కార్యకర్తలు ఎవరైనా ప్రమాదాల్లో చనిపోతే పార్టీ ఆఫీసును సంప్రదించడం లేట్ కావడంతో పాటు పలు పత్రాలను సేకరించడంలో ఇబ్బంది పడుతూంటారు. అందుకే అవగాహన కోసం ముందుగానే టీడీపీ కీలక విషయాలను వెల్లడించారు. కార్యకర్తలు ప్రమాద బీమా పొందేందుకు అవసరమైన పత్రాలు, మార్గదర్శకాలను వెల్లడించింది. ప్రమాద బీమా పొందేందుకు బాధిత కుటుంబం ఎఫ్ఐఆర్ కాపీతో పాటు ఎస్.ఐ సంతకం, స్టాంప్ తో కూడిన ఫిర్యాదు లేఖ, శవ పంచనామా, పోస్ట్ మార్టమ్ నివేదిక, మండల రెవెన్యు అధికారి జారీ చేసిన అసలు మరణ ధృవీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం(ఫ్యామిలీ సర్టిఫికెట్) సమర్పించాల్సి ఉంటుంది. వీటితో పాటు ఆధార్ కార్డ్, ఓటర్ కార్డ్, రేషన్ కార్డ్, 4 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు అందించాల్సి ఉంటుంది. ప్రమాద వార్తను కవర్ చేసిన న్యూస్ పేపర్ కటింగ్ లు, ప్రమాదం జరిగినప్పుడు తీసిన 2 ఫోటోలను జత చేయాలి. వీటితో పాటు నామినీ ఆధార్, ఓటర్ కార్డ్, 4 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్, పాన్ కార్డు అందించాలి. ఆయా పత్రాలన్నీ ఒక సెట్ ఒరిజినల్, 2 సెట్లు జిరాక్స్ కాపీలు జతపరచాలి. ఏదైనా ప్రమాదంలో వ్యక్తి మరణించినప్పుడు 15 రోజుల్లో తెలియపరచాలని, ప్రమాదం జరిగిన 30 రోజుల్లోగా నామినీ స్వయంగా డాక్యుమెంట్లు తీసుకుని గుంటూరు జిల్లా మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో సంప్రదించాలని వెల్లడించింది. ఏదైనా సమాచారం కోసం 7306299999 నెంబర్ కు ఫోన్ చేయాలని తెలిపింది.

# ఎర్త్...ఎవరికి... బెర్త్... ఎవరికి




**విజయవాడ, జనవరి 7,వెలుతురు:**
రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి ఆరు నెలల పాలనను పూర్తి చేసుకుంది. ఇంకా ఏడాది కూడా కాలేదు. అయితే అప్పుడే రాష్ట్రంలోని మంత్రులను మార్చుతారా? కొంతమందికి ఉద్వాసనం పలికి, కొత్తవారికి అవకాశం ఇస్తారని చర్చ రాష్ట్రంలో ఊపందుకుంది.ఇదే విషయంపై ఇటు కూటమి పార్టీల్లోనూ, అటు ప్రజల్లోనూ విస్తృత చర్చ జరుగుతోంది. దీంతో కూటమి ప్రభుత్వంలోని ప్రధానంగా టీడీపీ మంత్రుల్లో కొంతమందికి గుండెల్లో భయం మొదలైంది. తమ పోస్టు ఉంటుందో, ఊడుతోందని అభద్రతా భావంలో ఉన్నారు. అయితే రాష్ట్రంలో మంత్రులను మార్చుతారనే చర్చ మంత్రి పదువుల ఆశావహులకు మాత్రం సంతోషాన్ని కలిగిస్తోంది.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి పట్టుమని పది నెలలు కాకుండానే ఈ చర్చ తెరపైకి వచ్చింది. అయితే దీనికి కొన్ని కారణాలు లేకపోలేదు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మలరామానా యుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత, విద్యుత్ శాఖ మంత్రి గొట్టి పాటి రవికుమార్ తదితరులు పనితీరు బాగానే ఉన్నప్పటికీ? కొంత మంది మంత్రులు పనితీరు సరిగ్గా లేదని చర్చ జరుగుతోంది.కొంత మంది మంత్రులను వివాదాలు కూడా వెంటాడుతున్నాయి. విజయనగరం జిల్లాకు చెందిన గజపతినగరం ఎమ్మెల్యే, పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కోనసీమ జిల్లాకు చెందిన రామచంద్రాపురం ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కృష్ణా జిల్లాకు చెందిన నూజివీడు ఎమ్మెల్యే, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి వంటి వారిని ఇటీవలే వివాదాల చుట్టుముట్టాయి. అన్నమయ్య జిల్లాకు చెందిన రాయచోటి ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వంటి వారు కూడా గతంలో వివాదాలకు కేంద్రం అయ్యారు. దీంతో రాష్ట్రంలో మంత్రుల మార్పు జరుగుతోందని చర్చ జరుగుతోంది.రాష్ట్ర మంత్రివర్గం 26 మందితో ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహా 25 మందితో మంత్రి వర్గం ఉంది. ఒక స్థానం ఖాళీగా ఉంది. అది జనసేన స్థానం. దాన్ని జనసేన నేత నాగబాబుతో భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీంతో త్వరలోనే మంత్రివర్గ విస్తరణ జరుగుతోందని చర్చ జరుగుతోంది.ఈ మంత్రి వర్గ విస్తరణలోనే కొంత మందికి మంత్రి పదవి ఉద్వాసన పలికే అవకాశముందని?. కొత్త వారికి మంత్రివర్గంలో చోటు కల్పించనున్నట్లు తెలుస్తోంది. ఏ సామాజిక వర్గం నుంచి మంత్రిని తొలగిస్తే, ఆ సామాజిక వర్గం నుంచే మరొకరికి మంత్రి పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ మంత్రులను మార్చాల్సి వస్తే ఇప్పుడున్నవారిని తొలగించి? టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మాజీ మంత్రులు కళా వెంకట్రావు, పితాని సత్యనారాయణ వచ్చే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది.రాష్ట్రంలో కొంతమంది మంత్రుల పని తీరుపై అసంతృప్తి వ్యక్తం అవుతుంది. ఇటు కార్యకర్తలు, అటు ప్రజలు మంత్రుల పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మంత్రుల పనితీరుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే సందర్భంలో కొంత మంది మంత్రుల పనితీరు ఆశించినంతగా లేదని స్పష్టం అయింది. అందువల్లనే పట్టుమని పది నెలలు కూడా గడవక ముందే కొంత మంది మంత్రుల పట్ల వ్యతిరేకత మొదలైంది. ఇది ప్రభుత్వానికి, టీడీపీ పార్టీకి నష్టంగా ఉండొచ్చని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. వాటిని సరిచేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారు.ఇప్పటికే మంత్రుల పనితీరుపై కూడా ఆయన దృష్టి పెట్టినట్లు సమాచారం. ఎందుకంటే మంత్రి సుభాష్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు క్లాస్ పీకినట్లు ఆడియో రికార్డు సోషల్ మీడియాలో కూడా కొద్దిరోజుల కిందట వైరల్ అయింది. ఇలా మంత్రివర్గ సమావేశాల్లోనూ, ఇతర సమయాల్లో పనితీరు బాగోలేని మంత్రులకు, వివాదాలకు కేంద్ర బిందువు అయిన మంత్రులకు క్లాస్ తీసుకుంటున్నారని తెలుస్తోంది.మంత్రితీరు పని ఎలా ఉంది? పని చేయని మంత్రులెవరని సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు రిపోర్టు తెప్పించుకున్నట్లు సమాచారం. ఆ నివేదిక ఆధారంగానే ఇద్దరు మంత్రులను తొలగించే అవకాశం ఉందని టీడీపీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.

# జిల్లాలో పోలీసులు సక్రమంగానే పని చేస్తున్నారు

- **పీజీఆర్ఎస్ కు కేవలం 17 మంది మాత్రమే ఫిర్యాదు**

**విజయనగరం జనవరి 7,వెలుతురు:**
విజయనగరం జిల్లాలో పోలీసులు సక్రమంగానే పని చేస్తున్నారటానికి నిదర్శనమే పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు కేవలం 17 మంది మాత్రమే హాజరవ్వటం.తమ,తమ బాధలను ఫిర్యాదుల రూపంలో పోలీస్ శాఖ నిర్వహిస్తున్న పోలీస్ ప్రజా సమస్యల పిర్యాదుల వేదికకు తమ గోడును విన్నవించుకున్నారు.ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్. మస్యల పట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు జిల్లా ఎస్పీ. సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, సమస్యలను వివరించి, చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తీసుకున్నారు.ఈ మేరకుజిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ఆపై నా వద్దకు వచ్చి సిబ్బంది పనితీరు పైఅలాగే కేసు పూర్వపరాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఆ పైకనుక్కునేందుకు పోలీస్ బాస్ నేరుగా సంబంధింత స్టేషన్ హౌస ఆఫీసర్లతో అక్కడికక్కడే బాధితుల ముందే శాఖా సిబ్బందితో మాట్లాడారు.ఈ సందర్భంగా సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడారు. ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకువివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ 17 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 2, కుటుంబ కలహాలకు సంబంధించినవి 4, మోసాలకు పాల్పడినట్లుగా 4,ఇతర అంశాలకు సంబంధించినవి 7 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలనుపరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలుచేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.




"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారాస్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలనిఅధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, డిసిఆర్బి సిఐ ఎస్.శంకరరావు, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఎస్ఐ రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పొగ మంచు వేళ.. ప్రయాణం జాగ్రత్త!

***చలి విపరీతంగా పెరుగుతున్న వేళ ఎటుచూసినా పొగమంచే కనిపిస్తోంది. ముఖ్యంగా వాహనదారులకు ఈ పొగమంచు అనేక ఇబ్బందులను కలిగిస్తుంది. అలసత్వంగా ఉంటే ప్రమాదాల బారిన పడతారు. పొగమంచు నుంచి మనల్ని మనం ఎలా రక్షించుకోవాలో తెలుసుకుందాం..***



**విజయవాడ, జనవరి 7,వెలుతురు:**
సొంత కార్లు, ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు సాధ్యమైనంత వరకు అర్ధరాత్రి, తెల్లవారుజాము ప్రయాణాలు మానేయడం మంచిది. మంచు పడుతున్నప్పుడు ఫాగ్‌లైట్స్ తప్పనిసరిగా ఉపయోగించాలి.కొన్ని సమయాల్లో ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించవు. అలాంటప్పుడు అతివేగంతో వాహనం అసలు నడపకూడదు. ఒక్కోసారి రోడ్డుపై పడిన మంచుతో వాహనం జారిపడే ప్రమాదం ఉంటుంది. కాబట్టి పరిమిత వేగంలో వాహనం నడపాలి. సాధారణంగా బ్రేక్ వేస్తే కనీసం 50 అడుగుల దూరంలో వాహనం ఆగుతుంది. అతి వేగంగా ఉన్నప్పుడు 90 అడుగుల దూరంలో నిలుస్తాయి. అంటే సడన్‌గా బ్రేకులు వేస్తే ఎలాంటి ఉపయోగం ఉండదు. కాబట్టి సాధారణ వేగంలో వాహనాలు నడిపితేనే నియంత్రణ సాధ్యమవుతుంది. ఈ కాలంలో వాహన సామర్థ్యం సరిగా ఉండేలా చూసుకోవాలి. 'వైపర్లు సరిగ్గా పనిచేస్తున్నాయా? బ్రేకులు సమస్యల్లేకుండా ఉన్నాయా లేదా' అని చెక్ చేసుకోవాలి? కారులో వెళ్లేటప్పుడు హీటర్ ఉపయోగించాలి. దీనివల్ల ముందు అద్దాలు ఆవిరిపట్టకుండా ఎదుటి వాహనాలను సరిగ్గా గమనించేందుకు వీలు ఉంటుంది. పొగమంచులో డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఓవర్‌టేక్ చేయవద్దు. పొగమంచులో దూరాన్ని నిర్ధారించడం కష్టం. కాబట్టి ఓవర్‌టేక్ చేయడం ప్రమాదకరం. ముందున్న ఇతర వాహనాల డ్రైవర్లు పరధ్యానంలో ఉంటే ఢకొనే అవకాశాలు పెరుగుతాయి. మంచు కురుస్తున్న సమయంలో 'లో బీమ్ హెడ్‌లైట్స్'ను ఉపయోగించాలి. హై బీమ్ హెడ్‌లైట్స్ ఆన్ చేస్తే మంచు తుంపర్లు రిఫ్లెక్ట్ అవుతాయి. ఈ కారణంగా ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బందిగా మారుతుంది. కాబట్టి మంచు కురిసే సమయంలో టేల్ లైట్, బ్లింకర్స్‌ను ఉపయోగించడం వల్ల ఎదురుగా వస్తున్న వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగదు. వాహనాలను డ్రైవింగ్ చేసే సమయంలో స్మార్ట్ ఫోన్ వినియోగం, ఎక్కువ సౌండ్‌తో మ్యూజిక్ వినడం లాంటివి చేయకూడదు. వీటివల్ల బయటి శబ్దాలు వినిపించవు. కాబట్టి విండోను కాస్తయినా డౌన్ చేయాలి దీనివల్ల బయట వాహనాల శబ్దాలు వినిస్తాయి. డ్రైవింగ్ చేస్తున్న సమయంలో ఎదురుగా ఉండే వాహనాల మధ్య దూరం ఉండేలా చూసుకోవాలి. ఒకవేళ అవతలి వ్యక్తులు సడెన్ బ్రేక్‌లు వేస్తే, వాహనం కంట్రోల్ కావాలంటే కచ్చితంగా గ్యాప్ ఉండాలి. వాహనాల మధ్య గ్యాప్ ఉండకపోతే.. ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. వాహనాలకు లైట్ ఇండికేటర్స్ సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో చెక్ చేసుకోవాలి. రోడ్డు లైన్ మారుతున్న సమయంలో లేదా మలుపులు ఉన్న చోట ఇండికేటర్స్ వేయడం ద్వారా ఇతర వాహనదారులను అలర్ట్ చేయొచ్చు. దీనివల్ల అనుకోకుండా జరిగే ప్రమాదాలను తగ్గించవచ్చు. మంచు కురుస్తున్న సమయంలో మీ వాహనాలను రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయకూడదు. ఒకవేళ రోడ్డు పక్కన పార్కింగ్ చేయాల్సి వస్తే ఇండికేటర్స్‌ను ఆన్ చేయాలి. రోడ్ బే, పెట్రోల్ బంకుల వద్ద ఆగడం మంచిది.

# ఆస్కార్ 2025.. ఉత్తమ చిత్రాల కేటగిరిలో ఐదు సినిమాలివే...

ఆస్కార్ 2025 97వ అకాడమీ అవార్డ్స్ ఈవెంట్ ( ఆస్కార్ 2025)కు కేవలం రెండు నెలల సమయం ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ ఈ ఏడాది ఆస్కార్‌లకు అర్హత సాధించిన 323 చలన చిత్రాల జాబితాను ప్రకటించింది. వీటిలో 207 సినిమాలు ప్రతిష్టాత్మకమైన ఉత్తమ చిత్రం కేటగిరీలో అర్హత సాధించాయి. ఈ జాబితాలో ఐదు భారతీయ సినిమాలు అర్హత సాధించడం విశేషం.

భారతీయ సినిమాల జాబితా:
కంగువ (తమిళం)
ఆడుజీవితం (ది గోట్ లైఫ్)-హిందీ
సంతోష్ (హిందీ)
స్వతంత్ర్య వీర్ సావర్కర్ (హిందీ)
All We Imagine as Light ( మలయాళం-హిందీ)
Girls will be Girls (హిందీ-ఇంగ్లీష్)

ఈ నామినేషన్లకు ఓటింగ్ రేపటి నుంచి షురూ కానుంది. ఈ ప్రక్రియ జనవరి 12 వరకు ముగియనుంది. అకాడమీ ఫైనల్ నామినేషన్స్‌ను జనవరి 17న ప్రకటించనుంది. 97వ ఆస్కార్ అవార్డ్ ఈవెంట్-2025 మార్చి 2నలోని డాల్బీ థియేటర్‌లో జరుగనుంది. మరి ఈ జాబితా నుంచి ఏ సినిమా అయినా ఫైనల్ నామినేషన్‌లో చోటు సంపాదించుకుంటుందా..? అని భారతీయ సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.















# ఆంధ్రాకు సినిమాలంటే... తెలంగాణకు కల్లు, మటన్ అంటే ప్రాణం

## - దిల్‌రాజ్

టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ హీరోగా నటిస్తున్న చిత్రం సంక్రాంతికి వస్తున్నాం. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నాడు. ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రం 2025 సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ట్రైలర్‌ను లాంచ్ చేయగా మంచి స్పందన వస్తోంది. ఈ ఈవెంట్‌లో దిల్ రాజు చేసిన కామెంట్స్ నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. తెలుగు రాష్ట్రాల్లో సినీ జనాలు సినిమాలను ఏ స్థాయిలో ఆదరిస్తారో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రత్యేకించి తెలంగాణలో భాష, ప్రాంతంతో సంబంధం లేకుండా టాలెంట్ ఉన్న ప్రతీ నటీనటులు, టెక్నీషియన్లకు ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుంటారు. అయితే ఈవెంట్‌లో దిల్ రాజు మాట్లాడుతూ.. 'మావోళ్లకు సినిమా కంటే.. మన దగ్గర సినిమాలు తక్కువ కాబట్టి మీ దగ్గర నుంచి రియాక్షన్ తక్కువ వస్తుందని మా డైరెక్టర్‌కు చెప్పా. ఆంధ్రాకు వెళ్తే సినిమాకు ఒక వైబ్ ఇస్తరు. మన దగ్గర అయితే తెల్ల కల్లు, మటన్‌కు వైబ్ ఇస్తమని (నవ్వుతూ)' అన్నారు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి.

# గేమ్ ఛేంజర్ నుంచి మరో సాంగ్ రిలీజ్




మెగా హీరో రామ్ చరణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ గేమ్ ఛేంజర్ మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ సినిమా వస్తుండటంతో ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. దిగ్గజ దర్శకుడు శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌తో పాటు పాటలను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకున్నాయి. అయితే తాజాగా ఈ మూవీ నుంచి మెలోడీ సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. "అలికి పూసిన అరుగు మీద కలికి సుందరినై కూసుంటే పలకరించవేంది ఓ దొర. చిలక ముక్కు చిన్ని నా దొరా". అంటూ ఈ మెలోడీ ఉండగా.. రామ్ చరణ్ అంజలిపై ఈ పాటను చిత్రీకరించినట్లు తెలుస్తుంది. ఈ పాటకు కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించగా.. థమన్, ఎస్ రోషిని జేకేవీ కలిసి పాడారు. థమన్ సంగీతం అందించాడు. ఇప్పటికే జరగండి.. జరగండి, ధోప్, రా మచ్చా సాంగ్‌లతో దూసుకుపోతున్న ఈ చిత్రంకి మెలోడీ జత కావడంతో సూపర్ హిట్ కాయం అంటున్నారు అభిమానులు.

# థాయ్‌లాండ్‌కు పయనమైన రజనీకాంత్



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది. కాగా మంగళవారం తలైవా థాయ్‌లాండ్‌కు పయనమయ్యాడు. ఈ సందర్భంగా చెన్నై ఎయిర్‌పోర్టులో మీడియాతో మాట్లాడారు తలైవా. కూలీ 70 శాతం షూటింగ్ పూర్తయిందని చెప్పాడు. అంతేకాదు నెక్ట్స్ షెడ్యూల్ జనవరి 13న మొదలు కానుందని.. ఈ షెడ్యూల్ జనవరి 28 వరకు కొనసాగుతుందన్నాడు. ఇటీవల రాజస్థాన్‌లోని జైపూర్ షూట్ షెడ్యూల్‌లో భాగంగా సంబార్ లేక్ ప్రాంతంలోఅమీర్ ఖాన్, ఉపేంద్ర, తలైవా, రెబా మోనికా జాన్ అండ్ టీంపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరించినట్టు వార్తలు వచ్చాయని తెలిసిందే. కూలీ చిత్రాన్ని 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో సత్యరాజ్, మహేంద్రన్, అక్కినేని నాగార్జున, మంజుమ్మెల్ బాయ్స్ ఫేం సౌబిన్ షాహిర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# 'స్క్విడ్ గేమ్'లో స్టార్ హీరోలు



ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ 'స్క్విడ్ గేమ్'. ఈ కొరియన్ వెబ్‌సిరీస్ ఇప్పటికే రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హ్వాంగ్ డాగ్ హ్యూక్ దర్శకత్వంలో వచ్చిన ఈ సిరీస్‌లో డబ్బు కోసం సగటు మనిషి ఆడే నెత్తుటి ఆటను ఆసక్తికరంగా చూపించారు. ఆటలు ఆడేందుకు వచ్చిన 456 మందిని ఒక దీవికి తీసుకువెళ్లి అక్కడ చిన్నపిల్లలు ఆడుకునే రెడ్‌లైట్, గ్రీన్‌లైట్, టగ్ ఆఫ్ వార్ వంటి ఆటలు నిర్వహిస్తారు. అక్కడ వారంతా ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారు అనే కథాంశం ఆధారంగా వచ్చిన ఈ సిరీస్‌లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అయితే, ఈ 'స్క్విడ్ గేమ్'లో ఇండియన్ సినీ స్టార్స్ పాల్గొంటే ఎలా ఉంటుంది..? ఈ ఆలోచనతోనే ఓ నెటిజన్ ఏఐ సాయంతో వీడియోను రూపొందించారు. స్టార్ నటులు జూనియర్ ఎన్టీఆర్, దళపతి విజయ్, రజినీకాంత్, కమల్‌హాసన్, చిరంజీవి, మోహన్‌లాల్, నాగార్జున, నాగచైతన్య, సూర్య, మహేశ్‌బాబు, ధనుష్, విజయ్ దేవరకొండ, అల్లు అర్జున్, ప్రభాస్, పవన్ కల్యాణ్, అజిత్, యష్, రామ్ చరణ్, దుల్కర్ సల్మాన్, రానా, హృతిక్ రోషణ్ తదితరులు 'స్క్విడ్ గేమ్' సిరీస్‌లోని ఆటగాళ్ల దుస్తుల్లో కనిపించారు. 'స్క్విడ్ గేమ్ ఇండియా' పేరుతో విడుదల చేసిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# ఈఫిల్ టవర్ ముందు అడివిశేష్



టాలీవుడ్ యాక్టర్ అడివిశేష్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్ ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోతుంది టైటిల్ రోల్ పోషించిన గూడఛారి. ఈ ఫ్రాంఛైజీలో జీ2 కూడా వస్తుందని తెలిసిందే. మేజర్ చిత్రానికి ఎడిటర్‌గా పనిచేసిన వినయ్ కుమార్ సిరిగినీడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. కాగా గన్స్ యాక్షన్ మూడ్‌లోకి దిగితే.. అంటూ ఇప్పటికే సినిమాపై సూపర్ క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. తాజాగా ఈ చిత్ర టీంలోకి బేబిజాన్ నటి వామికా గబ్బి వచ్చేసింది. మిషన్‌లో భాగంగా సూట్‌లో ఉన్న అడివిశేష్, వామికా ఈఫిల్ టవర్ ముందు కనిపిస్తుండటం తాజా లుక్‌లో చూడొచ్చు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన జీ2 ఫస్ట్ లుక్ పోస్టర్‌తోపాటు ప్రీ వెర్షన్ అనౌన్స్ మెంట్ వీడియో సినిమాపై అంచనాలు పెంచుతోంది. అడివి శేష్‌ను సీక్వెల్‌లో స్టైలిష్ యాక్షన్ అవతార్‌లో చూపిపించబోతున్నట్టు ప్రీ వెర్షన్ అనౌన్స్ మెంట్ వీడియోతో హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు. జీ2 తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ విడుదల కానుంది.

# ఆ నోటీసులు అవాస్తవం

## ప్రకటన విడుదల చేసిన చంద్రముఖి నిర్మాణ సంస్థ

లేడీ సూపర్ స్టార్ నయనతారకు చెందిన డాక్యుమెంటరీ వివాదంలో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. చంద్రముఖి నిర్మాతలు నయన్‌కు లీగల్ నోటీసులు ఇచ్చారంటూ నిన్నటి నుంచి తెగ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'చంద్రముఖి' చిత్రంలోని కొన్ని సన్నివేశాలను వాడుకున్నందుకు నయన్ సహా ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌కు రూ.5 కోట్లు చెల్లించాలంటూ లీగల్ నోటీసులు జారీ చేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అయితే, ఈ వార్తలపై 'చంద్రముఖి' సినీ నిర్మాణ సంస్థ శివాజీ ప్రొడక్షన్స్ తాజాగా స్పందించింది. నయన్‌కు తాము ఎలాంటి నోటీసులూ ఇవ్వలేదని సదరు నిర్మాణ సంస్థ క్లారిటీ ఇచ్చింది. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీలో 'చంద్రముఖి' సినిమాలోని సన్నివేశాలను తమ పర్మిషన్ తీసుకొనే వినియోగించుకున్నారని స్పష్టం చేసింది. మొత్తం 17 సెకన్ల సన్నివేశాలను రౌడీ పిక్చర్స్ సంస్థ వాడుకోవచ్చని, దీనిపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఈ మేరకు గతేడాది నవంబర్‌లో జారీ చేసిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్‌ను మీడియాకు విడుదల చేసింది. ఈ ఎన్‌వోసీని మనోబాల విజయబాలన్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు.




# శ్రీతేజ్‌ను పరామర్శించిన అల్లు అర్జున్

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో గాయపడిన బాలుడు శ్రీతేజ్‌ను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పరామర్శించారు. సికింద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్‌కు చేరుకున్న బన్ని.. అక్కడ చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ఆరోగ్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అల్లు అర్జున్‌తోపాటు తెలంగాణ ఎఫ్‌డీసీ చైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు కూడా ఉన్నారు. కాగా, అల్లు అర్జున్ హాస్పిటల్ రావడంతో కిమ్స్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు.




# ఫొటో మీద కథ రాసుకుని.. 1000 వర్డ్స్ కన్నీళ్లు తెప్పించిందన్న రేణూ దేశాయ్

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ అరవింద్ కృష్ణ . ఆలస్యం అమృతం, ఇట్స్ మై లవ్ స్టోరీ, ఆంధ్రాపోరీ, ప్రేమమ్, రామారావు ఆన్ డ్యూటీ చిత్రాలతో హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న తాజా చిత్రం 1000 వర్డ్స్ . బిగ్ బాస్ ఫేం దివి వైద్యా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ స్పెషల్ స్క్రీనింగ్‌కు రేణూదేశాయ్ , ఎస్వీ కృష్ణారెడ్డి, అచ్చిరెడ్డితోపాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రేణూదేశాయ్ మాట్లాడుతూ.. రమణ ఫొటోగ్రాఫర్‌గా నాకు తెలుసు. ఒక్క ఫొటో మీద కథ రాసుకుని ఈ సినిమా తీశారు. సినిమా చూసిన తర్వాత నాకు కన్నీళ్లు వచ్చాయి. ఆయన నుంచి ఇలాంటి సినిమాలు మరిన్ని రావాలని ఆశిస్తున్నానన్నారు. సినిమాతో అందరినీ కంటతడి పెట్టించారన్నారు ఎస్వీ కృష్ణారెడ్డి. ప్రతీ ఒక్కరి హృదయాన్ని కదిలించే ఈ సినిమాకు అవార్డులు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ సినిమాలో నటించడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు అరవింద్ కృష్ణ చెప్పాడు. సూపర్ హీరో ఏ మాస్టర్ పీస్ షూటింగ్‌లో గాయమవడంతో 8 నెలలు బెడ్‌పైనే ఉన్నా. ఆ టైంలోనే ఈ సినిమా అవకాశం వచ్చిందని.. ఈ సినిమా తనకెంతో ప్రత్యేకమని అన్నాడు. ఈ చిత్రంలో మేఘన శ్రీనివాస్, వినయ్ కీ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని రమణ విల్లర్ట్ స్వీయదర్శకత్వంలో విల్లర్ట్ ప్రొడక్షన్ బ్యానర్‌లో తెరకెక్కించారు.

## ఒకరికి ఒకరు.. కొనసాగుతున్న

# స్నేహబంధం

**కాకినాడ, జనవరి 7, వెలుతురు:**



ఆంధ్రప్రదేశ్ లో శాసనసభ ఎన్నికలకు ముందు అనేక ఊహాగానాలు వినిపించాయి. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కలవబోరని దాదాపు చాలా మంది అంచనా వేశారు. బీజేపీ ఏదో ఒకటి చేసి కూటమి ఏర్పాటు కాకుండా చూసుకుంటుందన్న భరోసాలో దిలాసాగా వైసీపీ నేతలు కూడా ఉన్నారు. చివరకు పట్టుబట్టి సాధించి మరీ కూటమిని ఏర్పాటు చేశారు. అయితే కూటమి ఏర్పాటు తర్వాత కూడా దీనిపై అనేక రకాలుగా ప్రచారం సాగింది. అభ్యర్థుల ఎంపికలోనూ, సీట్ల కేటాయింపుల్లోనూ విభేదాలు తలెత్తుతాయని భావించారు. కానీ ఎన్నికలకు చాలా కంఫర్ట్ గా మూడు పార్టీలు కలిసి వెళ్లడంతో ఆశలు పెట్టుకున్నవాళ్లంతా అవాక్కయ్యారు. ఇక అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈరకమైన ప్రచారం ఆగలేదు. మంత్రి వర్గం ఏర్పాటు దగ్గర నుంచి మొదలయిన ఈ ప్రచారం ఇంకా సాగుతూనే ఉంది. అసంతృప్తులు బయలుదేరుతాయని ఎవరికి వారు ప్రత్యర్థులు అంచనా వేసుకున్నారు. కానీ అంతా సాదాసాదీగా, సాఫీగా జరిగిపోయింది. ఇక నామినేటెడ్ పోస్టుల భర్తీ సమయంలోనూ అనేక వదంతులు షికార్లు చేశాయి. నామినేటెడ్ పోస్టుల కోసం ఇటు జనసేన, అటు బీజేపీ పట్టుబడుతుందన్న ఊహాగానాలు చెలరేగగా అవి ఊహలకే పవన్, చంద్రబాబులు పరిమితం చేశారు. నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసినప్పటికీ ఎలాంటి అసంతృప్తులు రాలేదు. ఒకవేళ పార్టీ నేతల్లో ఉన్న ఇంకా అనేక పదవులు వచ్చేవి ఉండటంతో మౌనంగా ఉన్నారన్నా అనుకోవాలి. కానీ ఇక్కడ ఒక విషయం మాత్రం గుర్తుంచుకోవాలి... అగ్రనేతలు అందరూ కలసి కట్టుగానే ఈ ఏడు నెలల నుంచి ప్రయాణం సాగిస్తున్నారు. ఎక్కడా కొద్దిగా కూడా పొరపొచ్చాలు రాలేదు. అనేక నిర్ణయాలు తీసుకున్నా ఇటు పవన్ కల్యాణ్ నుంచి కూడా పెద్దగా వ్యతిరేక వ్యాఖ్యలు వెలువడలేదు. ఒకహోంశాఖపైనే ఆయన నేరుగా కామెంట్ చేయడం కొంత కలకలం రేపింది. ఎందుకంటే హోంశాఖను నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యవేక్షిస్తుండటంతో తేడా కొట్టిందన్న కామెంట్స్ వినపడ్డాయి. కానీ చంద్రబాబు వెంటనే ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టి తామిద్దరమూ ఒక్కటేనన్న సంకేతాలను ఇటు పార్టీ నేతలకు, అటు ప్రత్యర్థులకు బలంగా పంపగలిగారు. ఇద్దరూ ఇప్పటి వరకూ ఏ అంశంపైనా విభేదించుకున్న దాఖలాలు లేవు. ఇకముందు కూడా ఉండవన్న ధీమా ఆ పార్టీల క్యాడర్ లో కనపడుతుంది. ఎందుకంటే పవన్ అడిగింది చంద్రబాబు కాదనడం లేదు.. అలాగే చంద్రబాబు చెప్పినదానికి పవన్ కల్యాణ్ ఓకే అని చెబుతుండటమే ఇందుకు ప్రధాన కారణం. పట్టు విడుపులతో ఇద్దరు ప్రయాణిస్తున్నారు. రాజకీయంగా జగన్ ను ఎదుర్కొనాలంటే కలసి ప్రయాణంచేయడం ఒక్కటేనన్న అభిప్రాయానికి ఇద్దరు నేతలు వచ్చారు. అందుకే ఎవరేమి అన్నా, ఏ విషయంలోనైనా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునే పరిస్థితి కనిపించడం లేదు. పైగా పవన్ కల్యాణ్ ఏకంగా పదేళ్లు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉండాలని ఆకాంక్షించారంటే ఆయన ఏ రేంజ్ లో చంద్రబాబు అంటే గౌరవమో చెప్పకనే తెలుస్తోంది. సో.. ఇద్దరూ విడిపోతారన్న ఆశలు ఎవరు పెట్టుకున్నా అవి అడియాసలు కాక తప్పవు బ్రదరూ...

## ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

- **10న నోటిఫికేషన్ విడుదల**
- **17 వరకు నామినేషన్ల స్వీకరణ**
- **20 వరకు నామినేషన్ల ఉపసంహకరణ**
- **మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్**

**న్యూఢిల్లీ, జనవరి 7, వెలుతురు:**




ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 23తో ప్రస్తుత అసెంబ్లీ గడవు ముగుస్తుండటంతో ఆలోపే నూతన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఢిల్లీ అంతటా ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నట్లు పేర్కొంది. జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 17 వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. జనవరి 20 వరకు నామినేషన్‌ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. షెడ్యూల్ విడుదల సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. ఈవీఎంలపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంపై క్లారిటీ ఇచ్చారు. ఓటర్ లిస్ట్ ట్యాంపరింగ్ జరిగిందన్న ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపింది. ఈవీఎంలను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని స్పష్టం చేసింది. గత ఏడాది ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేసింది. దేశంలో ఓటర్ల సంఖ్య 99 కోట్లు దాటిందని, మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటిందని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. ఈ ఏడాది తొలి ఎన్నికలు ఢిల్లీలో జరగబోతున్నాయని అన్నారు. ఢిల్లీలో అన్ని ప్రాంతాల ఓటర్లు ఉంటారని పేర్కొన్నారు. ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలు సీఈసీ రాజీవ్‌కుమార్ ఖండించారు. ఈవీఎంలతోనే ఫలితాలు పారదర్శకంగా ఉంటాయని, ఈవీఎంల రిగ్గింగ్ జరిగినట్లు ఇంతవరకు ఎక్కడా నిరూపణ కాలేదని ఆయన తెలిపారు. ఈవీఎంల రిగ్గింగ్ సాధ్యం కాదని చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఇదే తనకు చివరి ప్రెస్ మీట్ అని సీఈసీ చెప్పారు. ఓటింగ్ శాతంపై కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తుండటంపై కూడా సీఈసీ స్పందించారు. పోలింగ్ రోజు సాయంత్రం 6 గంటలకు కచ్చితమైన పోలింగ్ శాతం వెల్లడించడం సాధ్యం కాదని అన్నారు.

## తెలంగాణలో హరిగోస పడుతున్న

# వైద్య విద్యార్థులు

- **అక్రమంగా కళాశాలల్లోనే ఒరిజినల్ సర్టిఫికెట్స్**
- **కస్టోడియన్ సర్టిఫికెట్ ఇచ్చి గెంటివేత**
- **ఒరిజినల్స్ కు లక్షల్లో డిమాండ్ చేస్తున్న వైనం**
- **అవకాశాలు చేజారి పోతున్నాయంటూ విద్యార్థుల ఆవేదన**
- **రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తులు**
- **ఉద్యమ కార్యాచరణకు సిద్ధమవుతున్న బాధిత విద్యార్థులు**





హైదరాబాద్, జనవరి 7, వెలుతురు:

*వైద్యో నారాయణ హరి అంటారు కానీ తెలంగాణ రాష్ట్రంలో అదే వైద్య విద్యార్థులు హరిగోస పడుతున్నారు అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. భారతదేశంలో గొప్ప ప్రజాస్వామ్యం పరిడవిల్లుతోందని ప్రపంచ వేదికల పైన ఉచిత ప్రసంగాలు చేస్తున్న స్థితిని చూసిన మన భారతమాత కన్నీరు పెడుతోందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. తొండ ముదిరి ఊసరవెల్లి ఐన చందంగా చిరు వ్యాపారస్తులుగా తమ ప్రయాణాన్ని ప్రారంభించి బడా వ్యాపారస్తులుగా అనతి కాలంలోనే ఎదిగిపోతున్నారు. అంతటితో ఆగకుండా వారి వ్యాపార సామ్రాజ్యాన్ని మరింత రెట్టింపు చేసుకోవడానికి రాజకీయాల్లోకి రంగ ప్రవేశం చేస్తున్నారు. అనంతరం అసెంబ్లీ, పార్లమెంట్లలో అడుగు పెట్టి వారి వ్యాపార సామ్రాజ్యానికి అనుకూల చట్టాలను తయారు చేసుకుంటున్నారు. ఆ చట్టాలను వారి చుట్టాలుగా వాడుకుంటున్నారు.*

ముఖ్యంగా ఈ అప్రజాస్వామిక,అసాధారణ పోకడలు ఈ తెలుగు రాష్ట్రల్లో జోరందుకున్నాయి.గత అర్ధ దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రంలో చోటు చేసుకున్న అసహజ పరిణామాలే ఇందుకు చక్కని ఉదాహరణ. తమ పిల్లల్ని డాక్టర్లుగా చూడాలనే పేద,మధ్య తరగతి తల్లిదండ్రుల కోరికనే తెలంగాణలోని ప్రైవేట్ మెడికల్ కాలేజీల కు అందివచ్చిన అవకాశంగా మారింది.ఉదాహరణకు "ఏ" అనే ఒక కోర్సు కు అప్పటివరకు ఆరు లక్షల చిల్లర ఉన్న ఫీజును అమాంతం 12 లక్షల వరకు పెంచి తీసుకోవడానికి అప్పటి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడకుండా , స్వార్థ ప్రయోజనాల కోసం,రాజకీయ మిత్రుల స్వప్రయోజనాల కోసం మాత్రమే తీసుకున్న నిర్ణయం అని ఇట్టే అర్థం అవుతుంది.ఒకవేళ పెంచాల్సిన అవసరం వస్తే యాభై వేలో,లక్షనో పెంచాలి కానీ అమాంతం ఉన్న ఫీజును రెట్టింపు చేయడం అంటే మమ్మల్ని దారి దోపిడీ చేసి దండుకోవడమేనని బాధిత వైద్య విద్యార్థినీ,విద్యార్థులు వారి ఆవేదనను వెలిబుచ్చుతున్నారు.ఇదిలా ఉండగా కొంతమంది విద్యార్థులు ఇదే అంశంపై న్యాయస్థానాలను ఆశ్రయించగా విద్యార్థులకు అనుకూలంగా తీర్పులు సైతం వచ్చినట్లు తెలుస్తోంది. న్యాయస్థానాల తీర్పులు సైతం గత ప్రభుత్వ హయాంలో అమలుకు నోచుకోలేదని వైద్య విద్యార్థులు వాపోతున్నారు. తెలంగాణలోని ప్రైవేట్ మెడికల్ కళాశాలలు ఏ మాత్రం వెనక్కి తగ్గకపోగా పెంచిన ఫీజులు కట్టాల్సిందేనని తెగేసి చెబుతున్నారు.న్యాయస్థానం తీర్పు వచ్చింది కదా అని ఎవరైనా ఎదురు మాట్లాడే ప్రయత్నం చేస్తే,మేము సుప్రీంకోర్టుకు వెళ్తున్నాం అక్కడ చూసుకుంటామని వైద్య విద్యార్థుల తల్లిదండ్రులను భయాందోళనకు గురి చేస్తున్నారు.కొంతమంది తల్లిదండ్రులు బ్యాంకు గ్యారంటీలను సైతం ఇచ్చి ఉన్నారు కనుక భవిష్యత్తులో ఉన్నత న్యాయస్థానాలు ఏ తీర్పు ఇచ్చిన ,ఆ తీర్పుకు కట్టుబడి అదనపు ఫీజు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని తల్లిదండ్రులు చెబుతున్న మాటలను ప్రవేట్ మెడికల్ కళాశాలల యాజమాన్యాలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.

**అక్రమంగా కళాశాలల వద్దే ఒరిజినల్ సర్టిఫికెట్స్:**

ఎస్సెస్సి నుండి మొదలుకొనిఅన్ని స్టడీ సర్టిఫికెట్స్ తాము వైద్య విద్యను అభ్యసించిన ప్రైవేటు మెడికల్ కళాశాలలోనే ఉండడంతో అన్ని అర్హతలు ఉండి అనర్హులుగా మారామని వారి ఆవేదనను, ఆందోళన వెలిబుచ్చున్నారు.ఒరిజినల్ సర్టిఫికెట్స్ లేనికారణంగామాకు అందివ చ్చిన అవకాశాలు సైతం చేజారి పోతున్నాయం టున్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్స్ కోసం కళాశాలల వద్దకు వెళ్తే కస్టోడియన్ సర్టిఫికెట్ ఇచ్చి గెంటి వేస్తున్నారని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన సైతం పనిచేయడా నికి కూడా ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఉంటేనే అవకాశాలు కల్పిస్తున్నారు.ఏ మాత్రం పనికిరాని కస్టోడియన్ సర్టిఫికెట్ ను విద్యార్థుల చేతిలో పెట్టి తమ పని అయిందని చేతులు దులుపుకుం టున్నారన్నారు.దీంతో అన్ని అర్హతలు ఉండి అనర్హులుగా తమ పిల్లలు మిగిలిపోతున్నారని తల్లిదండ్రులు పడుతున్న బాధ వర్ణనాతీతం అనే చెప్పవచ్చు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలి:**

గత ప్రభుత్వం ప్రైవేట్ మెడికల్ కళాశాలలకు అనుకూలంగా, ఉన్న ఫీజుని అమాంతం రెట్టింపు చేసి మమ్మల్ని ఆర్థిక దోపిడీ చేసే ప్రయత్నం చేసిందన్నారు.గత ప్రభుత్వానికి పలుమార్లు మా సమస్యను విన్నవించినప్పటికీ పట్టించుకోలేదన్నారు. ఈ దఫా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని మా యొక్క పిల్లల ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇప్పించాలని వైద్య విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. గత ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులకే ప్రవేట్ మెడికల్ కళాశాలలు ఉన్నందున మా గోడును పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. అన్ని వైద్య విద్య అర్హతలు ఉండి,రోడ్డున పడ్డ మా పిల్లల భవిష్యత్తును కాపాడాలని తెలంగాణ ముఖ్యమంత్రిని సవినయంగా వేడుకుంటున్నారు.

**ఉద్యమ కార్యాచరణకు సమాలోచనలు :**

గత అనేక పర్యాయాలుగా విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు పెడచెవిన పెడుతుండడంతో బాధిత వైద్య విద్యార్థిని,విద్యార్థులు ఉద్యమ కార్యాచరణకు సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ మధ్యలో ఖమ్మం కేంద్రంగా బాధిత వైద్య విద్యార్థిని,విద్యార్థులు ఒక సమావే శాన్ని ఏర్పాటు చేసుకొనిభవిష్యత్తు ఉద్యమకార్యాచరణను ఏ విధంగా చేయాలి అనే దానిపై సమాలోచనలు చేసుకున్నట్లు తెలు స్తోంది. ఒరిజినల్ సర్టిఫికెట్స్ , ప్రభుత్వం ద్వారాకళాశాలలు పొందిన ఫీజు రియంబర్స్మెంట్ అక్రమాలపై, తదితర సమస్యలపై ఆందోళనలు చేయడానికి టైం టేబుల్ తయారు చేసుకున్నట్లు తెలుస్తోంది.

## పిల్లల్లో మధుమేహం.. ప్రమాదానికి సంకేతం

**హైదరాబాద్, జనవరి 7, వెలుతురు:**



వయోబేధం లేకుండా సంక్రమిస్తున్న వ్యాధుల్లో షుగర్ కూడా ఒకటి. చిన్న వయస్సులోనే ఇది సంక్రమిస్తే ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు అనేకం. ఎక్కువగా పిల్లల్లో కనిపించే టైప్ 1 మధుమేహం (షుగర్) ప్రమాదకరంగా మారుతోంది. ఇది ఆటో ఇమ్యూన్ డిజార్డర్. ఇది ఎక్కువశాతం పిల్లల్లోనే కనిపిస్తుంది. సరైన జాగ్రత్తలు తీసుకుంటే సాధారణ పిల్లలు మాదిరిగానే మధుమేహం సోకిన వారు కూడా అన్ని రంగాల్లో రాణిస్తారు. అవగాహనా లేమితో తల్లిదండ్రులు త్వరగా గుర్తించలేకపోతున్నారు. బరువు తగ్గిపోవటం, విపరీతమైన దాహం, ఆకలి, కడుపులో నొప్పి, వాంతులు లాంటి లక్షణాలుంటే వైద్యులను సంప్రదించాలి. వ్యాధి నిర్ధారణ తర్వాత ఆందోళన చెందకుండా డాక్టరు సూచించిన మేరకు ఇన్సులిన్ తీసుకోవటం, ఆహారపు అలవాట్లలో స్వల్పమార్పులతో సాధారణ జీవితాన్ని గడపొచ్చు. టైప్ 1, టైప్ 2 డయాబెటీస్ మధ్య తేడాలను కూడా తెలుసుకోవాలి.

టైప్ 1 మధుమేహం ముఖ్యంగా చిన్న పిల్లల్లో వస్తుంది. ఈ వ్యాధి బయట పడటానికి ఎక్కువ సమయం పట్టదు. బరువు తక్కువగా ఉంటారు. జీవితాంతం ఇన్సులిన్‌పై ఆధారపడి ఉండాల్సి వుంటుంది. టైప్ 2 మధుమేహం యువకులు, మధ్య వయసు, ముసలివారిలో వస్తుంది. ఇందులో వ్యాధి లక్షణాలు లేకుండా ఎక్కువ సంవత్సరాలు షుగర్ ఉండే అవకాశం ఉంది. వీరికి అధిక బరువు పెద్ద సమస్య. శారీరక శ్రమ తక్కువగా ఉండే వారిలో బయటపడుతుంది. కుటుంబంలో వేరే వారికి ఉండే అవకాశం ఉంది. ప్రారంభ దశలో ఇన్సులిన్ అవసరం ఉండదు. ఇన్సులిన్, మధుమేహ పరీక్షలు భారమైన కుటుంబాలను మానవతా దృక్పథంతో ఆదుకోవాలి.

టైప్ 1 మధుమేహం వచ్చిన పిల్లలు తమ సమస్యలను బయటికి చెప్పుకోలేరు. అందువల్ల, పై లక్షణాలు కనిపిస్తే పిల్లలను సరిగ్గా పర్యవేక్షించడం చాలా ముఖ్యం. మధుమేహం చాలా రోజులు పరిశీలన చేయకుండా వదిలేస్తే తీవ్రమైన అవయవ నష్టానికి దారి తీస్తుంది. టైప్ 1 మధుమేహం పిల్లలు శిశువులుగా, పసిబిడ్డలుగా ఉన్నప్పుడైనా లేదా కొన్నిసార్లు యుక్త వయస్సులో ఉన్నప్పుడైనా రావొచ్చు. దీనిని జువెనైల్ డయాబెటిస్ అని కూడా అంటారు. పిల్లల శరీరంలో సహజంగా అవసరమైన స్థాయిలో ఇన్సులిన్ ఉత్పత్తి చేయకపోతే దానిని ఇన్సులిన్ ఆధారిత మధుమేహం అని కూడా పిలుస్తుంటారు.

తల్లిదండ్రులు పాటించాల్సినవి: టైప్ 1 డయాబెటిస్ అనేది జీవితాన్ని మార్చే వ్యాధి. ఎందుకంటే అకస్మాత్తుగా, తల్లిదండ్రులు తమ పిల్లలలో వ్యాధిని ఎదుర్కోవటానికి వారి జీవనశైలిలో అనేక మార్పులు చేయాలి. ఇన్సులిన్ ఇంజెక్షన్లు ఎలా ఇవ్వాలో, బిడ్డ ఆరోగ్యంగా ఉండటానికి రక్తంలో చక్కెర స్థాయిలను క్రమం తప్పకుండా ఎలా పర్యవేక్షించాలో వారు నేర్చుకోవాలి. టైప్ 1 డయాబెటీస్ ఉన్న పిల్లల్లో దాని నిర్వహణ చాలా ముఖ్యం. వ్యాధిని అదుపులో ఉంచుతూ వారికి మంచి జీవన నాణ్యతను అందిస్తుంది.

టైప్ 1 డయాబెటిస్ ఉన్న పిల్లల్లో రోగనిరోధక వ్యవస్థ పొరపాటున ఇన్సులిన్ తయారు చేసే కణాలను నాశనం చేస్తుంది. ఇన్సులిన్ తయారు చేసే కణాల నాశనానికి దోహదపడే జన్యుపరమైన కారణాలతో కూడా పిల్లల్లో టైప్ 1 మధుమేహం వస్తుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. వైరస్‌ల వంటి పర్యావరణ కారకాలు కూడా ఈ ప్రక్రియను ప్రేరేపించవచ్చు. టైప్ 1 మధుమేహం రుబెల్లా, గవదబిళ్లలు, మెదడువాపు, మీజిల్స్ లేదా పోలియో వంటి వైరల్ ఇన్‌ఫెక్షన్‌లు వచ్చిన తర్వాత అనుస రిస్తుందని అనేక అధ్యయనాల్లో గుర్తించారు. పిల్లలలో టైప్ 1 మధుమేహం కూడా కొన్నిసార్లు ప్యాంక్రియాస్‌కు (క్లోమగ్రంధికి) ఇన్‌ఫెక్షన్ ప్యాంక్రియాటైటిస్ కారణంగా వస్తుంది.

ఎలా వ్యాప్తి చెందుతుందంటే: కుటుంబంలో తల్లిదండ్రులు లేదా తోబుట్టువుల్లో ఎవరికైనా ఉంటే అది పిల్లలకు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. పిల్లల్లో ఈ మధుమేహం వచ్చే ప్రమాదాన్ని పెంచడానికి కొన్ని జన్యుపరమైన కారకాలు కూడా కారణమవుతాయి. టైప్ 1 మధుమేహం ఏ వయస్సులోనైనా వృద్ధి చెందుతుంది. 4 నుండి 7 సంవత్సరాలు, 10 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గలవారిలో సాధారణంగా ఉంటుంది.

చికిత్సలు ఏమిటంటే: చిన్నపిల్లల్లో వచ్చే టైప్ 1 షుగర్ వ్యాధిని అదుపులో ఉంచుకోవటానికి ఎన్నో అధునాతనమైన ఇన్సులిన్ ఇంజక్షన్లు, ఇన్సులిన్ పెన్స్, ఇన్సులిన్ పంపులు అందుబాటులో ఉన్నాయి. నిరంతరం షుగర్ లెవల్స్‌ను తెలియజేసే పరికరం సిఎంఎస్ లాంటి నూతన ఆవిష్కరణలు మనకు అందుబాటులోకి వచ్చాయి. డాక్టరు సిఫారసు చేసిన ఇన్సులిన్‌ను మాత్రమే వాడాలి. బ్లడ్ షుగర్ లెవల్స్‌ను ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలి. వీటి ద్వారా పిల్లల్లో వచ్చే టైప్ 1 షుగర్‌పై విజయం సాధించొచ్చు. జీవితంలో వీరు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించటం సాధ్యమేనని ఎంతో మంది టైప్ 1 షుగర్ బాధితులు నిరూపించారు.

ఆరోగ్యకరమైన ఆహారం: పిల్లల్లో ఆరోగ్యకరమైన చక్కెర స్థాయిని నిర్వహించటానికి మంచి పౌష్టికాహారాన్ని చేర్చాలి. పండ్లు, కూరగాయలు, ప్రొటీన్, లీన్ ప్రొటీన్, తృణధాన్యాలు వంటి అనేక పోషకాహారాలు ఉండాలి. కార్బొహైడ్రేట్లు కూడా ఉండేలా చూసుకోవాలి.

లక్షణాలు ఏమిటంటే: తరచూ మూత్రవిసర్జన, విపరీతమైన ఆకలి, బాగా దాహం, చిరాకు, మానసిక అలజడి, ప్రయత్నించకుండానే బరువు తగ్గడం, తలనొప్పి, వికారం, తరచుగా ఇన్ఫెక్షన్లు, అర్ధరాత్రిళ్లు మూత్ర విసర్జన, అలసట, బలహీనత, మసక దృష్టి, పక్క తడిపే అలవాటు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com